# X CLASS
# STUDY MATERIAL
# TELUGU



# ముందుమాట

మారిన సిలబస్‌తో, కొత్త పాఠ్య పుస్తకాలతో, మొదటిసారి పరీక్షలను ఎదుర్కోబోతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుభాభినందనలు.

మీ మనసుల్లో ఎన్నో సందేహాలు ఉన్నాయని మాకు తెలుసు. ఉదాహరణకు

1. C.C.E పద్ధతిలో పరీక్ష రాయాలి.
2. పాఠ్య పుస్తకంలోని ప్రశ్నలు ఇవ్వరు.
3. సొంతంగా రాయాలి.

ఇలాంటి ఎన్నో సందేహాలతో మీరు పరీక్షలకు సంసిద్ధులౌతున్నారని మాకు తెలుసు.

మీలో ఆత్మ విశ్వాసాన్ని నింపడానికే మేం ఈ చిన్న పుస్తకాన్ని మీ చేతుల్లో పెడుతున్నాం. ఈ పుస్తకం ప్రత్యేకతలు మీకు ఒకసారి వివరిస్తాం.

1. ప్రశ్నలకు సమాధానాలు సూటిగా స్పష్టంగా క్లుప్తంగా ఉంటాయి.
2. వార్షిక పరీక్షలలో మీకు ఏయే విభాగాలలో ప్రశ్నలు అడుగుతారో, వాటన్నిటికి కొన్ని నమూనాలు ఇచ్చాం. వీటి సాయంతో మీరు ధైర్యంగా పరీక్ష హాలులోకి వెళ్ళవచ్చు.
3. వార్షిక పరీక్ష నమూనా విశదంగా వివరించాం. దీన్ని విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులూ ఇద్దరూ ఉపయోగించుకోవచ్చు.
4. మీకు సహాయంగా ఉంటాయనే ఉద్దేశంతో ప్రతి విభాగంలో కొన్ని సూచనలు ఇచ్చాం. వాటిని అనుసరిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు.
5. సమాధానాల్లో నిత్య జీవిత సంఘటనలు కొన్ని ఇచ్చాం. మీకు ఇలాంటివి మీ సొంతంగా రాయాల్సి వుంటుంది. సొంతంగా రాయడానికి, మీ అనుభవాలు, అనుభూతులు వివరించడానికి భయపడవద్దు. అవి కూడా విలువైన సమాధానాలే అని గుర్తించండి.
6. పాఠం చివర్లో ఉన్న అన్ని ప్రశ్నలకు జవాబులు ఇచ్చాం. కానీ పాఠం మధ్యలో అడిగినా మీరు రాయాల్సి వుంటుంది. కాబట్టి పాఠాన్ని సమగ్రంగా చదవండి.
7. నిజానికి C.C.E పద్ధతిలో ఇలాంటి అభ్యసన సామాగ్రి అందచేయటం పద్ధతి కాదు. కానీ మీరంత ఈ పద్ధతికి కొత్త కాబట్టి ఇది అందజేస్తున్నాం. దీన్ని ఒక ఆధారంగా మాత్రమే తీసుకోండి. దీన్నే సర్వస్వంగా భావించవద్దు.
8. బాగా వెనుకబడిన విద్యార్థులు ఇది మాత్రమే చదివినా పరీక్షలో తప్పక కృతార్థులు అవుతారు. తెలివైన విద్యార్థులు దీనికి మరి కొంత సమాచారం సేకరించుకొని ముఖ్యంగా సొంతంగా రాయడానికి ప్రయత్నించాలి.

విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం నింపడానికి తీసుకొచ్చిన ఈ పుస్తకం మిమ్మల్ని విజయపథాలకు చేర్చాలని ఆశిస్తున్నాం.

ఇట్లు

**బృందసభ్యులు**

# PAPER - I

## I. అవగాహన - ప్రతిస్పందన :

**1. ప్రతి పదార్థం : (అ, ఆ ప్రశ్నలు)** **5 మార్కులు**

1. "సురుచిర తారకాకుసుమ శోభి నభోంగణ భూమిఁగాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతి కోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాపతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్".

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| సురుచిర | = | మంచి కాంతివంతమైన |
| తారకా | = | నక్షత్రాలనెడు |
| కుసుమ | = | పూల (చేత) |
| శోభి | = | ప్రకాశించెడి |
| నభః | = | ఆకాశమనెడు |
| అంగణభూమిన్ | = | వేదికపైన |
| కాలము+అన్ | = | కాలమనెడు |
| గరువపు | = | గొప్పదైన (గొప్పవాడైన) |
| సూత్రధారి | = | దర్శకుడు |
| జతనంబున | = | ప్రయత్నపూర్వకంగా |
| దిక్పతికోటి | = | దిక్పాలకుల సమూహం |
| ముందటన్ | = | ముందు (ఎదుట) |
| సరసముగా | = | రసజ్ఞతతో |
| నటింపగ | = | నటించడానికి |
| నిశాసతికి | = | రాత్రి అనెడు స్త్రీ కొఱకు |
| ఎత్తిన | = | నిలిపిన (పట్టిన) |
| క్రొత్త | = | నవీనమైన |
| తోపున్ | = | ఎఱ్ఱని |
| పెన్+తెర | = | పెద్దపరదా |
| అనన్ | = | అనునట్లుగా |
| పశ్చిమ దిక్తటంబునన్ | = | పడమటి దిక్కున |
| సాంధ్య | = | సంధ్య యొక్క |
| నవదీధితి | = | క్రొత్త కాంతి |
| ఒప్పెన్ | = | ప్రకాశించింది. |

**2.** "వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుఁగాఁ జెలంగిపైఁ
బడు నెలదేఁటి దాఁటులకుఁ బండువులై నవ సౌరభంబులు
గ్గడువుగ నుల్లసిల్లె ఘనకైరవ షండము నిండు వెన్నెలన్.

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| నిండు వెన్నెలన్ | = | నిండు వెన్నెలలో |
| ఘన | = | గొప్పవైన |
| కైరవ షండము | = | కలువల సమూహం |
| వడిన్ | = | వేగంతో |
| కొని | = | పూని |
| తేకులు | = | పూలతేకులు |
| ఉప్పతిల | = | అతిశయించగా |
| వాలిన | = | కిందికి దిగిన (వాడిపోయిన) |
| కేసరముల్ | = | దిద్దులు |
| తలిర్పన్ | = | అతిశయించునట్లుగా |
| పుప్పొడి | = | పుప్పొడి యొక్క |
| తలము | = | పై భాగమును |
| ఎక్కి | = | అధిరోహించి |
| తేనియలు | = | మధువులు |
| పొంగి | = | ఉప్పొంగి |
| తరంగలుగాన్ | = | ప్రవాహాలుగా |
| చెలంగి | = | విజృంభించి |
| పైన్ | = | పైన |
| పడు | = | పడుచున్న |
| నెల | = | చంద్రుడు అనెడు |
| తేటి | = | తుమ్మెద |
| దాటులకున్ | = | కలయికలకు |
| పండువులై | = | (కనుల) పండువలవుతూ |
| ఉగ్గడువుగ | = | ఎక్కువగా |
| నవ సౌరభంబులు | = | క్రొత్త సువాసనలు |
| ఉల్లసిల్లె | = | ప్రకాశించెను. |

3. "అనుచున్ జేవుఱు మీఱు కన్నుఁగవతో నాస్పంద దోష్ఠంబుతో
ఘనహుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలే
శునిఁ జూడన్ బుయిలోడెఁ గొల్వు శివుఁడీసున్ గుత్తుకన్ మ్రింగిబో
రన నవ్వారల బంధ మూడ్చి గొని తేరన్ బంచె సోన్‌దేవునిన్".

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| అనుచున్ | = | పై విధంగా పలుకుతూ |
| జేవుఱు మీఱు | = | బాగా (కోపంతో) ఎరుపెక్కిన |
| కన్నున్+కవతో | = | రెండు కళ్ళు కలవాడై |
| ఆస్పందత | = | పూర్తిగా అదురుచున్న |
| ఓష్ఠంబుతో | = | పై పెదవి కలవాడై |
| హుంకారంబుతో | = | హుంకరిస్తూ |
| నటత్ | = | కదలుచున్న |
| భ్రుకుటితో | = | బొమముడి కలవాడై |
| గర్జిల్లున్ | = | గర్జిస్తున్న |
| భోన్సలేశునిన్ | = | శివాజీని |
| చూడన్ | = | చూచుటకు |
| కొల్వు | = | రాజసభ |
| పుయిలోడెన్ | = | సంకోచించెను (జంకెను) |
| శివుడు | = | శివాజీ |
| ఈసున్ | = | కోపమును |
| కుత్తుకన్ | = | గొంతులో |
| మ్రింగి | = | మ్రింగి |
| సోన్ దేవునిన్ | = | సోన్ దేవుని |
| బోరన | = | శీఘ్రముగా (వెంటనే) |
| ఆ + వారల | = | ఆరాణివాసము యొక్క |
| బంధము + ఊడ్చి | = | సంకెళ్ళు తీయించి |
| కొని తేరన్ | = | తీసుకొని వచ్చుటకు |
| పంచె | = | ఆజ్ఞాపించెను. |

4. "శివరాజంతట మేల్ముసుంగుఁదెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవ సౌదామినిఁ బోలు నా యవన కాంతా రత్నమున్ భక్తిగౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితా రత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు; మాతా ! తప్పుసైరింపుమీ !

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| అంతట | = | అప్పుడు |
| శివరాజు | = | ఛత్రపతి శివాజీ |
| మేల్ముసుంగు | = | పైనగల ముసుగు అనెడు |
| తెరలో | = | పరదాలో |
| స్నిగ్ధ | = | దట్టమైన |
| అంబుద | = | మేఘము యొక్క |
| ఛాయలో | = | నీడలో |
| నవసేదామినిన్ | = | క్రొత్త మెరుపు తీగను |
| పోలున్ | = | పోలినటువంటి |
| ఆయవన కాంతారత్నమున్ | = | యవన జాతికి చెందిన శ్రేష్ఠమైన ఆ స్త్రీని |
| భక్తి గౌరవముల్ | = | భక్తియును, గౌరవమును |
| పాఱగన్ | = | ప్రవహించగా (ఎక్కువకాగా) |
| చూచి | = | ఆమె వైపు చూచి |
| వనితా రత్నంబులు | = | స్త్రీలు |
| ఈ భవ్య | = | ఈ యోగ్యమైన |
| హైందవ భూ | = | హిందూ భూమిపై (భారతదేశంలో) |
| జంగమ | = | తిరిగెడు, కదిలెడు |
| పుణ్య దేవతలు | = | పవిత్రమైన దేవతా స్వరూపులు |
| మాతా | = | తల్లి! |
| తప్పు సైరింపుము + ఈ | = | మాతప్పును సహించుము |
| పల్కె | = | అని పల్కెను. |

5. "అనల జ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై డాయుభూ
జనులెల్లన్ నిజ సంపదల్ దోఁటగి యస్తధ్వస్తులై పోరె? వి
త్తనమే నిల్చునె? మున్నెఱుంగమె పులస్త్య బ్రహ్మసంతాన? మో
జననీ ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| ఓ జననీ | = | ఓ తల్లీ! |
| పాప + ఆచారులు + ఐ | = | పాపము చేయుట ఆచారముగా గలవారై |
| అనల జ్యోతులను | = | అగ్ని కాంతుల వంటి (అగ్నివంటి తేజస్సు గల) |
| ఈ పతివ్రతలను | = | పాతివ్రత్యంగల పుణ్య స్త్రీలను |
| డాయు | = | సమీపించు |
| భూజనులు + ఎల్లన్ | = | భూమిపై నున్న మానవులందరూ |
| నిజ సంపదల్ | = | తమ సంపదలు |
| తొఱగి | = | తొలగి |
| అస్త ధ్వస్తులు + ఐ | = | మరణించి, నాశనమై |
| పోరె | = | పోరా (పోతారు) |
| విత్తనము + ఏ | = | వంశమైనా, సంతానమైనా |
| నిల్చునె? | = | నిలబడుతుందా? (నిలబడదు) |
| మున్ను | = | ఇంతకు ముందు |
| పులస్త్య బ్రహ్మ సంతానము | = | పులస్త్య బ్రహ్మ యొక్క సంతానమైన రావణాసుర వంశం |
| ఎఱుంగము + ఎ | = | (ఏ విధంగా నశించిందో) ఎఱుగమా! (ఎఱుగుదుము) |
| ఈ పగిది | = | ఈ విధమైన |
| దుస్ + చారిత్రముల్ | = | చెడు ప్రవర్తనలు |
| హైందవ భూమిని | = | హిందూ దేశంలో (భారత దేశంలో) |
| సాగును + ఏ | = | సాగుతాయా! (సాగవు) |

**6.** సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్వి జయమున్జిత్తం బునస్సన్మనో
హర సౌజన్యము గల్గిన న్సురభిమల్లా! నీతివాచస్పతీ!

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| నీతి వాచస్పతీ | = | నీతి విషయంలో బృహస్పతీ! |
| సురభిమల్లా | = | ఓ సురభి మల్లా |
| ఔదలన్ | = | తలపైన |
| గురుపాదానతి | = | గురువు యొక్క పాదాలకు పెట్టే నమస్కారం |
| కేలను + ఏని | = | చేతులకైతే |
| ఈగి | = | త్యాగము |
| చెవులు + అందు | = | చెవులకు మాత్రం |
| విన్కి | = | వినికిడి |
| వక్త్రంబునన్ | = | నోటికి |
| స్థిర | = | శాశ్వతమైన |
| సత్య + ఉక్తి | = | నిజమైన మాట |
| భుజంబులన్ | = | బాహువులకు |
| విజయమున్ | = | విజయం |
| చిత్తంబునన్ | = | మనస్సుకు |
| మనోహర | = | అందమైన |
| సౌజన్యమున్ | = | మంచితనం |
| కల్గినన్ | = | ఉన్నట్లయితే |
| బుధుండు | = | పండితుడు |
| సిరిలేక + ఐన | = | సంపదలేకపోయినా |
| విభూషితుండె | = | అలంకరింపబడినవాడె |
| అయి | = | అవుతూ |
| భాసిల్లున్ | = | ప్రకాశిస్తాడు. |

**7.** బీదలకన్న వస్త్రములు పేర్మి నొసంగుము తుచ్ఛ సౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు,మ
ర్యాద నతిక్రమింపకు, పరస్పర మైత్రి మెలంగు, మిట్టివౌ
వేదములం చెరుంగుము, వివేకధనంబిదినమ్ము చిత్తమా!

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| చిత్తమా! | = | ఓ మనసా! |
| బీదలకు | = | పేద వారికి |
| అన్న వస్త్రములు | = | భోజనము, బట్టలు |
| పేర్మిని | = | గౌరవంతో |
| ఒసంగుము | = | ఇమ్ము |
| తుచ్ఛ | = | నీచమైన |
| సౌఖ్య సంపాదనకు + ఐ | = | సౌఖ్యాన్ని సంపాదించడానికి |
| అబద్ధములన్ | = | అసత్యాలను |
| పల్కకు | = | మాట్లాడవద్దు |
| వాదములు | = | తగవులు |
| ఆడవద్దు | = | పెట్టుకోవద్దు |
| మర్యాదను | = | గౌరవాన్ని (హద్దును) |
| అతిక్రమింపకు | = | మీరవద్దు |
| పరస్పర | = | ఒకరితో ఒకరు |
| మైత్రి | = | స్నేహంతో |
| మెలంగుము | = | ప్రవర్తించుము |
| ఇట్టి | = | ఇటువంటివే |
| వేదములు | = | జీవన వేదములు |
| అంచు | = | అనుచూ |
| ఎరుంగుము | = | తెలుసుకో |
| ఇది | = | ఇదే |
| వివేక ధనము | = | వివేకమనే సంపద. |

**8.** ఇల్లాలింటికి దీప మౌననగ హీహీయంచు మందుల్ మహా
భల్లూకాకృతి దోప నవ్వుదురు, దీవ్యద్వ్యోమ గంగన్ జటా
వల్లిన్ నీవు ధరించుటన్ వినరొ, యెవ్వారైన మర్యాద వ
ర్ధిల్లిన్ కాంతల జూడకున్న హితమా? శ్రీలొంక రామేశ్వరా!

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| శ్రీలొంక రామ + ఈశ్వరా | = | లోంకలో వెలసిన రామేశ్వరా! |
| ఇల్లాలు | = | భార్య |
| ఇంటికి | = | గృహమునకు |
| దీపము + ఔను + అనగ | = | దీపము వంటిది అంటే |
| మందుల్ | = | మందత్వము గలవారు (జడులు) |
| మహాభల్లూక + ఆకృతిన్ | = | పెద్ద ఎలుగుబంటి ఆకారమును |
| తోప | = | తోచు విధముగా |
| హీహీ యంచు | = | హీహీ అంటూ వికటంగా (వికిలిగా) |
| నవ్వుదురు | = | నవ్వుతారు |
| దీవ్యత్ | = | ప్రకాశవంతమైన |
| వ్యోమగంగన్ | = | ఆకాశ గంగను |
| నీవు | = | నీవు (ఈశ్వరుడా) |
| జటావల్లిన్ | = | జడలనెడు తీగెలలో |
| ధరించుటన్ | = | (పువ్వువలె) ధరించుటను |
| వినరో (వినరు + ఒ) | = | విని ఉండలేదో! (విని ఉండరు) |
| ఎవ్వారైన (ఏ + వారు + ఐన) | = | ఎవరైనా |
| మర్యాద | = | గౌరవం |
| వర్ధిల్లన్ | = | పెరుగుటకు |
| కాంతలన్ | = | స్త్రీలను |
| చూడకున్న | = | గౌరవించక పోవుట |
| హితమా | = | తగినదా? (కాదు). |

**9.** ఆ కంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నంగడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండ వే!
నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులుటఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్!

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| ఇప్డు | = | ఇప్పుడు |
| ఆకంఠంబుగన్ | = | కంఠముదాకా (గొంతుదాకా) |
| మాధుకర భిక్షాన్నంబు | = | మాధుకర రూపమైన భిక్షాన్నమును |
| భక్షింపగాన్ | = | తినడానికి |
| లేకున్నన్ (లేక + ఉన్నన్) | = | లేకపోయేసరికి |
| కడున్ | = | మిక్కిలి |
| అంగలార్చెదవు | = | అంగలు వేస్తున్నావు (తొట్రుపడుతున్నావు) (దుఃఖిస్తున్నావు) |
| మేలే (మేలు + ఏ) | = | నీవు చేసే పని మంచిదా! |
| లెస్స | = | బాగున్నదా? |
| శాంతుండవు (శాంతుండవు + ఏ) | = | నీవు శాంతగుణం కలవాడవేనా! |
| కటకటా | = | అక్కట కటా! |
| నీవార ముష్టింపఏచుల్ | = | ఏ పూటకు ఆ పూట పిడికెడు నివ్వరి వడ్లు దంచుకొని వండి తినేవారునూ |
| శాకాహారులు (శాక + ఆహారులు) | = | కాయకూరలు మాత్రమే తినేవారునూ |
| కంద భోజులు | = | దుంపలు మాత్రమే తినేవారునూ |
| శిలోంఛ ప్రక్రముల్ ! శిల | = | కోత కోసిన వరిమళ్ళలో జారిపడిన కంకులు ఏరకొని వాటితో బ్రతికే వారునూ |
| ఉంఛ ప్రక్రముల్ | = | రాళ్ళ వద్ద చుట్టూ జారిపడిన బియ్యపు గింజలు ఏరుకొనడమే జీవనంగా కలవారునూ అయిన |
| తాపసుల్ | = | తపస్సు చేసుకొనే వారు (మునులు) |
| నీకంటెన్ | = | నీకన్న |
| మతిహీనులే (మతిహీనులు + ఏ) | = | బుద్ధి తక్కువ వారా? (తెలివి తక్కువ వారా?) |

## I. 2. ఈ పద్యాన్ని పూరించి, భావం రాయండి. (ఇ, ఈ ప్రశ్నలు) 5 మార్కులు

**1.** సురుచిర తారకా . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . .పశ్చిమ దిక్తటంబునన్

**భావం :** మంచి కాంతి వంతమైన నక్షత్రాలనెడు పూలతో అలంకరింపబడిన వేదిక వలె ఆకాశం ఉన్నది. కాలము అనెడు దర్శకుడు ప్రయత్నంతో దిక్పాలక సమూహం ముందు రాత్రి అనెడు స్త్రీ రసజ్ఞతతో నాట్యం చేయుచుండెను. అందుకు అనుకూలంగా పశ్చిమ దిక్కున ఎఱ్ఱని పరదా అనునట్లు సాయం సంధ్య ఏర్పడింది.

**2.** దెసలను కొమ్మలొయ్య . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . .సముత్సుకాకృతిన్

**భావం :** ఆకాశం అనే పేరు గల వృక్షం, దానికి దిక్కులనే కొమ్మలు ఉన్నాయి. ఆ కొమ్మలలో ఎల్లప్పుడు కాంతివంతమైన నక్షత్రాలనే పూలు ఉన్నాయి. ఆ పూలను కోయడానికి చంద్రుడు చాలా పొడవైన చేతులతో (కిరణాలతో) ప్రాకుతున్నాడు. అప్పుడు ఉత్సాహమే రూపు ధరించినట్లుగా చంద్రుడున్నాడు.

**3.** వడిగొని ఱేకులుప్పతిల. . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . నిండు వెన్నెలన్

**భావం :** ఆ పండు వెన్నెలలో కలువల రేకులు విచ్చుకున్నాయి. వాడిపోయిన కేసరాలు చిగురించాయి. పుప్పొడి పైకెక్కి తేనె పొంగింది. అది ప్రవాహాలుగా ఉప్పొంగింది. దానిపై పడు చంద్రుడనెడి తుమ్మెదల లాలింపు కన్నులపండుగ చేస్తుంది. కలువల సమూహం క్రొత్త సువాసనలు గుబాళిస్తూ అతిశయిస్తోంది.

**4.** శివరాజంతట మేల్ముసుంగు. . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . మాతా తప్పుసైరింపుమీ!

**భావం :** అప్పుడు ఛత్రపతి శివాజీ మేలిముసుగు పరదాలోని స్త్రీని చూశాడు. ఆమె దట్టమైన మేఘాల నీడలో క్రొత్త మెరుపు తీగవలె ఉంది. భక్తి గౌరవాలు పొంగిపొర్లగా ఆ యవనకాంతను చూశాడు. "ఈ భారతదేశంలో స్త్రీలు సంచరించే పవిత్రమైన దేవతా స్వరూపులు తల్లీ! మా తప్పును సహించు" అని అన్నాడు.

**5.** ఆనేల జ్యోతుల నీ పతివ్రతల. . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . .. దుశ్చారిత్రముల్ సాగునే !

**భావం :** అగ్ని కాంతితో ప్రకాశించు పతివ్రతలను పాపపు ఆచారం కలవారై సమీపించకూడదు. అలా సమీపించిన వారు తమ సంపదలను కోల్పోతారు. మరణిస్తారు. నశిస్తారు. వంశం కూడా నిలబడదు. పూర్వం, పులస్త్య బ్రహ్మ సంతానమైన రావణాసురుని వంశం నశించడం తెలియదా? భారతదేశంలో ఈ విధమైన చెడునడతలు సాగవు.

**6.** సిరిలేకైన విభూషితుండె. . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . నీతి వాచస్పతీ !

**భావం :** నీతిలో బృహస్పతి వంటి వాడా! సురభిమల్లా! తలను వంచి, గురుపాదాలకు పెట్టి నమస్కారం, చేతులకు త్యాగం, చెవులకు మంచిని వినే గుణం ఉండాలి. నోటికి సత్యవాక్కు ఉండాలి. బాహువులకు విజయం, మనసుకు మంచితనం ఉండాలి. అలాంటి పండితుడు సంపద లేకపోయినా ప్రకాశిస్తాడు.

**7.** బీదలకన్న వస్త్రములు . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . వివేక ధనంబిదినమ్ము చిత్తమా !

**భావం :** ఓ మనసా! బీదవారికి అన్నదానం, వస్త్రదానం చేయాలి. నీచమైన సౌఖ్యాలకోసం అబద్ధాలు ఆడకు. తగవులు పెట్టుకోకు. మర్యాదను మీరకు. ఒకరితో ఒకరు స్నేహంగా ఉండాలి. ఇటువంటివే జీవనవేదాలని తెలుసుకో. వివేకమనే ధనం ఇదే కదా!

**8.** అనయము దోషమే . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . అఖిలాండ పతీ ! శ్రీయఃపతీ !

**భావం :** సమస్త బ్రహ్మాండానికి అధిపతీ! లక్ష్మీ వల్లభా! ఓ వెంకటేశ్వరా! ఇతరులలో ఎల్లప్పుడూ దోషాలనే వెతికి, వాటి గురించి మాత్రమే మాట్లాడేవానికి, మంచిని గ్రహించే సామర్థ్యం క్రమంగా నశిస్తుంది. మానవులలో మంచిని మాత్రమే చూడగల కళ్లూ మంచిని పలికే నాలుకా నాకు ప్రసాదించు.

**9.** ఇల్లాలింటికి దీప మౌననగ . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . శ్రీ లొంక రామేశ్వరా!

**భావం :** (సిరికొండకు 7 కి.మీ. దూరంలో గల) లంకలో వెలసిన రామేశ్వరా! ఇల్లాలు ఇంటికి దీపం వంటిది, అంటే ఎలుగు బంటిలా వెకిలిగా నవ్వుతారు. ఆకాశగంగను తన జటలనే తీగలలో పవిత్రమైన పువ్వుగా ధరించిన శివుని గూర్చి విననివారు ఉండరు. స్త్రీలను గౌరవించడం వలన మన గౌరవం పెరుగుతుంది.

**10.** ఆ కంఠంబుగ నిప్డు . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . .శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్!

**భావం :** ఇప్పుడు గొంతు దాకా తినడానికి మాధుకర భిక్షాన్నం దొరక లేదని నీవు ఇంతగా చిందులు వేస్తున్నావు కదా! ఇది మంచి పనియేనా? పిడికెడు వరి గింజలతో కాలం వెళ్ళబుచ్చే వారూ. శాకాహారంతో, దుంపలతో, సరిపెట్టుకొనే వాళ్ళు వరి మళ్ళలో కంకులు ఏరుకొని బ్రతికే వాళ్ళూ, రాళ్ళ వద్ద జారిపడిన బియ్యం ఏరుకొని జీవించే వాళ్ళూ ఐన మునులు, నీకంటె తెలివి తక్కువవారా?

## I. 3. పరిచిత గద్యం 5 మార్కులు

**1. ఈ క్రింది పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

"అనృత మాడుటకంటె మౌనము మేలు. పర ధనాపహరణము కంటె, దిరియుట మంచిది. వివేక హీనుడయిన ప్రభువును సేవించుట కంటె వనవాసముత్తమము. యాచించుకొని బ్రతుకుటకంటె మరణము శ్రేయము. సేవా వృత్తి మానమును వలె, యాచనావృత్తి సమస్త గౌరవమును హరించును. ఒకరి యిల్లు కాచి, వారి పెట్టువోఁ, తలకు దోసిలి యొగ్గి యునికియు మిక్కిలి నింద్యము" అని నానా విధముల విచారించియు లోభము త్రిప్పులకు లోనయి మరల నర్ధ సంగ్రహము చేయవలెనని తలఁచి యచ్చోటనే నిలిచితిని. లోభము మోహమును బుట్టించును.

ప్రశ్నలు :

**1. వనవాసం దేనికంటె ఉత్తమము?**

**జ.** వివేక హీనుడయిన ప్రభువును సేవించుటకంటె వనవాస ముత్తమము.

**2. లోభం దేనిని పుట్టిస్తుంది.**

**జ.** లోభం మోహమును బుట్టించును.

**3. అనృత మాడుట కంటె ఏది మేలు?**

**జ.** అనృత మాడుట కంటె మౌనము మేలు.

**4. యాచించుకొని బ్రతుకుట కంటె ఏమి శ్రేయము?**

**జ.** యాచించుకొని బ్రతుకుట కంటె మరణము శ్రేయము.

**5. ఏ వృత్తి సమస్త గౌరవమును హరించును?**

**జ.** యాచనా వృత్తి సమస్త గౌరవమును హరించును.

**2. క్రింది గద్య భాగాన్ని చదవి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అర్ధములు నిత్యములు గావు. యౌవనము ఝరీ వేగ తుల్యము. జీవనము బుద్బుద ప్రాయము. కాబట్టి బుద్ధిమంతుడు సత్వరముగా ధర్మము సమాచరింపవలెను. సమాచరింపని వాఁడు పాశ్చాత్తాపముఁబొంది శోకాగ్ని సంతప్తుఁడగును. నీవతి సంచయము చేసితివి. దాని దోషమిది. కా!బట్టి యతి సంచయేచ్ఛ తగదు. ఒరులకిచ్చి తాను భుజించినదే తన సొత్తు. పరులకొక తాను గుడువక కూడఁబెట్టిన ద్రవ్యము చచ్చినతఱి వెంటరాఁబోదు, అని చెప్పి కూర్మము మఱియు నిట్లనియె.

ప్రశ్నలు :

**1. అర్ధములు ఏమి కావు?**

**జ.** అర్ధములు నిత్యములు కావు.

**2. యౌవనము ఎలాంటిది?**

**జ.** యౌవనము ఝురి వేగ తుల్యము లాంటిది.

**3. ఏది బుద్బుద ప్రాయము?**

**జ.** జీవనము బుద్బుద ప్రాయము.

**4. బుద్ధిమంతుడు సత్వరముగా దేనిని సమాచరించవలెను?**

జ. బుద్ధిమంతుడు సత్వరముగా ధర్మమును సమాచరించవలెను.

**5. సమాచరింపనివాడు ఏమి పొంది శోకాగ్ని సంతప్తుఁడగును.**

జ. సమాచరింపని వాడు పాశ్చాత్తాపముఁబొంది శోకాగ్ని సంతప్తుఁడగును.

**3. క్రింది పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

డబ్బులేని చదువు ఇబ్బందుల చేటు. వచ్చే ఏడైనా చదువుతానో చదవనో, కాలం జరిగిపోయే కొలది స్నేహాలు పాతబడిపోతూ ఉంటాయి. కొత్తపరిచయాలు కలిగే కొలది పాతపరిచయాలు అడుగున పడిపోతూ ఉంటాయి. ఇది ప్రపంచ స్వభావం.

కనుక ఈ సెలవులకు మా ఊరు వస్తావనే అనుకొంటున్నాను.

నీవంటి ఆర్ద్ర హృదయుడు పల్లెటూళ్ళు వచ్చి ఇచ్చట ప్రజలు పడే కష్టాల్నీ – కష్టాలు తొలగిపోతే పల్లెటూళ్ళు మావన సంఘానికి ఈయగల ఆనందాన్నీ–చూస్తే ఎప్పటికైనా మంచిది.

ఏ విషయమూ వెంటనే తెలపాలి. నారింజపళ్ళూ, వెలగపళ్ళూ, కొబ్బరికురిడీలూ జాగ్రత్తచేసి ఉంచుతాను. తప్పకుండా రావాలి సెలవు.

**ప్రశ్నలు :**

**1. ఎలాంటి చదువు ఇబ్బందుల చేటవుతుంది?**

జ. డబ్బులు లేని చదువు ఇబ్బందుల చేటవుతుంది.

**2. కాలం జరిగిపోయే కొలది స్నేహాలు ఏమైపోతూ ఉంటాయి ?**

జ. కాలం జరిగిపోయే కొలది స్నేహాలు పాతబడిపోతూ ఉంటాయి.

**3. కొత్తపరిచయాలు కలిగే కొలది పాతపరిచయాలు ఏమైతాయి?**

జ. కొత్తపరిచయాలు కలిగే కొలది పాతపరిచయాలు అడుగున పడిపోతూ ఉంటాయి.

**4. ఎలాంటి వ్యక్తి పల్లెటూళ్ళకు వస్తే ప్రజల కష్టాలు తొలగిపోతాయనుకుంటాడు?**

జ. ఆర్ద్రహృదయుడు పల్లెటూళ్ళకు వస్తే ప్రజల కష్టాలు తొలగిపోతాయనుకుంటాడు.

**5. ఏయే పళ్ళను జాగ్రత్త చేసి ఉంచుతానన్నాడు ?**

జ. నారింజపళ్ళూ, వెలగపళ్ళను జాగ్రత్త చేసి ఉంచుతానన్నాడు.

**4. క్రింది పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

సీనియర్ న్యాయవాదిగా వారిదొక ప్రత్యేక తరహా, నేను వారి వద్ద అందరి కంటె జూనియర్‌గా ఉండేవాడిని. కాని తల్లికి తన కడగొట్టు బిడ్డపై ఎటువంటి విశేష మమకారం ఉంటుందో అటువంటి మమకారమే డా. రామకృష్ణారావు గారికి నా మీద ఉంటూ ఉండేది. చొరవ తోను, నిరాఘాటంగాను, నేను వారి ఆఫీసును ఒక న్యాయవాద కాఫీ పానశాలగా పరిగణించి నాకు కావలసిన కేసులను – ముఖ్యంగా జూనియర్లకు కొరుకుడు పడని చిక్కు కేసులను – స్వయంగా ఏరుకొని చదువుతూ ఉండేవాడిని. నా యీ చొరవ వారి సీనియర్ గుమాస్తాకు కోపకారణమై ఆయన నామీద కారాలు, మిరియాలు నూరుతూ ఉండేవాడు.

ప్రశ్నలు :

**1. సీనియర్ న్యాయవాదిగా ప్రత్యేక తరహా ఎవరిది ?**

**జ.** సీనియర్ న్యాయవాది డా. బూర్గుల రామకృష్ణారావు (గారిది)

**2. తల్లికి ఎవరి మీద విశేష మమకారం ఉంటుంది ?**

**జ.** తన కడగొట్టు బిడ్డ మీద విశేష మమకారం ఉంటుంది.

**3. ఎవరి ఆఫీసును న్యాయవాది కాఫీ పానశాలగా పరిగణించారు ?**

**జ.** డా. బూర్గుల రామకృష్ణారావు గారి ఆఫీసును కాఫీ పానశాలగా పరిగణించారు.

**4. ఎలాంటి కేసులను ఏరుకొని చదివేవారు?**

**జ.** జూనియర్లకు కొరుకుడు పడని కేసులను ఏరుకొని చదివేవారు.

**5. ఎవరు కారాలు మిరియాలు నూరేవారు?**

**జ.** బూర్గుల రామకృష్ణారావు గారి సీనియర్ గుమస్తా కారాలు మిరియాలు నూరేవారు.

**5. క్రింది గద్యభాగం చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5 మా**

గడిచిన శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా చెప్పవచ్చునిపించింది. గత శతాబ్దపు చరిత్ర నిర్మాతలుగా వారిది తిరుగులేని స్థానమనిపించింది. ఐతే దీనిని సాధికారంగా, సోదాహరణంగా నిరూపించటానికి ఎంతో అధ్యయనమూ, మరెంతో సమయమూ పడుతుంది. ఆపని చేయాలనుకుంటూనే ముందుగా ఈ శతాబ్దంలో భిన్న రంగాలలో, కీలక స్థానాలలో, కీలక సమయాలలో పనిచేసి అక్కడ తమ ముద్ర వేసిన వందమంది స్త్రీల ఫోటోలతో, వారి గురించిన ముఖ్య వివరాలతో ఒక పుస్తకం తీసుకు రావాలనుకున్నాం. కొత్త శతాబ్దంలో స్త్రీలందరం కలిసి చేసుకునే ఉత్సవంగా ఈ పుస్తకాన్ని తీసుకురావాలనుకున్నాం. ఫోటోలు ప్రచురించాలనే నిర్ణయం చాల ఆలోచించే తీసుకున్నాం. వ్యక్తులను చూస్తూ, వారి గురించి తెలుసుకోవటానికి, ముఖమైనా తెలియని వ్యక్తుల గురించి చదవటానికీ ఈ తరంవారు చూపే ఆసక్తితో తేడా ఉంటుంది. ఈ తరం యువతకు గత చరిత్రను పరిచయం చేసేటప్పుడు వారి మనసులపై ముద్ర వేయటానికి ఫోటోలు అవసరమనిపించింది. ఆ రకంగా వాళ్ళ జ్ఞాపకాలు మనలో ఎక్కువ కాలం ఉంటాయని మాఉద్దేశం. వంద సంవత్సరాలుగా స్త్రీలు చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే విజయోత్సవంగా ఈ పుస్తకం నిలబడుతుందనుకున్నాం.

ప్రశ్నలు :

**1. గడిచిన శతాబ్దం ఎవరి శతాబ్దంగా చెప్పవచ్చు?**

**జ.** స్త్రీల శతాబ్దం.

**2. ఎంతమంది స్త్రీల ఫోటోలతో వారి వివరాలతో పుస్తకం తీసుకురావాలనుకున్నారు?**

**జ.** వంద మంది స్త్రీల ఫోటోలు.

**3. కొత్త శతాబ్దంలో ఎలాంటి పుస్తకాన్ని తీసుకురావాలను కున్నారు?**

**జ.** స్త్రీలందరు కలిసి చేసుకొనే ఉత్సవంగా.

**4. పుస్తకాలలో ఫోటోలు ఎందుకు అవసరం?**

**జ.** వారి మనస్సులపై ముద్రవేయటానికి.

**5. ఎవరు చేసిన పోరాటాలను గుర్తు చేసుకొంటున్నారు?**

**జ.** స్త్రీలు చేసిన పోరాటాలను.

**6. ఈ క్రింది గద్య చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1 = 5 మా**

రాత్రి ఏడుగంటల ప్రాంతంలో గంట కొడతారు. గంట శబ్దం చెవిని పడడంతో పిల్లలందరు బిలబిలా వచ్చి గుమిగూడుతారు. ఒక్కొక్కడి చేతిలో ఓ కంచం, మంచి నీళ్ళకు లోటా ఉంటాయి. అందరు అక్కడ చేరేసరికి ఆయన ఉయ్యాల పీట మీద నుండి లేచి నిలబడతారు. ఆయన నిలబడ్డే పిల్లలందరు వరుసగా నిలబడతారు. అందరు కలిసి గొంతెత్తి పాడుకొంటూ ముందుకు కదులుతారు. ఒక్కొక్కరుగా ముందుకు నడుస్తూంటే ఓ చోట కంచంలో అన్నం వేస్తారు. మరోచోట పులుసు పోస్తారు. ఇంకొక చోట మజ్జిగ అన్నం వడ్డిస్తారు. చెవుల కింపుగా పాడుకొంటూ ఆ పిల్లలందరు అన్నం వడ్డించుకొనే దృశ్యం కనుల పండువుగా ఉంటుంది.

**ప్రశ్నలు :**

**1. ఈ గద్యంలోని ఏదైనా సంధి పదాన్ని గుర్తించి రాయండి ?**

**జ.** ఒక్కొక్క

**2. ఈ గద్యంలోని ఒక సమాసపదాన్ని గుర్తించి రాయండి ?**

**జ.** ఏడు గంటలు

**3. ఈ గద్యంలోని ఒక జాతీయాన్ని గుర్తించి రాయండి ?**

**జ.** కనుల పండుగ

**4. గంట శబ్దం ఎవరు విన్నారు ?**

**జ.** పిల్లలు

**5. ఈ గద్యంలో నీవు ఏమి గ్రహించావు ?**

**జ.** పిల్లల సందడి, భోజన ఏర్పాట్లు.

**7. క్రింది గద్య భాగాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

చంటిపక్షులు ఎదిగి వచ్చే సమయంలో వాటి గూళ్ళలో మరీ ఎక్కువగా మెత్తటి దూదీ, పీచు లాంటి పదార్థాలను ఉంచగూడదు. వాటిని తగు మోతాదులోనే ఉంచాలి. లేకపోతే గూడు మరీ వెచ్చనైపోతుంది. అరకొర జ్ఞానపు పావురాల పెంపకందారులు పిల్లపక్షులు ఎదిగే సమయంలో తమ శరీరం నుంచే చాలా మోతాదులో వెచ్చదనాన్ని విడుదల చేస్తాయన్న విషయం గ్రహించరు. ఈ సమయంలో పావురాల గూళ్ళను మరి తరచుగా శుభ్రం చెయ్యటం కూడా మంచిదిగాదు. తల్లిపక్షి, తండ్రిపక్షి ఆచితూచి గూటిలో ఉంచే ప్రతి వస్తువూ పిల్లపక్షి సుఖసౌకర్యాలకు దోహదం చేస్తాయి.

**ప్రశ్నలు :**

**1. చంటి పక్షులు ఎదిగి వచ్చే సమయంలో వాటి గూళ్ళలో మరి ఎక్కువగా ఎలాంటి పదార్థాలు ఉంచగూడదు.**

**జ.** మెత్తటి దూదీ, పీచులాంటి పదార్థాలను ఉంచగూడదు.

**2. మెత్తటి దూదీ, పీచు లాంటి పదార్థాలను తగు మోతాదులో గూళ్ళలో ఉంచినచో ఏమవును?**

**జ.** గూడు మరి వెచ్చనైపోతుంది.

**3. అరకొర జ్ఞానపు పావురాల పెంపకందారులు పిల్లపక్షులు ఎదిగే సమయంలో ఏ విషయాన్ని గ్రహించరు ?**

**జ.** శరీరం నుంచే చాలా మోతాదులో వెచ్చదనాన్ని విడుదల చేస్తాయన్న విషయాన్ని గ్రహించరు.

**4. వెచ్చదనాన్ని విడుదల చేస్తున్న సమయంలో పావురాళ్ళ గూళ్ళను ఏమి చేయకూడదు ?**

**జ.** గూళ్ళను తరచుగా శుభ్రం చేయకూడదు.

**5. తల్లి పక్షి, తండ్రి పక్షి ఆచి తూచి గూటిలో ఉంచే ప్రతి వస్తువూ వేటికి దోహదం చేస్తాయి ?**

**జ.** పిల్లపక్షి సుఖసౌకర్యాలకు దోహదం చేస్తాయి.

## II. స్వీయ రచన :

1. చిన్న ప్రశ్నలు — 4 × 2 = 8 మార్కులు
2. వ్యాసరూప ప్రశ్నలు — 2 × 6 = 12 మార్కులు

## 1. ప్రశ్నలు - జవాబులు

## 1. వెన్నెల

**1. కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండ ఖండ మమరె – ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.**

**జ.** ఎఱ్ఱన రాసిన నృసింహ పురాణంలోని తృతీయాశ్వాసంలో ఈ వాక్యం ఉంది. చీకటి బాగా ఎక్కువగా ఉండటం వల్ల ఆకాశం, భూమి ఒకదానితో ఒకటి కలిసిపోయాయి. అని చెప్పే సందర్భంలోనిదీ వాక్యం. దిక్కులు ఆకాశం భూమి అన్నీ కలిసిపోయి బాగా కాటుక నింపిన బరిణ లాగా ప్రపంచమంతా నల్లగా కనిపించిందని భావం. నల్లని ఆకాశాన్ని కాటుకతో పోల్చడం సంప్రదాయం.

**2. ఈ పాఠంలో కవి వెన్నెలను వర్ణించడానికి ఏయే అంశాల నెన్నుకున్నాడో తెల్పండి.**

వెన్నెలను వర్ణించడానికి కవి ఆదిశేషుడి పానుపును, చంద్రకాంత శిలలను, చకోర పక్షులను, కలువ పూలను, స్త్రీల నవ్వులను ఎన్నుకున్నాడు. కాటుక బరిణెను, ఔషధపు ముద్దను కవి స్వీకరించాడు. పాలసముద్రం నుంచి పుట్టిన వెన్నెల ఉప్పెనలా విజృంభించి దిక్కులన్నిటినీ ముంచెత్తింది. అప్పుడు చంద్రుడు ఆదిశేషువులా కనిపించాడు. ఈ వెన్నెలకు చంద్రకాంత శిలలు కరుగుతున్నాయి.

**3. పాఠం ఆధారంగా ఆకాశంలోని రంగులు ఏఏ సమయాల్లో ఎట్లా మార్పు చెందాయో తెల్పండి.**

సూర్యుడు అస్తమించేటప్పుడు పడమటి దిక్కు ఎర్రగా మారింది. చీకటి ఎక్కువైన కొద్దీ ఆకాశం కాటుక బరిణె లాగా మారింది. ఆ తర్వాత ఎర్రటి బొట్టులా చంద్రుడు ఉదయించాడు. చంద్రుడి వెన్నెల స్త్రీల చిరునవ్వుల కాంతులను అధికం చేసేట్లుగా ఉంది. ఇలా ఆకాశంలో పలు రంగులను కవి వర్ణించాడు.

**4. పద్య భావాలను ఆధారంగా చేసుకొని పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.**

**జ.** సూర్యాస్తమయ సమయంలో తామరలు ముడుచుకున్నాయి.

ఆకాశమనే రంగస్థలం మీద చుక్కలనే నక్షత్రాలు అందంగా అలంకరింపబడ్డాయి.

దట్టమైన చీకటి వల్ల దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానితో ఒకటి కలిసిపోయి ఈ ప్రపంచం కాటుక బరిణెలా ఉంది.

దిక్కులనే కొమ్మలతో, చుక్కలనే పూలతో ఆకాశం పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది.

పాలసముద్రం నుంచి పుట్టిన వెన్నెల ఉప్పెనలా విజృంభించి దిక్కులన్నిటినీ ముంచెత్తింది.

అప్పుడు చంద్రుడు ఆదిశేషువులా కనిపించాడు.

చంద్రుడిలోని మచ్చ విష్ణుమూర్తిలా ఉంది.

ఈ వెన్నెలకు చంద్రకాంత శిలలు కరుగుతున్నాయి.

చంద్రుడి వెన్నెల స్త్రీల చిరునవ్వుల కాంతులను అధికం చేసేట్లుగా ఉంది.

వెన్నెల ఇంత మనోహరంగా ఉండటం వల్ల ఇది రాత్రి అన్న ఆలోచన రావడంలేదు.

చీకటి అన్న పేరే వినిపించడం లేదు.

కళ్ళకు అమృతపు జల్లులూ, శరీరానికి మంచి గంధంలా మనసుకు ఆనంద తరంగంలా విజృంభించింది వెన్నెల.

## 2. ధన్యుడు

**1. సంసార విషవృక్షమునకు రెండు ఫలము లమృత తుల్యములు – పాఠాన్ని ఆధారంగా చేసుకొని దీని గురించి వివరించండి.**

**జ.** సంసారం అంటే కుటుంబం, ప్రపంచం అనే అర్థాలున్నాయి. దీన్ని విషవృక్షంతో ఎందుకు పోల్చారంటే దీంట్లో ఎన్నాళ్లున్నా చివరకు మిగిలేది బాధలే అని చెప్పడానికి. సంసారం సుఖాన్ని ఇస్తుందే తప్ప ఆనందాన్ని ఇవ్వదు. దుఖం ఎప్పటికైనా దుఃఖంగానే మారుతుంది. ఆనందం అలా కాదు. విషవృక్షంలాంటి సంపారంలోనూ ఆనందాన్ని ఇచ్చే అంశాలు రెండు ఉన్నాయి. ఒకటి కావ్యాలను చదవడం. అంటే పుస్తక పఠనం. ఇది మనల్ని ఊహాలోకాల్లో విహరింపచేసి మనకు ఎనలేని ఆనందాన్ని మిగులుస్తుంది. రెండవది మంచివాళ్లతో స్నేహం. దీంతో మన జీవిత దృక్పథమే మారిపోయే అవకాశం ఉంది. చెడు మాత్రమే చూడటానికి అలవాటు పడ్డ మనకు లోకంలో ఎంత మంచి ఉందో వారు చూపించగలరు.

**2. అర్థనాశం, మనస్తాపం, గృహమందలి దుశ్చరితం – ఈ పదాల గురించి మీరే రకంగా అర్థం చేసుకున్నారో సోదాహరణంగా రాయండి.**

**జ.** **అర్థనాశం :** అంటే డబ్బు పోవడం. జీవితంలో ఇది ఎవరికైనా జరిగేదే! అయితే ప్రమాదవశాత్తు పోగొట్టుకోవడం వేరు. దుర్వ్యసనాలకు లోనై పోగొట్టుకోవడం వేరు.

**మనస్తాపం :** మనస్సు బాధ పడటం. ఎదుటి వాళ్ల ప్రవర్తన వల్ల, కొన్ని సమయాల్లో మన ప్రవర్తన వల్ల మన మనస్సు బాధ పడటం సహజం. దీన్ని ఎదుటివారితో పంచుకుంటే కొంత ఉపశమనంగా ఉంటుంది. కాని ఎవరికి చెప్పుకోవాలో గమనించి చెప్పుకోవాలి. ఎవరికి పడితే వారికి చెప్పుకోకూడదు.

**గృహమందలి దుశ్చరితం :** మన ఇంట్లో జరిగిన చెడునడతకు సంబంధించిన విషయాలు. ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక సందర్భంలో ఇది తప్పదు. కొడుకు దొంగతనం చేసి ఉండవచ్చు. కుటుంబ సభ్యులెవరైనా అబద్ధాలు ఆడి ఉండవచ్చు. ఇలాంటి వాటిని రెండోకంటి వాడికి తెలీకుండా ఇంట్లోనే పరిష్కరించుకోవాలి తప్ప అన్నిటినీ బజారులో పెట్టకూడదు. అలా చేస్తే పోయేది మన పరువే అని గుర్తుంచుకోవాలి.

**3. వివేకహీనుడైన ప్రభువును సేవించుట కంటె వనవాస ముత్తమం – దీని ఔచిత్యాన్ని చర్చించండి.**

**జ.** వివేకం అంటే ఏ పని ఎప్పుడు చెయ్యాలి అనే జ్ఞానం ఉండటం. ఒక దేశం మొత్తానికి రాజు అయిన వ్యక్తికే ఈ వివేకం లేకపోతే ఆ దేశ ప్రజలందరూ ఇబ్బంది పడక తప్పదు. మూర్ఖులైన రాజుల చరిత్రలు మనకు ఎన్నో ఉన్నాయి. ధూర్జటి లాంటి మహాకవే రాజుల్ మత్తులు, వారి సేవ నరక ప్రాయంబు ... అని చెప్పాడు. జీవితాంతం ప్రభువుకు సేవ చేసి అంధత్వాన్ని బహుమానంగా పొందాడు. శ్రీకృష్ణదేవరాయల మంత్రి అప్పాజి. శ్రీకృష్ణదేవరాయల పరిస్థితే ఇలా ఉంటే

మిగిలిన రాజుల సంగతి చెప్పాల్సిన పని ఏముంది? కాబట్టి వివేకం లేని రాజును సేవించడం కన్నా అడవులలో జీవితాన్ని గడపడం మంచిది. వివేక హీనుడైన రావణాసురుడి దగ్గరే ఉంటే ఆయన తమ్ముడు విభీషణుడు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చేది. ఆయనను వదిలి వెళ్ళిపోయాడు కాబట్టే ప్రాణాలతో నిలవగలిగాడు.

**4. మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా ? ఎందుకు ?**

**జ.** కథలో మంథరుడంటే ఒక తాబేలు. తాబేలు పాత్ర ద్వారా చిన్నయసూరి మంచి నీతిబోధ చేశాడు. తాబేలు "సంపదలు శాశ్వతం కాదు, యవ్వనం సెలయేరుకన్నా వేగంగా వెళ్లిపోతుంది. జీవితం నీటిబుడగ లాంటిది. అందుకని బుద్ధిమంతుడు ధర్మాన్ని ఆచరించాలి. ఇలా చేయకపోతే శోకాగ్నిలో కాలిపోక తప్పదు అని చెప్పింది. ఇవన్నీ పచ్చి నిజాలు. ఎవరికి వారు డబ్బు తామే సంపాదిస్తున్నామని విర్రవీగుతుంటారు. కానీ సిరి తా వచ్చిన వచ్చును. సలలితముగ నారికేళ సలిలము భంగిన్ .... కొబ్బరికాయలోకి నీళ్లు వచ్చినట్లు సంపద వస్తుంది. పోయే సమయం వస్తే అంతకన్నా సూక్ష్మంగా పోతుంది అని పెద్దవాళ్లు చెప్పారు. యవ్వనం కూడా అంతే ! ఈ రోజు ఉన్న బలం, అందం రేపు ఉంటాయన్న హామీ లేదు. అందుకని వాటిని చూసి విర్రవీగ కూడదు. ప్రమాదాలు నిత్యకృత్యమైన ఈ రోజుల్లో జీవితం నీటిబుడగ అనేది నిత్యసత్యం. అందుకనే అరుదుగా వచ్చిన మానవ జన్మను సార్థకం చేసుకోవాలంటే నలుగురితో మంచిగా ఉండాలి.

## 3. మాతృభావన

**1. సోన్ దేవుని మనస్తత్వాన్ని గురించి పాఠం ఆధారంగా సొంతమాటల్లో రాయండి ?**

**జ.** సోన్‌దేవుడు శివాజీ సేనాధిపతి.

రాజాజ్ఞను శిరసావహించేవాడు.

పొరపాటున ఒక స్త్రీని బంధించి తెచ్చి, తర్వాత పశ్చాత్తాప పడతాడు. రాజుని క్షమాపణ అడుగుతాడు అహంకారం లేనివాడు.

**2. శివాజీ రాజై వుండీ తన వద్దకు బందీగా తెచ్చిన యవన కాంతతో "మాతా ! తప్పు సైరింపుమీ" అన్నాడు. దీనిమీద మీ అభిప్రాయాలేమిటి ?**

**జ.** శివాజీ పరాయి స్త్రీలను తల్లిలా భావిస్తాడు కాబట్టి యవనకాంతతో మాతా! తప్పు సైరింపమని అడగగలిగాడు. తప్పు తన సేవకుడు చేసినా తాను చేసినట్టే భావించి స్త్రీని క్షమాపణ అడగగలిగిన శివాజీ ఉదాత్తుడు రాజుననే గర్వం లేనివాడు భారతీయ సంస్కృతికి వారసుడు

**3. శివాజీ ఆదర్శంలోని గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి ?**

**జ.** హైందవ ధర్మాన్ని రక్షంచడం శివాజీ ఆదర్శం. దాంట్లో భాగమే పరాయి స్త్రీలను తల్లిలా చూడటమనేది. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఆనందపడతారు లాంటి సూక్తులు మనకు ఉన్నాయి. స్త్రీని గౌరవించాల్సిన అవసరాన్ని బట్టి గొప్పదనాన్ని ఇవి చెబుతున్నాయి. అందుకే శత్రువులా, మిత్రులా అనే మీమాంస పక్కన పెట్టి అందరు స్త్రీలను రక్షించాలని, గౌరవించాలని నిర్ణయించుకున్నాడు శివాజీ, ఇది గొప్ప విషయం.

**4. మీ తోటి బాలికలను మీరెలా గౌరవిస్తారు ?**

**జ.** భారతీయులందరూ నా సహోదరులు – అని ప్రతిరోజూ నేను ప్రార్థన సమయంలో చేసే ప్రతిజ్ఞను గుర్తుపెట్టుకుంటాను. నా తోటి బాలికలను నా అక్క చెల్లెళ్ళలా గౌరవిస్తాను. వారికి ఆపద వచ్చినపుడు నేనున్నాను అనే భరోసా కల్పిస్తాను. ఈ విషయంలో శివాజీని ఆదర్శంగా తీసుకుంటాను. రాఖీ పౌర్ణమి లాంటి ఉత్సవాలు వచ్చినపుడు వారిమీద నాకున్న సోదరి ప్రేమను తెలపడానికి వారితో రాఖీ కట్టించుకోవడం లాంటి పనులు చేస్తాను. అంతేగాక రోజువారీ జీవితంలో వారికి ఏ అవసరం ఉన్నా నా వంతు సహాయం చేయడానికి వెనకాడను.

**5. మీ పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి ?**

**జ.** శివాజీకి భారతీయ సంస్కృతి పట్ల ఎనలేని అభిమానం ఉంది. అతని తల్లి జిజియాబాయి చిన్నప్పట్నుంచీ రాజుల కథలు చెప్పి దేశభక్తిని నూరిపోసింది. అందువల్ల శివాజీకి హిందూదేశం అంటే పూర్తి అభిమానం. అప్పుడు ముస్లిములు దండయాత్రలు చేసి గోవధ విచక్షణారహితంగా చేసేవారు. దీన్ని శివాజీ సహించక గో రక్షణకు పూనుకున్నాడు. ఇలాంటి పరిస్థితులలో కూడా ఆయన పరమత సహనాన్ని పాటించాడు. దీంతో మానవాళిపై ఆయనకున్న ప్రేమాభిమానాలు తెలుస్తున్నాయి.

పరాయి స్త్రీలను కన్నతల్లిలా చూడటం శివాజీ ఆదర్శంలోని మరో ముఖ్యమైన విషయం. సోన్‌దేవుడు తీసుకొచ్చిన యవన స్త్రీని సకల మర్యాదలతో తిరిగి పంపడమే కాకుండా క్షమాపణ కూడా అడగగలిగిన విశాలహృదయుడు శివాజీ, ఇటువంటి పొరపాటు పని మళ్లీ చెయ్యవద్దని సోన్ దేవుణ్ని హెచ్చరించి వదిలివేశాడు. శివాజీ జీవితంలో పిరికితనానికి చోటు లేదు. ఎక్కడయినా నిర్భయంగా వ్యవహరించాడు.

**6. స్త్రీ రత్నములు పూజ్యులు అన్న శివాజీ మాటలను మీ సొంత అనుభవాల ఆధారంగా సమర్థించండి.**

**జ.** చెట్లలాగా, నదుల్లాగా నిస్వార్థంగా సేవలందించే వారిలో స్త్రీలు కూడా ఉన్నారు. అందుకే "ఇంటికి దీపం ఇల్లాలు" లాంటి సామెతలు మన సంస్కృతిలో పుట్టాయి. ఆదివారాలు, విశ్రాంతి దినాలు లేకుండా యంత్రంలా నిరంతరం గృహిణులు ఇళ్లల్లో పని చేస్తూనే ఉంటారు. కాని కనీస గుర్తింపునకు నోచుకోరు.

మా కుటుంబంలో మా అమ్మే దానికి ఉదాహరణ. ఉమ్మడి కుటుంబంలో ఉన్నప్పుడు ఆమె కుటుంబ సభ్యులందరికీ ఎంతో సేవ చేసింది. ఉమ్మడి కుటుంబ అవసరాల కోసం మా నాన్న ఆమె ఆస్తులను, పొలాలను, నగలను తాకట్టు పెడితే ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అవి తిరిగి రాకపోయినా బాధ పడలేదు. మగ నలుగురు మగపిల్లలం, ఇద్దరు ఆడపిల్లలం. ఈ రోజుల్లో ఇది చాలా పెద్ద సంసారం కిందే లెక్క. మేముండేది గొడ్డు పల్లెటూరు. మా అందర్నీ రాత్రిపూట రక్షించడానికి ఆమె నిద్ర లేని రాత్రుళ్లు ఎన్నో గడిపింది. ఒక మోస్తరు ధనవంతుల కుటుంబంలోనుంచి వచ్చిన మా అమ్మ ఒక్క చీరతో కొన్నాళ్లు కాలం గడిపిందంటే ఆమె నిరాడంబరత, త్యాగం అర్థం చేసుకోవచ్చు. ఆమె చిరుతిండ్లు పెడుతుంది తప్ప తినదు, చివరకు ఎంత బలవంతం చేసినా కూల్‌డ్రింక్ కూడా తాగదు. ఎదుటివారి సుఖంలో తన సుఖం చూసుకునే మా అమ్మను చూసినప్పుడల్లా స్త్రీ జాతి మీద గౌరవం ఇనుమడిస్తూనే ఉంటుంది.

## 4. జానపదుని జాబు

**1. "ఏమీ పని లేకపోవడమే బద్ధకానికి కారణం" దీనిపై మీ అభిప్రాయం తెలపండి ?**

**జ.** ఏదైనా పనిలో నిమగ్నమైనపుడు మాత్రమే శరీరం, మెదడు చురుకుగా ఉంటాయి. శరీరానికి వ్యాయామం, మెదడుకు మేత లేకపోతే సోమరితనం ప్రవేశించడం ఖాయం. విద్యార్థి దశలో చదువు ఎంత ముఖ్యమో శరీర శ్రమ కూడా అంతే ముఖ్యం చదువుతున్న వాళ్లకే చదువు రావడం, పనిచేసే వాళ్లే చురుకుగా ఉండటం గమనిస్తే పని ప్రాధాన్యం అర్థమవుతుంది. బద్ధకం అలవాటు ఐతే ఏ పనీ నిపుణంగా చెయ్యలేం. మెల్లగా ఆత్మన్యూనత ప్రవేశించి ఎందుకూ పనికిరాకుండా పోతాం. అందువల్ల ఎప్పుడూ బద్ధకాన్ని దగ్గరకు చేరనివ్వకూడదు.

**2. కాలం చాలా విలువైంది ఎందుకు ?**

**జ.** డబ్బుపోతే సంపాదించుకోవచ్చు. అనారోగ్య స్థితి నుంచి కూడా మందులు మాకులూ వేసుకొని బయటపడవచ్చు. కాని గడచిన కాలాన్ని వెనక్కి తీసుకొని రావడం ఎవరివల్లా కాదు. సమయము అమూల్యము. ఒక్క నిమిషం కూడా వృథా చేయకూడదు. చరిత్రలో ప్రయోజకులుగా మిగిలిపోయిన వాళ్లందరూ కాలం విలువ తెలుసుకొని జీవితాన్ని గడపిన వారే! అందుకనే కాలం చాలా విలువైంది.

**3. చదువుకున్న వాళ్లంతా తమ కష్ట ఫలాన్ని తింటూ పట్నాలలో సౌఖ్యాలు అనుభవిస్తున్నారన్న రచయిత అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా ? ఎందుకు ?**

**జ.** పల్లెటూళ్లలో ఉన్న రైతులు కష్టపడుతున్నారన్న విషయం నిజం. వాళ్ల శ్రమకు తగ్గ ఫలితం దొరకడం లేదన్నదీ నిజం. కానీ ఆశ్రమనంతా చదువుకున్న వాళ్లు దోచుకుంటున్నారన్నది అబద్ధం. చదువుకున్న వాళ్లందరూ దోపిడీ దారులే అన్న ఆరోపణలో నిజం లేదు. రైతులకు ఆధునిక విజ్ఞానాన్ని అందిస్తున్నది చదువుకున్న శాస్త్రవేత్తలే అన్న నిజాన్ని మర్చిపోకూడదు. పైగా పట్నాలలో ఉన్న అందరూ సుఖాలు అనుభవించేస్తున్నారను కోవడమూ సరికాదు. అక్కడ రోజంతా కష్టపడి ఈసురోమంటూ ఇంటికొచ్చే ప్రజలు కోకొల్లలు.

**4. కష్టం ఒకళ్లది; ఫలితం మరొకళ్లది అని అనడంలో రచయిత ఉద్దేశం ఏమై ఉంటుంది ?**

**జ.** ఈ మాట రైతులతోపాటు మిగతా కష్టజీవులకూ వర్తిస్తుంది. శ్రమను దోపిడీ చెయ్యాలి అన్న ఆలోచన ప్రజలలో ఉన్నంత కాలం ఈ భావన కొనసాగుతూనే ఉంటుంది. రైతులు విత్తనాలు నాటడం దగ్గర్నుంచి పంట ఇంటికి వచ్చే వరకూ పడే కష్టం అనుభవైకవేద్యం. కార్మికులు పరిశ్రమల్లో పడే కష్టాలు కూడా ఇంతే ! దోపిడీ కొనసాగుతోంది అని చెప్పడం రచయిత ఉద్దేశం.

**5. పల్లెటూళ్లు మానవ సంఘానికి ఈయగల ఆనందాన్ని చూసే తెలుసుకోవాలి అని ఎందుకన్నారు. పల్లెటూళ్లు కన్నీళ్లు పెడుతున్నవి – దీన్ని వివరించండి ?**

**జ.** పల్లె అయినా పట్నమయినా సుఖదుఃఖాల మిశ్రమం అనే మౌలిక సత్యాన్ని అంగీకరించాలి. పల్లెటూళ్లు మానవ సంఘానికి ఇవ్వగలిగిన ఆనందం – ఐకమత్యంగా ఉండటంలో, మనసులో మాట ఇతరులతో చెప్పుకోవడంలో, నిష్కల్మషంగా ప్రవర్తించడంలో ఉంది. ఇవన్నీ చెబితే తెలిసేది కొంత మాత్రమే ! అనుభవిస్తే అసలైన ఆనందం అందుబాటులోకి వస్తుంది. అందుకే రచయిత దీన్ని చూసే తెలుసుకోవాలి అని చెప్పారు.

పల్లెటూళ్లలో శ్రమకు తగ్గ ఫలితం దొరకడం లేదు కాబట్టి అవి కన్నీళ్లు పెట్టడం సహజం. పైగా వలసల పేరుతో చాలామంది పట్నాలకు పోవడంతో పల్లెటూళ్లు కళ తప్పి పేలవంగా కనిపిస్తున్నాయి.

**6. పల్లెటూళ్ళు సుభిక్షంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుంది. అలాంటి పల్లెటూళ్ళు రోజు రోజుకు తమ ఉనికిని సంస్కృతిని ఆత్మను కోల్పోతున్నాయి. ఇందుకు గల కారణాలు ఏమై ఉంటాయి. ఇవి కళకళలాడాలంటే మనం ఏం చెయ్యాలి?**

**జ.** ఒకప్పుడు పల్లెల్లో, పట్నాల్లో జనాభా విషయంలో సమతౌల్యత ఉండేది. ఇప్పుడు వలసలు ఎక్కువై అందరూ నగరాలవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకని పల్లెలు వెలవెలబోతున్నాయి. వ్యవసాయం గిట్టుబాటుకాకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువ కావడం, పంట చేతికొచ్చేదాకా నమ్మకం లేకపోవడం వంటి కారణాలు పల్లెలపై వైముఖ్యాన్ని పెంచుతున్నాయి. ఏదో రకంగా పంట చేతికొచ్చినా దళారీల చేతిలో రైతులు మోసపోతున్నారు.

ప్రభుత్వ విధానాల్లో దూరదృష్టి, పారదర్శకత లేకపోవడం వల్ల విత్తనాలు, ఎరువులు, బ్యాంకు రుణాలు మొదలైన చాలా విషయాల్లో రైతు మోసపోతున్నాడు. విద్యుచ్ఛక్తి సరిగా ఉండకపోవడం వల్ల, నీటి పారుదల సౌకర్యం లేకపోవడం వల్ల పంటలకు తగిన నీళ్లు దొరకడం లేదు.

పల్లెలు మళ్లీ కళకళలాడాలంటే ప్రభుత్వ విధానల్లో పారదర్శకత అవసరం. విద్యావైద్య సౌకర్యాలు, రోడ్లు, వాహనాలు వంటి మౌలిక సౌకర్యాలు పల్లెలకు కూడా విస్తరించాలి. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోగల, నియంత్రించగల సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి పల్లెల్లో అమలు పరచాలి. నదుల అనుసంధానం వంటి పనులు చేస్తే జాతీయ స్థాయిలో జల వివాదాలు పరిష్కారమై ఎంతో నీరు సముద్రం పాలు కాకుండా రైతుల పొలాల్లోకి ప్రవహిస్తుంది. అప్పుడు పల్లెలు కళకళలాడతాయి.

**7. పల్లెటూళ్లు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్లు – దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి ?**

**జ.** పల్లెటూళ్లు ప్రకృతి ఒడిలో ఉంటాయి కాబట్టి ప్రశాంత జీవితానికి పుట్టిళ్లుగానే భావించ వచ్చు. పైరగాలులు, పిల్లకాలువలు, పచ్చటి చేలు, పక్షుల కిలకిలారావాలు ఇవన్నీ మనుషులకు ఆహ్లాదాన్ని కలిగించి మైమరపింపచేసేవే! ఆవులు, ఎద్దులు, గేదెలు, కోళ్లు, కుక్కలు, పెంపుడు పక్షులు... ఇలా ఎన్నో ప్రాణులతో జీవితం గడపగలిగే అవకాశం పలెటూళ్లలోనే లభిస్తుంది. ఋతువులకనుగుణంగా పూచే పూలు, పండ్లు శరీరానికి మనస్సుకు కూడా ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయి., జన సాంద్రత తక్కువగా ఉండి ప్రకృతిలోకి, తనలోకి తాను తొంగి చూసుకోగలిగే అవకాశం పల్లెటూళ్లలో ఎక్కువగా ఉంటుంది. మానవ సంబంధాల విషయంలోనూ పల్లెల్లో ప్రత్యేకత కనిపిస్తుంది. కుల మత భేదాలకతీతంగా బంధుత్వ వాచకాలతో పిలుచుకుంటూ చక్కని సంప్రదాయాన్ని పాటిస్తారు పల్లెటూరి వారు. అందువల్ల అవి ప్రశాంత జీవనానికి పుట్టిళ్లే !

## 5. శతక మధురిమ

**1. వివేకి లక్షణాలేవి ?**

**జ.** మంచి చెడుల తేడా తెలుసుకొని ప్రవర్తిస్తాడు
పేదవారితో మంచిగా మాట్లాడి చేతనైనంత దానం చేస్తాడు
నీచమైన సుఖాలకోసం అబద్ధాలు ఆడడు.
అనవసరమైన వాదనలకు దిగడు.
హద్దుమీరి ప్రవర్తించడు.

**2. సంపద ఎవరి వద్దకు వచ్చి చేరుతుంది ?**

**జ.** తనకున్నంతలో బీదాబిక్కి ప్రజలకు, దీనులకు సాయపడతాడు వివేకి, వారిని విసుక్కోకుండా మంచి మాటలతో లాలిస్తూ ఉంటాడు. ఇటువంటి వాళ్ల దగ్గరకే లక్ష్మీదేవి గుట్టు చప్పుడు కాకుండా వచ్చి చేరుతుంది. పేదలకు అన్నదానం, వస్త్రదానం లాంటి ఏ దానాలు చేసినా మంచి ఫలితాలు వస్తాయి. అందుకే అపాత్ర దానం చెయ్యవద్దన్నారు. అలా చేస్తే కడుపు నిండిన వాడికి గారెలు చేదు లాంటి సామెతలు గుర్తు తెచ్చుకోవాల్సి వస్తుంది.

**3. దేశభాషల ఔన్నత్యాన్ని పెంచడమంటే ఏమిటి ?**

**జ.** ఒక దేశంలో మాట్లాడే భాషే ఆ దేశ భాష. దీన్నే మనం మాతృభాషగా కూడా వ్యవహరిస్తున్నాం. ఔన్నత్యం అంటే గొప్పదనం. దేశ భాషల ఔన్నత్యాన్ని పెంచడమంటే ఆ భాషలో సాహిత్యాన్ని సుసంపన్నం చేయడం, పదజాలాన్ని పెంచడం లాంటి పనులు చేయడం. పరిశోధనలు విస్తృతంగా జరిగితే పదజాలం పెరుగుతుంది. మరొక అంశం – మన భాషపై మనకే చిన్న చూపు తగదు. మన అమ్మను మనం గౌరవించక పోతే ఇతరులెవరూ గౌరవించనట్లే మన భాషను మనమే గౌరవించక పోతే పరాయి వాళ్లు అసలు గౌరవించరు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మన భాషను మనం గౌరవించుకోవాలి.

**4. ఇతిహాసామృత అనే పద్య భావాన్ని మీ సొంతమాటల్లో రాయండి.**

**జ.** ఈ పద్య రచయిత గుమ్మన్న గారి లక్ష్మీ నరసింహ శర్మ.
భారతదేశం ఇతిహాసం అనే అమృతంతో అలరారుతోంది.
ఇది వేదమంత్రాల మహిమతో పవిత్రమైంది.
ఆర్ష సంస్కృతి అనే జీవనదీ జలాలు ఇక్కడ నిరంతరం ప్రవహిస్తుంటాయి.
సాహిత్య స్వరానందంతో అందంగా ఉంది.
పవిత్రమైన ఆలోచనలను తీవ్రంగా ఆవాహన చేసుకోవడమే భారతదేశానికి జాతీయ వ్రతం

**5. సజ్జన లక్షణాలు పేర్కొనండి.**

**జ.** మంచిగా మాట్లాడుతారు.
సిరిసంపదలు లేకపోయినా బాధపడరు.
గురువుల విషయంలో వినయంగా ఉంటారు.
స్త్రీలను గౌరవిస్తారు. పరాయి స్త్రీలను తల్లివలె చూస్తారు.
ఉన్నంతలో ఇతరులకు దానం చేస్తారు.
సుఖాల కోసం అబద్ధం చెప్పరు.
ఎవరిమీదా అధికంగా రాగం, ద్వేషం ఉండవు.
కుల, మత భేదాలకతీతంగా ఉంటారు.
ఐకమత్యాన్ని, శాంతిని కోరుకుంటారు.
ఇతరుల దోషాలు వెతకకుండా ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**6. నైతిక విలువలంటే ఏమిటి? మీరు గమనించిన విలువలను పేర్కొనండి.**

**జ.** మానవ సమాజం క్షేమంగా కొనసాగడం కోసం కొన్ని కట్టుబాట్లను, నియమాలను ఏర్పరుచుకుంది. సమాజంలో మనిషి ఎలా నడుచుకోవాలో ఇవి బోధిస్తాయి. వీటిని నైతిక విలువలు అనవచ్చు. పరాయి స్త్రీలను తమ అక్క చెల్లెళ్ల లాగా చూడగలగడం, అనవసరంగా అబద్ధాలు ఆడకపోవడం, అసలు అబద్ధాలు ఆడకుండా ఉండగలగడం ఇవన్నీ నైతిక నియమావళిలో భాగాలే! హరిశ్చంద్రుడు పాటించిన సత్యవ్రతం, శ్రీరాముని ఏకపత్నీ వ్రతం, బుద్ధ, గాంధీల అహింసావ్రతం వంటివన్నీ నైతిక విలువలకు తార్కాణాలు.

మా ఊళ్లో ఉన్న ఒక వ్యక్తి చాలా ధర్మబద్ధంగా జీవితం గడిపాడు. పక్కవాడి పొలాలను అక్రమించుకోవాలనిగాని, అన్యాయంగా డబ్బు సంపాదించాలని కాని ఆయనకు ఉండేది కాదు. తాను అన్యాయం చేయకుండా ఉండటమే కాదు; ఎదుటివారు అన్యాయం చేసినా సహించే వాడు కాదు. ఆయన జీవితం అంతా నిప్పులా గడిచింది. అందకేనేమో ఆయన పెద్దగా ధనవంతుడు కూడా కాలేకపోయాడు. కానీ ప్రజలను నైతిక మార్గంలో పెట్టాలంటే ఊరికి ఓ గుడి అవసరమని ఆయన ఒక దేవాలయం నిర్మించ తలపెట్టాడు. పూటకు గతిలేని వాడు దేవాలయం ఎలా కడతాడని చాలామంది ఆశ్చర్యపోయారు, ఎగతాళి చేశారు. కానీ, సమాజం మంచి చెడుల కలయిక కదా! ఆయన ప్రయత్నాన్ని అభినందించిన వారూ ఉన్నారు. ధనవంతులమై ఉండీ తాము చేయలేని పని ఆయన చేయబూనుకున్నందుకు సంతోషపడి చేయూత నందించిన వారూ ఉన్నారు. తలా ఒక చెయ్యి సాయమందించే సరికి ఊళ్లో గుడి వెలిసింది. గుడి మిగిలింది. ఆయన భౌతికంగా గతించారు. చాలా మంది హృదయాల్లో మిగిలిపోయారు. ఆ గుడికి వచ్చే వారందరూ దేవుడితో పాటు ఆయననూ తల్చుకుంటుంటారు. ఆయన జీవితం మా అందరికీ ఆదర్శం.

## 6. నేనెరిగిన బూర్గుల

**1. బూర్గుల, పి.వి. గార్ల సంబంధం గురుశిష్య సంబంధం లాంటిది. దీన్ని సమర్థిస్తూ రాయండి.**

**జ.** పి.వి. నరసింహారావుగారు బూర్గుల వారి వద్ద అందరికంటే జూనియర్ న్యాయవాదిగా ఉండేవాడు. చిన్న బిడ్డపై ఉండే మమకారమే బూర్గుల వారికి పి.వి. గారిపై ఉండేది. బూర్గుల వారి దగ్గర ఉండే సీనియర్ గుమాస్తా పి.వి. గారిని కోపపడినా బూర్గుల వారు మాత్రం ప్రేమతో చేరదీశారు. దాంతో పి.వి. గారు చొరవగా బూర్గుల వారి ఆఫీసుకు వెళ్లి జూనియర్లకు లొంగని చిక్కు కేసులు చదివే వారు. దీన్ని బట్టి వీరిది గురుశిష్య సంబంధం అని చెప్పవచ్చు.

**2. 'సరే ! అవన్నీ ఆటలో ఉండేవేగా !' అని బూర్గులవారు అనేవారు కదా ! ఏ సందర్భంలో ఎందుకనేవారు ?**

**జ.** బూర్గుల వారు జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అయినా ఆయన చలించలేదు. విపత్కర పరిస్థితులు సైన్యంలా చుట్టుముట్టినప్పుడు ఆయన ఎదురొడ్డి నిలిచారు. స్నేహితులు ద్రోహం తలపెట్టినప్పుడు, ప్రత్యర్థులు దూషించినప్పుడు తరచు ఆయన అవన్నీ ఆటలో ఉండేవేగా అనే మాటవాడేవారు. అంటే ఆయన జీవితాన్ని ఓ ఆటలా తీసుకున్నారని అర్థం. జీవితంలో గెలుపోటములు, సుఖదుఃఖాలు వస్తూపోతూ ఉంటాయని వాటి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన పని లేదని ఆయన ఉద్దేశం.

**3. బూర్గుల వారిని ప్రాతఃస్మరణీయులని పి.వి. గారన్నారు. దీన్ని సమర్థిస్తూ రాయండి.**

**జ.** ప్రాతఃస్మరణీయులంటే పొద్దున్నే తల్చుకోదగినవారు. సాధారణంగా మహర్షులు, దేవుళ్ళు లాంటి వారు అందరికీ ప్రాతః స్మరణీయులే ! కానీ జీవితాల్లో బాగా సహాయపడిన వ్యక్తుల జాబితా ప్రతి వారికీ ప్రత్యేకంగా ఉంటుంది. పి.వి. నరసింహరావు గారికి బూర్గుల రామకృష్ణారావుగారు ఆత్మ విశ్వాసం కలిగేలా చేశారు. అదే ఆయనకు శాసనసభలు తదితర ప్రదేశాల్లో శ్రీరామ రక్షగా నిలిచింది. తనపై బూర్గుల వారు చూపిన ప్రేమకొద్దీకూడా ఆయనను ప్రాతఃస్మరణీయులుగా భావించారు.

**4. బూర్గుల వారి వ్యక్తిత్వం – మహోన్నత లక్షణాలు.**

**జ.** ఏ మనిషి విజయానికైనా ఆత్మవిశ్వాసం చాలా ప్రధాన లక్షణం. బూర్గుల వారిలో అది మెండుగా ఉంది. పొట్టివాడైనా గట్టివాడని అనిపించుకున్నాడు. అవసరం వచ్చినపుడు తన విశ్వరూపం చూపించేవాడు. తాను తీసుకున్న నిర్ణయం మీద గట్టిగా నిలబడి ఉండేవారు కనుకనే మంచి పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందారు. కులమతాలకు అతీతంగా అందర్నీ ఆదరించి అందరి మన్ననలు పొందారు. తనలోని లోపాలను నిర్భయంగా చెప్పుకోగలిగిన నిరాడంబర జీవితం ఆయనది. కౌలుదారీ చట్టాన్ని తయారు చేసి సామ్యవాద వ్యవస్థకు బీజం వేశారాయన. రాజకీయనాయకులు తనతోటి పెద్ద పెద్ద వ్యక్తులకన్నా, తనకన్నా ఎంతో తక్కువ స్థాయిలో ఉన్న పేదలు, బలహీనులు, బడుగుల గురించి ఆలోచించాలని ఆచరణద్వారా నిరూపించారాయన. మంచి వాదనాపటిమ, మతాతీత వ్యక్తిత్వం, సౌజన్యం, బహుభాషలతో పరిచయం ఉండటం, పరోపకారిగా ఉండటం ఆయన వ్యక్తిత్వంలోని ప్రత్యేక లక్షణాలు.

**5. నేనెరిగిన బూర్గుల పాఠం ఆధారంగా "గొప్పవారి సాంగత్యం వల్ల కలిగే స్ఫూర్తి గొప్పగా ఉంటుంది" – సమర్థించండి.**

**జ.** ప్రతి వారికీ జీవితంలో ఎవరో ఒకరు స్ఫూర్తిగా నిలుస్తూనే ఉంటారు. దీన్నే మనం రోల్‌మోడల్ అంటుంటాం గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకుంటే వీరికీ అటువంటి లక్షణాలే అలవడతాయి. ఉదాహరణకు పి.వి. నరసింహారావుగారు బూర్గుల వారిని స్ఫూర్తిగా తీసుకున్నారు. బూర్గుల వారు లాయర్‌గా కేసు తీసుకునేటప్పుడు ఫైలుపై రేఖామాత్రంగా నోట్ రాసి పెట్టుకునేవాడు. దాని ఆధారంగానే కోర్టులో వాదించగలిగే వారు. ఇది పి.వి. గారికి బాగా వచ్చి తానుకూడా అమలు చేసే ప్రయత్నం చేశాడు. బూర్గుల వారు ఎదుటివారిని నొప్పించకుండా వ్యవహరించే తీరును పి.వి. గారు బాగా ఆకళింపు చేసుకున్నారు. కాబట్టే నరసింహారావు గారు కూడా మంచి పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నారు. గొప్పవారు క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా వాటిని ఎలా ఎదుర్కొన్నారో చూస్తే వీరికీ అలాంటి ప్రేరణే కలుగుతుంది. భావి జీవితంలో వీరు కూడా అలాగే వ్యవహరించే అవకాశం ఉంది. కాబట్టి గొప్పవారి సాంగత్యం గొప్ప స్ఫూర్తిని నింపు తుందనడంలో సందేహం లేదు. బూర్గుల వారు బహుభాషా కోవిదుడు. ఈ లక్షణమే పి.వి. గారికి కూడా అలవడింది. ఆయన ఆత్మీయతను అందరికీ పంచినట్లే వీరూ పంచారు. ఇలా జీవితంలోని ఎన్నో పార్శ్వాలను వారు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం చేస్తారనడానికి వీరిద్దరి జీవితాలే నిదర్శనం.

# 7. నగర గీతం

**1. నగరం అంటే ఏమిటి? పల్లెకు నగరానికి తేడా ఏమిటి ?**

జ. నగరం అంటే పట్టణం. వీటిని మున్సిపాలిటీలుగా కార్పోరేషన్లుగా విభజిస్తారు. పట్టణాల్లో 50 వేల నుంచి కోటి, అంతకన్నా పైగానే జనాభా ఉంటుంది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూర్ వంటివి నగరాలు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నగరాలలో ఎక్కువ.

పల్లెల్లో సౌకర్యాలు తక్కువ. రోడ్లు సరిగా ఉండవు. మంచినీటి సౌకర్యం ఉండదు. విద్య, వైద్య సదుపాయాలు ఉండవు. నిరంతరం విద్యుత్తు ఉండదు. కాని పల్లెల్లో ప్రశాంతత, పరస్పర ఆత్మీయతలు ఎక్కువ. పల్లెలను పంచాయతీలుగా, మేజర్ పంచాయతీలుగా జనాభా ప్రాతిపదికన పరిగణిస్తుంటారు.

**2. నగర జీవికి తీరిక దక్కదు, కోరిక చిక్కదు అనే పంక్తుల్లోని వాస్తవాన్ని వివరించండి.**

జ. నగరంలో నివసించే మనిషికి సహజంగానే పనిభారం ఎక్కువ. నగరం పరిధి ఎక్కువ కాబట్టి ప్రయాణ దూరం ఎక్కువగా ఉంటుంది. అందుకని ఉద్యోగాలకు వెళ్లేవాళ్లు తొందరగా బయలుదేరాలి. ఉరుకుల పరుగుల మీద వెళ్లాలి. వాహనాల రద్దీ తప్పించుకోవాలి. అందువల్ల నగర జీవికి తీరిక దొరకక పోవడం సహజం. నగరంలో బతకాలంటే ఎక్కువ డబ్బులు కావాలి. చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారికి కనీస అవసరాలు తీర్చుకోవడం కూడా కష్టంగానే ఉంటుంది. అందుకనే కోరిక చిక్కదు అన్నారు. అంటే చాలీచాలని సంపాదనతో వారి మనసులోని కోరికలు తీరవని అర్థం.

**3. ఈ పాఠం ఆధారంగా నగరం ఎలా ఉంటే కవికి నచ్చుతుందో తెలపండి ?**

జ. కాలుష్యాలకు రణగొణ ధ్వనులకు దూరంగా ఉండాలి.

ఉపాధి అవకాశాలు కనీస సౌకర్యాలు ఉండాలి

ఇళ్లు విశాలంగా ఉండాలి

ఆర్థిక అంతరాలున్నా ఐకమత్యం ఉండాలి

మానవత్వం పరిమళించాలి.

**4. నగర జీవనంలో ప్రతికూలాంశాల వర్ణన : కవి ఆంతర్యం**

జ. నగర జీవన వాస్తవితను అందరికీ తేటతెల్లం చేసి వలసలపై వ్యామోహాన్ని తగ్గింప చేయడం

దూరపు కొండలు నునుపు అంటారు. అలాగే నగరం పల్లె వాసులకు అందంగా కనిపిస్తుంటుంది.

వారికి అసలు సత్యాన్ని చెప్పడం ఉన్నంతలో సుఖంగా పల్లెలోనే బతకమని చెప్పడం

**5. నగరంలో మనిషి జీవన విధానం.**

జ. నగరంలో మనిషి ఇనప్పెట్టెలాంటి ఇరుకైన మురికి వాడలలో బతుకుతున్నాడు. ఒకరి బాగోగులు మరొకరు చూసే ఓపిక తీరిక లేవు. ఏకాకులుగా జీవితాలు గడుపుతుంటారు. లేచింది మొదలు పడుకునే వరకు ఉరుకులు పరుగులే! ఇంత కష్టపడ్డా ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో ఉండదు.

**6. అందరూ నగరాల్లో జీవించాలని ఎందుకనుకుంటారు ?**

జ. పల్లెకన్నా పట్నంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ

పల్లెతో పోలిస్తే పట్నంలో మౌలిక వసతులు (విద్య, వైద్యం, తాగునీరు) ఎక్కువ

విలాసవంతమైన జీవితం గడపవచ్చు.

పల్లెల్లో వ్యవసాయం లాభసాటిగా ఉండక పోవడంతో నగరాల్లో జీవించాలని కోరుకుంటారు.

నగర జీవితంలో ఎదుటివారి జోక్యం తక్కువ

ఎవరి అభిరుచుల కనుగుణంగా వారు బతకవచ్చు

**7. నగర జీవితం – సారాశం.**

**జ.** వాహనాల రొదతో గందరగోళంగా ఉంటుంది.

ఇరుకైన మురికి వాడల్లో ఊపిరాడని బతుకులు గడపాలి.

ఖరీదైన భవంతులు మురికివాడల పక్కపక్కనే కనిపిస్తాయి

ఐశ్వర్యం – దారిద్ర్యం సమాంతర రేఖల్లా పక్కపక్కనే కనిపిస్తాయి.

నగరంలో అందరి జీవితాలు ప్రత్యేకమైనవే; కాని ఒకరిని ఒకరు అర్థం చేసుకునే తీరిక ఎవరికీ లేదు.

పిల్లల జీవితాలలో చదువు తప్ప మరో అంశానికి దాదాపుగా ప్రాధాన్యం ఉండదు.

ప్రమాదాలు పొంచి ఉంటాయి.

ఎందరున్నా మనుషులు ఇక్కడ ఏకాకులే.

ఇది ఒక పద్మవ్యూహం. ఒకసారి ప్రవేశిస్తే తిరిగి బయటకు రావడం కష్టం.

**8. నేడు నగర జీవనం ఎందుకు సంక్లిష్టంగా మారింది ?**

**జ.** వలసల వల్ల జనాభా బాగా పెరిగింది.

దీనివల్ల జీవన వ్యయం పెరగడం సహజం

అవసరాల మేరకు నగరాలు విస్తరించక పోవడం వల్ల బతుకులు ఇరుకై పోయాయి

కొద్దిమంది కోసం ఉద్దేశించిన సౌకర్యాలను చాలా మంది వాడేసరికి కొరత రావడం మామూలే

ఇంధన వినియోగం ఎక్కువై కాలుష్యం అధికం కావడం విచక్షణా రహితంగా శ్మశానాలు, చెఱువులు మొదలైనవి ఆక్రమించి పూడ్చివేసి ఇళ్లు కట్టుకోవడం వల్ల వాన నీరు బయటకు పోలేక ఇళ్లలోకి రావడం

ఇలాంటి కారణా వల్ల నగర జీవనం సంక్లిష్టంగా మారుతోంది.

**9. నగరాన్ని రసాయన శాలగా .... పద్మ వ్యూహంగా .....**

**జ.** రసాయనశాలలో ఎన్నో ద్రవాలు సీసాల్లో పోసి పెట్టి ఉంటాయి.

రకరకాల రంగుల్లో ఉంటాయి

అవన్నీ ఏకాంతంలో ఉన్న మనుషుల్లాంటివి

నగరంలోని మనుషులకు కూడా ఎవరి ప్రత్యేకతలు వారికున్నా ఎవరూ వారంతటగా వారు బయట పడటానికి అంగీకరించరు. రసాయనశాలలో ఏ ద్రవం దేనితో కలిస్తే ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో తెలీదు. నగరంలోని మనుషులు కూడా అంతే. అందుకనే నగరాన్ని కవి రసాయన శాలతో పోల్చాడు.

పద్మవ్యూహం శత్రువును వధించడానికి రాజులు పన్నే వ్యూహం. ఇక్కడ మన ఆశలే మన శత్రువులు. అవి మనల్ని నగరం అనే పద్మవ్యూహంలోకి నెడతాయి. వాటి నుండి బయట పడటం కష్టం. మన జీవితాల్ని పణంగా పెట్టడానికి అక్కడ ఎన్నో విషయాలు ఆకర్షిస్తుంటాయి. వ్యాపారులు మనకే మేలు చేస్తున్నట్లు వాయిదా పద్ధతుల్లో ఎన్నో వస్తువులు ఇవ్వజూపుతారు. నీ దగ్గర ప్రస్తుతానికి ఒక్క పైసా కూడా లేకపోయినా పరవాలేదు. నువ్వో బండికి/కారుకు/ఇంటికి యజమానివి కాగలవు. కాని ఆ అప్పులే నిన్ను ఒక బానిసగా మార్చి కట్టుకదలనీయకుండా చేస్తాయి. ఇదే పద్మవ్యూహం.

## 8. యక్షుడి అప్పు

**1. గాలిలో దీపము పెట్టి దేవుడా నీ మహిమ అనే సామెతను దాసు ఎందుకు అన్నాడు ?**

జ. గాలిలో దీపం పెడితే అది గాలికి ఆరిపోతుందో ఉంటుందో తెలీదు. ఆరిపోవడానికి అవకాశం ఎక్కువ. యక్షుడు అప్పు తీరిస్తే పదివేలు ఇస్తానని రామగిరి దాసుకి మాట ఇచ్చాడు. మళ్లీ మాట మార్చి యక్షుడు బాకీలో అసలు తీరిస్తేనే దాసుకి డబ్బు ఇస్తానన్నాడు. దీంతో రామగిరి మాట గాలిలో దీపంలా ఉందని దాసు అన్నాడు. గాలిలో దీపం నిలబడనట్లే రామగిరి ఇస్తానన్న పదివేలు రాకపోవచ్చని అర్థం. మనిషి తాను చేయాల్సిన కర్తవ్యాన్ని చేయకుండా భారమంతా దేవుని మీదకే నెట్టేటప్పుడు ఈ సామెతను వాడతారు.

**2. దాసు కనకారావుల స్నేహం ఎలాంటిది ?**

జ. దాసు దానశీలి. కనకారావు పరాన్నభుక్కు అంటే ఇతరుల ఇళ్లల్లో భోజనం చేస్తూ కాలం గడుపుతుంటాడు. కనకారావు తిండి పుష్టి ఉన్నవాడు. తన కుటుంబ పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా దాసు అప్పుడప్పుడు కనకారావుకు భోజనం పెడుతుంటాడు. కాకపోతే కాస్త దెప్పుతుంటాడు. బాకీ తీర్చే విషయంలో కనకారావు రామగిరి పక్షానే మాట్లాడి దాసుని దెబ్బకొట్టాడు. రామగిరి తన భార్య నడిగి పదివేలు తీసుకొని దాసుకు ఇవ్వాలి అని సూచించాడు. దీన్ని బట్టి వీరి స్నేహంలో పరాచకాలు, పరస్పర ప్రేమలు రెండూ ఉన్నాయని తెలుస్తుంది.

**3. కూలికైనా పోలేను., కూలిపోతేనే మంచిది ?**

జ. దాసు ఆత్మాభిమానం కలవాడు. పండితుడు, కవి, ఇంట్లో తినడానికి లేకపోతే ఇబ్బంది పడతాడే తప్ప దిగజారిపోడు. రామగిరి కూలిపోతారు అన్నప్పుడు దాసు పండితుడు కాబట్టి కూలీ అనే పదాన్ని తెలుగు ఆంగ్ల అర్థాలతో విశ్లేషిస్తూ జవాబు ఇచ్చాడు. నేను ఏ పని చేయడానికి కూలాగా పోలేను. అందువల్ల నాశనమైపోతేనే/మరణిస్తేనే మంచిది – అని అర్థం.

**4. కేశవదాసు పరోపకారి అని ఆత్మాభిమానం కలవాడని ఎలా చెప్పగలవు ?**

జ. వేములవాడలో ప్రజలు దాసు పరోపకారాన్ని చెప్పుకోవడం విని రామగిరి సహాయంకోసం దాసు దగ్గరకు వచ్చాడు. తన ఇల్లు గడవకపోయినా కనకారావులాంటి వాళ్లని ఆదరుస్తూనే ఉన్నాడు. దీన్ని బట్టి దాసు పరోపకారి అని చెప్పవచ్చు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆయన ఎవరినీ యాచించలేదు. కష్టసమయంలో కూలిపనికి కూడా వెళ్లలేకపోతున్నానని బాధ పడ్డాడు. దీన్ని బట్టి దాసు ఆత్మాభిమానం కలవాడని తెలుస్తుంది. మానహానికన్న మరణము మేలు అని దాసు బలంగా నమ్మాడు కాబట్టే మరణించడమే మంచిది కూలికి పోవడం కన్నా అని నమ్మాడు. (**నిజానికి కూలీకి పోవడం గౌరవప్రదమైన విషయమే : కాని దాసు లాంటి వ్యక్తులు మధ్యతరగతి మిథ్యాగౌరవాలకు లోనై అలా భావిస్తుండేవారు**) రామగిరి డబ్బు ఎగ్గొట్టినప్పటికీ "నాకు ఎవ్వరూ ఇవ్వనక్కరలేదు; శివుడే ఉన్నాడు" అని ధీమా ప్రకటిస్తాడు. దీన్ని బట్టి దాసు ఆత్మాభిమానం తెలుస్తుంది. మొదట్లో ఇష్టం లేనట్లు కనిపించినా, సూటిపోటి మాటలు అన్నా చివరకు రామగిరి పని చేసిపెట్టడానికి అంగీకరించాడు. దీన్ని బట్టి దాసు ప్రథమకోపి అయినా పరోపకారగుణం కలవాడని తెలుస్తుంది.

**5. అప్పు ఇచ్చే వారి స్వభావం.**

జ. రామగిరి యక్షుడికి పన్నెండు లక్షలు అప్పు ఇచ్చాడు. అది తిరిగి రాలేదు. రెండువేల సంవత్సరాలు గడిచిపోయాయి. అప్పు ఇచ్చిన వాళ్లకు ఎన్నేళ్ల తర్వాత అయినా బాకీ వసూలు చేయాలని వుంటుంది. ఈ కథలో అప్పు తీసుకున్న యక్షుడు మొదటగా పన్నెండు లక్షలు చెల్లించాడు. అప్పు ఇచ్చినవారికి అంతా ఒకేసారి తిరిగి రావాలి అని ఉంటుంది. అప్పు తీసుకున్న వారు మాత్రం కొద్దికొద్దిగా చెల్లిస్తుంటారు. పుస్తకం పక్కవారి చేతిలోకి పోతే చిరిగిపోయిగాని రాదట, డబ్బులు ఖండ ఖండాలుగా వస్తుందట. ఇది పూర్వకాలం చెప్పిన మాట. అప్పు ఇచ్చినవాళ్లు బాకీ రాబట్టుకోవడానికి అనేకరకాల

మార్గాలను ఆలోచిస్తారు. ఎవరితో చెబితే పని సానుకూలం అవుతుందో వారిని రంగంలోకి తీసుకొని వస్తారు. కుబేరుడి సేవకుడైన యక్షుడికి అప్పు ఇచ్చిన రామగిరి కుబేరుడికి శివుడు స్నేహితుడని తెలుసుకున్నాడు. అందువల్ల శివుడితో కుబేరుడికి చెప్పిస్తే ఆయన తన సేవకుణ్ని మందలించి అప్పు తీర్చేలా చేస్తాడని రామగిరి నమ్మాడు. మరి శివుడిని ఎలా ప్రసన్నం చేసుకోవాలి? దాని కోసం దాసును ఆశ్రయించాడు. దీన్ని బట్టి అప్పు వసూలు చేసుకోవడానికి ఎన్ని తిప్పలైనా పడతారని ఎంత దూరమైనా వెళ్తారని అర్థమౌతుంది. అప్పు వసూలు చేయడంలో తమకు సాయం చేసిన వారికి తిరిగి సహాయం చేస్తుంటారు.

## 9. బసవేశ్వర పరిణయం

**1. అలంకారం అట్లా ఉండటానికి కారణాలేవి ?**

**జ.** బసవయ్య పెండ్లికి బలదేవ దండనాయకుడు తన పట్టణాన్ని మకరతోరణాలతో, మణితోరణాలతో, మల్లెపూల తోరణాలతో అలంకరించాడు. వీధులను కస్తూరితో అలికించాడు. వీధులలో ముత్యాలతో ముగ్గులు పెట్టించాడు. బసవయ్య పట్టు వస్త్రాలు ధరించి శరీరం నిండా భస్మం పూసుకున్నాడు. నుదుట విభూతి రేఖలు ధరించాడు. జంగమదేవరలను పూజించిన పుష్పాలను తాను సిగలో ధరించాడు. రుద్రాక్షలు ధరించి లింగపసాయితమనే ఖడ్గాన్ని నడుముకు కట్టుకున్నాడు. ఈ పెళ్లి వీరశైవ మత సంప్రదాయానికి చెందింది కాబట్టే అలంకారణ ఇలా ఉంది.

**2. నేటి వివాహాల్లో వధూవరుల అలంకరణలెలా ఉంటాయో రాయడం.**

**జ.** నేటి వివాహాల్లో వధూవరుల అలంకరణలో ఎక్కువగా ఇప్పటికీ సంప్రదాయ పద్ధతుల్నే అనుసరిస్తున్నారు. వధూవరులు పట్టుబట్టలు కట్టుకోవడం, నుదుట బాసికం, కళ్యాణపు బొట్టు పెట్టుకోవడం, బుగ్గమీద నల్ల చుక్క పెట్టుకోవడం వంటివి సంప్రదాయ పద్ధతులు.

ఇటీవల కొన్ని ఆధునిక పోకడలు కూడా కనిపిస్తున్నాయి. బ్యూటీపార్లర్‌కి వెళ్ళి అలంకరించుకోవడం, లిప్‌స్టిక్‌తో పెదిమలకు రంగులు అద్దుకోవడం, స్నోలు రాసుకోవడం వంటివి వధువు విషయంలో కనిపిస్తాయి. వరుడు కోటు ధరించడం తలకు గుడ్డ కట్టుకోవకపోవడం వంటి పనులు చేస్తున్నాడు.

**3. బసవేశ్వరుని గురించి రాయండి ?**

**జ.** పరమ శివుణ్ని ఆరాధించేవారంతా ఒకటే మతమని చెబుతూ కుల, జాతి, వర్గ, వర్ణ భేదాలతో సంబంధం లేని సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్ముడు బసవేశ్వరుడు. కాయికమే కైలాసం (శ్రమ జీవనమే ఉత్తమమైనది) అని గట్టిగా చెప్పిన ధైర్యశాలి. హింగుళేశ్వర భాగవాటి అగ్రహారంలో మాదాంబ మాదిరాజు దంపతులకు 1160లో జన్మించాడు. బలదేవుని కూతురు గంగాంబను వివాహం చేసుకున్నాడు. బసవయ్య పట్టు వస్త్రాలు ధరించి శరీరం నిండా భస్మం పూసుకున్నాడు. నుదుట విభూతి రేకలు ధరించాడు. జంగమదేవరలను పూజించిన పుష్పాలను తాను సిగలో ధరించాడు. రుద్రాక్షలు ధరించి లింగపసాయితమనే ఖడ్గాన్ని నడుముకు కట్టుకున్నాడు. పూర్వజన్మలో ఇతను పరమ శివుడి వాహనమైన నందికేశ్వరుడని చెప్తారు.

**4. ఈ పాఠం సారాంశాన్ని మీ మాటల్లో రాయండి.**

**జ.** **నగరాలంకరణ :** బసవయ్య పెండ్లికి బలదేవ దండనాయకుడు తన పట్టణాన్ని మకరతోరణాలతో, మణితోరణాలతో, మల్లెపూల తోరణాలతో అలంకరించాడు. వీధులను కస్తూరితో అలికించాడు. వీధులలో ముత్యాలతో ముగ్గులు పెట్టించాడు. అతిధులకు ఎదురేగి మర్యాద చేశాడు.

**ఆటపాటలు :** అక్కడ కోలాటం, గొండ్లి, పేరిణి, కేళిక, జోక వంటి నృత్యాలు ప్రదర్శించారు. ఛాంగుభళా అనే మెచ్చుకోలు మాటలు వినిపించాయి. వేణు వీణా ధ్వనులు మారుమ్రోగాయి. కొందరు ఆనందగీతాలు మరికొందరు శంకర గీతాలు పాడారు. కొందరు శివానందంలో మునిగి సుఖనిద్ర పోయారు.

**బసవయ్య అలంకరణ :** బసవయ్య పట్టు వస్త్రాలు ధరించి శరీరం నిండా భస్మం పూసుకున్నాడు. నుదుట విభూతి రేఖలు ధరించాడు. జంగమదేవరలను పూజించిన పుష్పాలను తాను సిగలో ధరించాడు. రుద్రాక్షలు ధరించి లింగపసాయితమనే ఖడ్గాన్ని నడుముకు కట్టుకున్నాడు. ఆయనకు ఆనంద బాష్పాలు వచ్చాయి. రోమాంచం కలిగింది.

అలాంటి బసవేశ్వరుణ్ని చూసి బలదేవుడు తన జన్మ ధన్యమైందనుకున్నాడు. తన కూతురును ఇచ్చి పెళ్లి చేశాడు.

**5. ప్రాచీన కావ్యాలకు సంబంధించిన పాఠాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించండి.**

**జ.** ప్రాచీన కావ్యాలు చదవడం వల్ల ఆనాటి ఆచారాలు, సంప్రదాయాలు, వేషభాషలు తెలుస్తాయి.

ఆనాటి రాజుల, ప్రజల ఆర్థిక స్థితిగతులు, ద్రవ్య విధానం అంచనా వేయవచ్చు.

ప్రజల సామాజిక జీవన విధానం తెలుస్తుంది.

ఆ రోజుల్లో భాషను ఎలా వాడేవారో తెలుస్తుంది.

భాషమీద పట్టు, పదసంపద పెరుగుతుంది.

పద్య రచనను ఆస్వాదించే లక్షణం అలవాటు పడుతుంది.

అప్పటి లోకం తీరు ఎలా ఉంటుందో తెలుస్తుంది.

మానవ స్వభావాలు తెలుస్తాయి.

మానసిక వికాసం కలిగి నిండైన వ్యక్తిత్వం అలవడుతుంది.

## 10. మా ప్రయత్నం

**1. సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. దీంతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?**

**జ.** ఈ వాక్యంతో మేము ఏకీభవిస్తాం. ఏ రంగంలోనైనా పురుషాధిక్యతే కనబడుతోంది. పితృస్వామ్య భావజాలంతో ఉన్న చరిత్రకారులు స్త్రీలకు చరిత్రలో అక్కడక్కడ మాత్రమే చోటు కల్పించారు. దీన్ని స్త్రీ ఉద్యమకారులు ప్రశ్నిస్తూనే ఉన్నారు. దేశంకోసం, స్త్రీల విముక్తికోసం సమూహంగా స్త్రీలు చేసిన పోరాటాలకు సంఘర్షణలకు, సాధించిన విజయాలకు తగిన గుర్తింపు చరిత్రకారులు ఇవ్వలేదు. చరిత్ర అనే రథచక్రాల కిందపడి వారి విజయాలు, ఉద్యమాలు నామరూపాలు లేకుండా పోయాయి.

**2. రచయిత్రులు సంకలనం చేసిన పుస్తకానికి మహిళావరణం అనే పేరు సరిపోయిందని భావిస్తున్నారా ? ఎందుకు ?**

**జ.** ఈ పుస్తకానికి మహిళావరణం అని పేరు పెట్టడానికి రెండు కారణాలు ఉండి ఉండవచ్చు. ఒకటి ఇది భిన్న రంగాల్లో కృషి చేసిన మహిళల వివరాలను తెలిపే గ్రంథం. రెండోది దీన్ని మహిళలే సంకలనం చేశారు. ఈ రెండు కారణాల వల్ల ఈ పుస్తకానికి ఈ పేరు సరిగానే ఉంది. ఈ పదానికి కూడా రెండు రకాల అర్థాలు చెప్పవచ్చు. మహిళా+వరణం. అంటే శ్రేష్ఠమైన మహిళల ఎంపిక అని ఒక అర్థం. మహిళ + ఆవరణ అని విడదీస్తే చరిత్రలో మహిళలు ఆక్రమించిన స్థానం అనే అర్థం కూడా వస్తుంది. ఇలా భిన్నార్థాలు వచ్చేలా ఎంపిక చేసిన ఈ పేరు చక్కగా ఉంది. రెండర్థాలను ఇచ్చేలా ఉంది.

**3. "ప్రతివాళ్లూ ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్నీ" అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకు పేర్కొన్నారు ?**

**జ.** ఈ గ్రంథ సంపాదకులు – సరిదె మాణిక్యాంబ అనే ఆమెను కలిసినపుడు ఆమె "తమ వేశ్యా కులం వారిని ఆడవద్దన్నారని, వారి మాన్యాలను ప్రభుత్వం తీసుకున్నదని, కానీ ఇప్పుడు అన్ని కులాల వారు జీవనోపాధికోసం ఆడుతున్నారనీ" ఫిర్యాదు చేశారు. మాణిక్యాంబ గారు చెప్పిన మాటలో నిజం ఉందని సంపాదకులకు తోచింది. మాణిక్యాంబ గారు ఒక్కరే కాక, ఇంకెదరో స్త్రీలు ఈ విధంగా చరిత్ర సాగిన క్రమాన్ని అమలులో మహిళలకు జరిగిన అన్యాయాన్ని తమ దగ్గర ప్రశ్నించారని సంపాదకులు చెప్పారు.

**4. చరిత్ర నిర్మాతలుగా ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి కారణాలను వివరించండి.**

**జ.** 20వ శతాబ్దపు సామాజికాభివృద్ధిలో సామాజిక మార్పులలో స్త్రీల భాగస్వామ్యాన్ని గురించి ఆలోచిస్తే స్త్రీలకు ముఖ్య స్థానం ఉందని సంపాదకులకు అనిపించింది. స్త్రీలు చేసిన పోరాటాలు, పాలుపంచుకున్న ఉద్యమాలు, రాణించిన రంగాలు ఎన్నో ఉన్నాయి. సంస్కరణ విషయాల్లో ధైర్యంగా ముందడుగు వేసి మొదట వితంతు వివాహం చేసుకున్నవారు, జైళ్లకు వెళ్ళినవారు విద్యకోసం ఉద్యమించిన వారు, నాటకం రేడియో సినిమా రంగాలలో అడుగుపెట్టిన వారు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, సంగీత నృత్య కళాకారిణులు .... ఇలా ఎంతోమంది ఉన్నారు కాబట్టే సంపాదకులకు అలాంటి భావన కలిగింది.

"ఒక చైతన్య సమూహ ప్రవాహంగా స్త్రీలను మేము చూడగలిగాం. ఇంతకు ముందు విడిగా ఏ ఒక ఉద్యమంలోనో రంగంలోనో పనిచేసిన స్త్రీల గురించి చదివినప్పుడు కలిగిన అనుభూతికీ పలు రంగాలలో పనిచేసిన వందలమంది స్త్రీలను వారు సాధించిన విజయాలతో సహా చూడటం వల్ల కలిగిన అనుభూతికీ పోలికే లేదు. స్త్రీల చైతన్య ప్రవాహపు వేగం, జీవం, ఆ ప్రవాహ క్రమంలోని మార్పులూ అన్నీ ఒక కొత్త విషయాన్ని మాకు చెబుతున్నట్లనిపించింది".

పలు రంగాలలో స్త్రీలు చేసిన కృషిని సమీకరించడంలో భాగంగా సంపాదకులకు పైన చెప్పిన లాంటి అనుభవాలు ఎదురయ్యాయి కాబట్టే చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారని వారు భావించగలిగారు.

**5. "ఈ స్త్రీలందరూ ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి" అనడంలో పీఠికా కర్తల ఆంతర్యం ఏమిటి ?**

**జ.** చరిత్ర నిర్మాణంలో స్త్రీలు కూడా ఎన్నో త్యాగాలు చేశారు. కాని దురదృష్టం కొద్దీ వారు అనామకంగా మిగిలిపోయారు. వారి ప్రయత్నాల వల్లనే సామాజిక అభివృద్ధి జరిగింది. అయితే వీరి ప్రయత్నాలకు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. వీరు ఎన్నో కఠిన పరీక్షలు ఎదుర్కొన్నారు. సామాన్యులైన వీరు అసామాన్యమైన పనులు చేశారు. ఎన్నో విజయాలు కూడా సాధించారు. దీనికి వారు ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. చరిత్ర అనే జగన్నాథ రథచక్రాల కింద వారి ఉనికి ముక్కలు ముక్కలు అయ్యింది. ఇంతమంచి సాంఘిక రాజకీయ సాంస్కృతిక వారసత్వానికి మూలమైన స్త్రీలను చరిత్ర గుర్తించలేదనే బాధను సంపాదకులు తమ ముందుమాటలో తెలిపారు. ఆ స్త్రీలు సమాజంకోసం చేసిన త్యాగాలు, పడిన బాధలు విన్నప్పుడు సంపాదకులకు గుండెలు బరువెక్కాయి.

## 11. మాణిక్య వీణ

**1. చరిత్రలో మైలురాళ్లుగా నిల్చిన అంశాలేవి ? ఇవి దేనికి ప్రతీకగా భావిస్తున్నావు ?**

**జ.** చక్రాన్ని కనుక్కోవడం, లిపిని కనుక్కోవడం, నిప్పును కనుక్కోవడం, నృత్యాన్ని రూపొందించడం ఇవన్నీ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిన అంశాలు. ఇవి మానవ జీవన ప్రస్థానంలో విప్లవాత్మకమైన మలుపులు. ఇవి మానవ ప్రగతికి ప్రతీకలు. ఇవి మానవుని కళాభిరుచిని తెలుపుతున్నాయి. వైజ్ఞానిక ప్రగతికి ప్రతీకలు.

**2. "మిన్నులు పడ్డ చోటి నుండి ... తిన్నగా ఎదిగి మిన్నందుకుంటున్న చిన్నవాడు మానవుడు" అని కవి వర్ణించాడు. ఈ వాక్యాలమీద నీ అభిప్రాయమేమిటి ?**

**జ.** మిన్నులు పడ్డచోటు అంటే ఆకాశం కింద పడింది అన్నట్లు కనిపించే దూరాన ఉన్న నేల. ఆ నేల నుండి మానవుడు ఆకాశం అందుకున్నాడు. అంటే మానవుడు కళలు, కవితలు, విజ్ఞానం, ప్రజ్ఞానం క్రమంగా నేర్చుకొని అభ్యుదయం పొందాడని దీని దీని భావం. మానవుడు వైజ్ఞానిక ప్రస్థానంలో నేల నుండి ఆకాశానికి దూసుకుపోయాడని భావం.

**3. మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో ఆంతర్యం ఏమై ఉంటుంది.**

**జ.** చక్రం కనుగొన్న రోజు లిపిని కనుగొన్న రోజు, నిప్పును కనుగొన్న రోజు, నాట్య సృష్టి జరిగిన రోజు, మాటలు నేర్చిన రోజు మాటలతో పాటలల్లిన రోజు, పంట పండించిన రోజు, కళావిష్కరణ జరిగిన రోజు – అన్నీ గొప్ప రోజులే! దేనికదే విశిష్టమైనది. మానవ పరిణామ క్రమంలో అవి మలుపులు. అవి పురోగమన దిశగా మార్పుకి నాంది పలికిన రోజులు. కేవలం విజ్ఞాన రంగంలో విజయాలు సాధించిన రోజులే కాదు. పైవన్నీ మానవ చరిత్రలో అసాధారణ పర్వదినాలే అని కవి భావన.

**4. మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా! దీనినెలా సమర్థిస్తావు ?**

**జ.** తన జీవితం ఆనందమయం చేసుకోవడానికి మానవుడు చేసే పనులనే కళలు అనవచ్చు. మానవుడు కళ్లు తెరవగానే తన చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను చూసి పరవశించాడు. ప్రకృతిలోని రంగులను, రకరకాల ధ్వనులను అనుకరించే ప్రయత్నంచేశాడు. ఆటవిక జీవనదశలోనే తన గాన మాధుర్యంతో ఎండిన మ్రోడుల్ని చిగురింపచేస్తున్నాడు.

మానవుడు అరుపుల నుండి అర్థవంతమైన మాటలను నేర్చుకున్నాడు. వాటితోనే జానపదాలను పాడాడు. కళలు మొదలైనవన్నీ మానవ జీవితంలో కలగలిసి పోయాయి. మానవుడి బతుకుతో ముడిపడిఉన్న కళల, శాస్త్రాల గొప్పదనాన్ని కవి గుర్తు తెచ్చుకున్నాడు. కళ, విజ్ఞానాల సహకారంతో నేలనుండి నింగికెగిసిన మానవుడు శాశ్వతుడయ్యాడు. శ్రీ శ్రీ కూడా మానవుడా అనే కవితలో భూమిపై మానవ జీవన ప్రస్థానాన్ని చెబుతూ కళ, శాస్త్రాలు వ్యక్తి జీవితంలో ఎలా పెనవేసుకొని ఉన్నాయో వివరించారు.

మనిషి కాలగర్భంలో కలిసిపోయినా అతని మేథస్సులో నుంచి ఆవిష్కృతమైన కళ కవిత్వం విజ్ఞానం సకల మానవాళికీ ఎట్లా జీవించాలో చూపించాయి. మానవుణ్ని శాశ్వతుణ్ని చేశాయి. చేస్తున్నాయి.

**5. మాణిక్య వీణ కవితా సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.**

**జ.** మానవ జీవితంలో కళలకు, శాస్త్రాలకు సమాన ప్రాధాన్యం ఉందని దేన్నీ నిర్లక్ష్యం చెయ్యగూడదని చెప్పడానికి మాణిక్యవీణ కవిత ఉపయోగపడుతుంది.

మంత్రాలతో చింతకాయలు రాలవు అట్లాగే పద్య రచనలు చింతలను దూరం చేయలేవు. మంత్రాలతో జబ్బులు నయంకావు. అట్లాగే మాయ మాటలతో సమాజ సమస్యలు తొలగవు. ఎవరు ఔనన్నా కాదన్నా సామాజిక సమస్యలు వాస్తవిక దృష్టి, నిబద్ధత అంకిత భావంతో కూడిన కార్యాచరణతోనే పరిష్కారమౌతాయి.

శాస్త్ర పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి దూసుకొని పోతున్న మానవుడు సామాజిక అసమానతలు మాత్రం లేకుండా చెయ్యలేకపోతున్నాడు. ఇది చెయ్యకుండా ఎంత విజ్ఞానం పొందినా వ్యర్థం.

ప్రకృతి ఒడినే బడిగా మార్చుకున్న మానవుడు కళల విషయంలో అఆలు ఇక్కడే దిద్దుకున్నాడు. చక్రాన్ని లిపిని నిప్పును నృత్యాలను కనుక్కుంటూ రాతియుగపు చీకటిని చీల్చుకుంటూ విజ్ఞానపు వెలుగుల్లోకి దూసుకొచ్చాడు మానవుడు.

ఈ ప్రస్థానంలోని ప్రతి మలుపూ అపురూపమైనదే అని కవి ఉద్దేశం. మనిషి అశాశ్వతం. కాని అతడు సృష్టించిన కళలు, విజ్ఞానం, శాస్త్రం శాశ్వతం.

## 12. గోరంత దీపాలు

**1. గోరంత దీపం కథానిక ద్వారా మీరు గ్రహించిన ముఖ్యమైన 5 విషయాలను రాయండి.**

**జ.** అనాథ బాలురు కొడిగట్టిన దీపాలవంటివారు. కొంచెం సానుభూతితో కొడి నలిపి నూనె పోస్తే ఆ దీపమే వెలుగునిస్తుంది. వారికి ధన సహాయం చేయడం కన్నా విద్యనందివ్వాలి. స్వయం శక్తితో ఎదగడానికి సహాయపడాలి. ఆత్మవిశ్వాసాన్ని

నింపాలి. మంచిపని చేసేవారిని కూడా కొందరు నిందిస్తుంటారు. వాటిని పట్టించుకోకుండా మనం చేయదలచుకున్న మంచిపని చెయ్యాలి. సాయం చేసినవారి పట్ల సాయం పొందిన వారు కృతజ్ఞులుగా ఉండాలి.

**2. "ఆ కుర్రవాడి బతుకుమీద కూడా ఓ ప్రయత్నం చేయాలని సంకల్పించాను". అన్న వృద్ధుడు ఏం ప్రయత్నం చేశాడు? దాని ఫలితం ఎలా ఉంది ?**

**జ.** వృద్ధుడు రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు రైలు పెట్టెను తుడిచే కుర్రాడు కనిపించాడు. వెంటనే తన సీటు దగ్గర 5 రూపాయలు పడేయడమే వృద్ధుడు చేసిన ప్రయోగం. తాను మాత్రం నిద్రపోతున్నట్లు కళ్ళు మూసుకున్నాడు. కుర్రాడు 5 రూపాయలను, వృద్ధుణ్ని మార్చి మార్చి చూసి ఆయనను లేపి డబ్బులు ఇచ్చేశాడు. పిల్లవాడి నిజాయితీకి మెచ్చుకొని ముసలాయన అతడ్ని తనవెంట తీసుకొని వెళ్లి విద్యానగరం పాఠశాలలో ఉంచి చదువు చెప్పించాడు. ఆ ప్రయత్నం వల్ల ఆ కుర్రాడు బాగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించాడు.

**3. "బాబూ! ఈ వయస్సులో చదువుకుంటే ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు" ఈ వాక్యం గురించి మీ అభిప్రాయాలను రాయండి.**

**జ.** గోరింతదీపాలు పాఠంలో వృద్ధుడు రైలుపెట్టె తుడుస్తున్న పిల్లవాడితో ఈ మాటలన్నాడు. ఈ మాట అక్షరాలా నిజం. బాల్యం పనిపాటల్లోనో, సంపాదనలోనో, చెడుతిరుగుళ్లలోనో గడిచిపోతే యవ్వన వృద్ధాప్యాలలో కష్టపడాల్సి వస్తుంది. చిన్నతనంలో దృష్టి వేరే వాటిపైకి మళ్లితే చదువుమీద శ్రద్ధ పెట్టలేడు. కాబట్టి ఏ వయసులో చేయాల్సిన పని ఆ వయసులో చేయాలి.

**4. ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మన నేస్తాలు – అనే వాక్యంతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు ?**

**జ.** ఈ వాక్యంతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. నేస్తాలంటే మిత్రులు. మిత్రులు మనలోని మంచి చెడులను నిర్మొహమాటంగా చెబుతారు. కష్టకాలంలో తోడుంటారు. మంచి పుస్తకానికి కూడా ఇటువంటి లక్షణాలు ఉన్నాయి. ఒంటరిగా ఉన్నప్పుడు ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. ఆ సమయంలో ఒక మంచి పుస్తకాన్ని చదవగలిగితే ఎంతో జ్ఞానం మనసొంతమవుతుంది. ఒక్కోసారి స్నేహితులవల్ల చెడుమార్గంలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది. కాని మంచి పుస్తకం చదవడం వల్ల కచ్చితంగా మంచి మార్గంలోనే ఉంటాం.

**5. కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.**

**జ.** చెప్పడంకన్నా చెయ్యడం మిన్న అన్న ఆలోచన ఉన్నవాడు వృద్ధుడు. మానవత్వం మూర్తీభవించిన మనిషి. అందుకే అనాథలకోసం విద్యానగరం నిర్మించి వసతి గృహాలు ఏర్పాటు చేశాడు. గ్రంథాలయాలు ఏర్పాటు చేసి విజ్ఞానాన్ని పంచాడు. అందరి మన్ననలను పొందాడు. ఈ ప్రయత్నంలో ఎన్నో విమర్శలు ఎదురైనా తట్టుకొని నిలబడ్డాడు. కొడిగట్టిన దీపాల్లాంటి అనాథల బ్రతుకుల్లో కాసింత సానుభూతిని ఓపికను రంగరించి చమురుపోసి గోరంత దీపాలుగా మార్చాడు. అవి కొండంత వెలుగునిచ్చేలా చేశాడు. రైల్లో అడుక్కుతింటున్న పిల్లవాణ్ని తనతో తీసుకొని వచ్చి చదువుచెప్పించి పెళ్లికూడా చేశాడు. ఆ పిల్లవాడు ప్రతి పుట్టిన రోజుకు వచ్చి ఈ వృద్ధుణ్ని కలిసి కృతజ్ఞత తెలిపేవాడు. దాంతో ఇద్దరూ సంతోషించేవారు. చుట్టూ ఉన్న చీకటిని తిడుతూ కూర్చోవడం కన్నా ప్రయత్నంతో చిన్న కొవ్వొత్తినైనా వెలిగించడం మంచిది అనే స్వభావం ఉన్నవాడు ఈ వృద్ధుడు.

**6. వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధం ఎలాంటిది? వారి మధ్య ఉన్న సంబంధాన్ని అనురాగాన్ని మీ సొంతమాటల్లో వివరించండి.**

**జ.** వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధం తండ్రీ బిడ్డల సంబంధం వంటిది. గురు శిష్యుల మధ్య ఉన్న సంబంధం వంటిది. వృద్ధుని ఆశీస్సులు పొందటానికి వచ్చిన కుర్రవాడు నిలబడి ఉండటంలోనే వినయం కనబడుతుంది.

అతడి వేషంలోను సంస్కారం ఉట్టిపడుతుంది. తాను ఎంతోమంది అనాథలను చేరదీసి ఉంటాడు వృద్ధుడు. కాని ఈ యువకుడిలా అందరూ ప్రయెజకులయ్యారని మనం చెప్పలేం. అందుకే గొప్పవాడైన యువకుణ్ని చూస్తే ముసలివాడికి ప్రేమ అధికం. తాను పెంచిపోషించిన మొక్క నిండుగా ఎదిగి ఫలవంతం కావడం చూసి వృద్ధుడు ఆనందిస్తుంటే రైల్లో అనాథగా ఉన్న తనను అక్కున చేర్చుకుని పెద్దవాణ్ని, ప్రయోజకుణ్ని చేసిన వృద్ధుణ్ని చూసి యువకుడు కృతజ్ఞతాభావంతో వంగి ఉన్నాడు. స్వార్థంలేని కృతజ్ఞతతో నిండిన మమతానుబంధం వారిది. వారి నిష్కల్మష ప్రేమకు ప్రకృతికూడా పరవశించింది.

## 13. భిక్ష

**1. వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి ?**

**జ.** భారతదేశానికి జ్ఞాన భిక్ష పెట్టిన వారిలో వ్యాసుడు ప్రముఖుడు. వేద విభజన చేయడం, భారతేతిహాసాన్ని, భాగవతాది అష్టాదశ పురాణాలు రాయడం వంటి పనులు చేసిన వ్యాసుడు పదివేలమంది శిష్యులకు విద్య నేర్పిస్తూ పవిత్ర జీవితం గడిపేవాడని తెలుస్తోంది. అలాంటి నియమబద్ధ జీవితం గడుపుతున్న వ్యాసుడు కూడా ఆహారం దొరకకపోయే సరికి నిగ్రహాన్ని కోల్పోయి కోపానికి వశమయ్యాడు. కాశీనగరాన్నే శపించబోయి మహాదేవుని ఆగ్రహానికి గురయ్యాడు. వ్యాసుడి పాత్ర వల్ల ఇంద్రియాలకున్న బలం ఏమిటో తెలుస్తుంది.

**2. 'నేడు నిన్నటకి మఱునాడు నిక్కువంబు' ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారు? వీటి అంతరార్థమేమిటి?**

**జ.** ఈ మాటలు శ్రీనాథుడు రచించిన కాశీఖండం గ్రంథంలోనివి. భిక్ష పాఠంలోనివి. సామాన్య స్త్రీ రూపంలో కనిపించిన పార్వతీదేవితో వ్యాసుడు ఈ మాటలు అన్నాడు.

పార్వతీ దేవి భోజనానికి ఆహ్వానించనప్పుడు శిష్యులను వదిలేసి తాను తినలేనని చెబుతాడు. ఈ రోజు నిన్నటికి తరువాత రోజు అన్నది నిజం – అంటే నిన్న ఎలాగైతే భోజనం లేక పస్తున్నామో అలాగే ఈ రోజు కూడా ఉంటామని అర్థం.

**3. భిక్ష పాఠంలోని కథను సంక్షిప్తంగా రాయండి / పాఠం సారాశం రాయండి.**

**జ.** వ్యాసమహర్షి శిష్యులతో కలసి కాశిలో నివసిస్తున్నాడు. ఒకరోజు మధ్యాహ్న సమయంలో ఆయన శిష్యులతో కలసి భిక్షాటన కోసం వెళ్ళాడు. దైవమహిమ వలన ఆయనకు ఏ ఇల్లాలూ భిక్ష పెట్టలేదు. ఏదో సాకు చెప్పి అవతలకు పంపించారు. ఆ రోజుకు ఉపవాసం ఉండాలని మరుసటి రోజైనా భిక్ష తప్పక దొరుకుతుందని వ్యాసుడు అనుకున్నాడు. కాని తరువాత రోజు కూడా ఆయనకు ఎవరూ భిక్ష పెట్టలేదు. అప్పుడాయన కోపంతో భిక్షాపాత్రను రాతిమీదవేసి నూరు ముక్కలయ్యేలా పగలగొట్టి కాశీవాసులకు మూడు తరాల పాటు ధనం మోక్షం విద్య ఉండకుండుగాక అని శపించబోయాడు. ఇంతలో పార్వతీదేవి సామాన్య స్త్రీ రూపంలో ఒక బ్రాహ్మణుల ఇంటి ముందు ప్రత్యక్షమై వ్యాసుణ్ని మందలించి తన ఇంటికి భోజనానికి ఆహ్వానించింది. అప్పుడు వ్యాసుడు “తల్లీ! సూర్యుడు అస్తమిస్తున్నాడు. నేనే కాదు, నాతో పాటు శిష్యులూ ఉన్నారు. వారితో కలిసి భుజించాలనే నా వ్రతాన్ని విడిచిపెట్టి మీ ఇంట్లో నేనొక్కణ్నే భుజించలేను” అన్నాడు. నీ శిష్యులందరితో వచ్చినా ఇబ్బంది లేదంది పార్వతి. వ్యాసుడు శిష్యులతో గంగానదికి వెళ్లి స్నాన ఆచమనాదులు పూర్తి చేసుకొని ఆమె ఇంటికి వచ్చారు. పార్వతీదేవి వారికి స్వాగతం పలికి అందరికీ భోజనాలు పెట్టింది.

**4. కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్నే శపించాలనుకున్నాడు కదా! కోపం – మనిషి విచక్షణను నశింపచేస్తుంది అనే అంశం గురించి రాయండి.**

**జ.** మనుషులకు వారిలోపలే ఆరుగురు శత్రువులు ఉన్నారని చెప్తుంటారు. (కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం) వీటిలో క్రోధం ఒకటి. మనిషి విచక్షణా జ్ఞానాన్ని నశింపచేసి మూర్ఖుడిలా ప్రవర్తింప చేయడంలో కోపం

కీలక పాత్ర పోషిస్తుంది. కోపంతో చిరచిరలాడే వారిని బంధువులు, స్నేహితులు చివరకు కుటుంబ సభ్యులు కూడా ప్రేమించరు. కోపం వస్తే నేను మనిషిని కాదు అంటుంటారు. తెలిసి అన్నా తెలియక అన్నా ఇది మాత్రం నిజం. కోపంలో మానవత్వాన్ని కోల్పోయి దానవులుగా మారి కన్నబిడ్డల్ని కూడా చంపుతుంటారు. తనకోపమె తన శత్రువు అని కూడా అన్నారు. ఎప్పుడూ కోపంతో ఉండే మనుషులకు ఆరోగ్యం కూడా సరిగా ఉండదు. రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. తద్వారా గుండె జబ్బులు కూడా రావచ్చు. వ్యాసుడి లాంటి మహర్షులను కూడా కోపం లొంగదీసుకుందని ఈ పాఠంలో తెలుసుకున్నాం. కాబట్టి సామాన్య మానవులను కోపం ఎలా ఇబ్బంది పెడుతుందో చెప్పాల్సిన పనిలేదు. కోపాన్ని అదుపులో ఉంచుకుంటే మంచిది.

## 14. చిత్రగ్రీవం

**1. చిత్రగ్రీవంలో మీకు ఆశ్చర్యం కలిగించిన విషయాలు ఏవి ?**

**జ.** చిత్రగ్రీవం చిన్న పిల్లగా ఉన్నప్పుడు చీమను పొడిచి చంపింది. అది తినడానికి పనికిరానిదని తెలుసుకొని అవతలపడేసింది మళ్లీ జీవితంలో తినడానికి పనికిరాని వాటిని చంపలేదు. ఆహారానికి తప్ప మరో సందర్భంలో పక్షులు హింసచేయకపోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. పక్షులు తమ పిల్లల పెంపకంలో తీసుకునే జాగ్రత్తలు చదివి నేను ఆశ్చర్యపోయాను.

**2. మానవులను పావురాలకు మిత్రులూ సహచరులని రచయిత ఎందుకు అన్నాడు ?**

**జ.** పావురాలు తెలివైనవి, విశ్వాసాన్ని చూపేవి. వాటికి అద్భుతమైన దిశా పరిజ్ఞానం ఉంది. అంతఃప్రేరణాబలం ఉంది. సమాచారాన్ని అందించగలిగిన నైపుణ్యం ఉంది. అందుకే మానవుడు పావురాలను చేరదీశాడు. రాజులు రాణులు యువరాజులు యువరాణులు తమ మందిరాలలోను, పేదవారు తమ ఇళ్లూ పూరిళ్లనోనూ పూర్వకాలంనుంచి పావురాలను పెంచుతూనే ఉన్నారు. అందుకే మానవులను పావురాలకు మిత్రులూ సహచరులు అని రచయిత అన్నాడు.

**3. చిత్రగ్రీవం తండ్రి పక్షి గురించి రాయండి.**

**జ.** గిరికీల మొనగాడుగా పేరుపొందిన చిత్రగ్రీవం. తండ్రి ఒక జాతి పావురం. గుడ్లను సంరక్షించడంలో అప్రమత్తంగా వ్యవహరించి యజమానితో పోరాటానికి కూడా సిద్ధపడింది. గుడ్లను పొదగడంలో తన పాత్ర నిర్వహించి తల్లి పక్షితో సమానంగా బిడ్డ సంరక్షణలో పాలుపంచుకున్నది ఆహారాన్ని సేకరించి కంఠంలో మెత్తబరిచి బిడ్డకు తినిపించేది. మందగొడిగా ఉన్న చిత్ర గ్రీవాన్ని గమనించి ప్రేమతోకూడిన గద్దింపులతో తనకున్న వేగం, చురుకుదనం, సాహసం అనే లక్షణాలను తన సంతానానికి కూడా నేర్పించింది.

**4. చిత్ర గ్రీవాన్ని గురించి ఈమ సొంతమాటల్లో వర్ణించండి.**

**జ.** చిత్రగ్రీవం అందమైన పావురం. ధనగోపాల్ ముఖర్జీ ఇదే పేరుతో ఒక రచన చేశారు. చిత్రగ్రీవం అంటే విచిత్రమైన కంఠం కలిగినది అని అర్థం.

తల్లిదండ్రుల ప్రేమాభిమానాల మధ్య చిత్రగ్రీవం చక్కగా పెరిగింది. తల్లి నుంచి తెలివితేటలు, తండ్రి నుంచి వేగం, చురుకుతనం, సాహసం దీనికి అలవాటుపడ్డాయి. మూడో వారంలో చీమలను చంపగలిగిన ఈ పక్షిపిల్ల ఐదో వారానికి మూకుళ్లలో నీరు తాగడం నేర్చుకుంది. మొదట్లో అంత అందంగా లేకపోయినా తొందర్లోనే దీనికి అందమైన ఈకలెన్నో వచ్చి అందర్నీ ఆకర్షించింది. ఎగరడంలో మొదట్లో కాస్త వెనకబడి ఉన్నా చిత్రగ్రీవం తండ్రి సహకారంతో ఆ విద్యలో తొందర్లోనే ప్రావీణ్యాన్ని సంపాదించింది.

**5. శిశువుల పెంపకంలో పక్షులకు మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.**

**జ.** కడుపులో ఉన్న బిడ్డను కాపాడుకోవడానికి మానవులు ప్రయత్నం చేసినట్లే గుడ్డులో ఉన్న పిల్లను కంటికి రెప్పలా పక్షుల

జంటలు కాపాడుతాయి. చిన్న పిల్లల్ని మానవులు ఎలా అపురూపంగా చూసుకుంటారో పక్షులు కూడా అలానే చూసుకుంటాయి. పొదగడానికి ముందే గూడు కట్టి రాబోయే పిల్లలకోసం కష్టపడి మెత్తటి ఈకలు, గడ్డా మొదలైన వాటితో పక్క ఏర్పాటే చేస్తాయి. కొద్దిగా పెరగగానే ప్రేమతో నిమురుతాయి. ముక్కులతో ముద్దాడుతాయి. ఆహారాన్ని అదిచందంలోనూ శ్రద్ధ తీసుకుంటాయనడానికి ఉదాహరణ చిత్రగ్రీవం తల్లి దండ్రులు గింజలను గొంతులో నానబెట్టి ఆ తర్వాతే దీనికి పెట్టడం. మానవేతర ప్రాణాలకు కొన్ని విద్యలు సహజాతంగా వచ్చినా తల్లిదండ్రుల సహకారం కూడా ఉంటుంది. తండ్రి బలవంతంగా చిత్రగ్రీవానికి ఎగరడం నేర్పించడమే ఇందుకు నిదర్శనం. సామాజిక కట్టుబాట్ల భయం వల్లనో, నిస్సహాయత వల్లనో మానవులు తమ పిల్లల్ని కని వదిలేసిన సందర్భాలున్నాయి కాని మానవేతర ప్రాణులేవీ ఇలా చేసిన దాఖలాలు లేవు.

## 2. పాఠ్యాంశ రచయితల పరిచయాలు

1. **వెన్నెల :** వెన్నెల అనే పాఠ్యభాగ రచయిత ఎఱ్ఱన. ఈయన క్రీ.శ. 14వ శతాబ్దానికి చెందిన వాడు. మహాభారతాన్ని అనువదించిన కవిత్రయంలో మూడవ వ్యక్తి. భారతంలోని అరణ్యపర్వ శేషభాగాన్ని అనువదించాడు. దీనితోపాటు హరివంశనృసింహపురాణం, రామాయణం మొదలైన గ్రంథాలను రచించాడు. ఈయనకు "ప్రబంధ పరమేశ్వరుడు" అనే బిరుదు ఉంది. ఇతనికి 'శంభుదాసుడు' అనే పేరు కూడా ఉంది. ఇతని వర్ణనలు తరువాతి కవులకు మార్గదర్శకమయ్యాయి.
2. **ధన్యుడు :** 'ధన్యుడు' అనే పాఠ్యభాగ రచయిత పరవస్తు చిన్నయసూరి. ఈయన 1809–1862 మధ్య కాలంలో జీవించాడు. తెలుగు, సంస్కృతం, తమిళ భాషల్లో గొప్ప పండితుడు. వీరి రచనల్లో బాలవ్యాకరణం, అక్షరగుచ్ఛం, ఆంధ్ర కాదంబరి నీతిచంద్రిక మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. వారి రచనాశైలి పాఠకుడిని ఆకట్టుకునేలా ప్రాచీన కావ్య భాషల్లో ఉంటుంది. ఇతనికి 'సూరి' అనే బిరుదు ఉంది.
3. **మాతృభావన :** 'మాతృభావన అనే పాఠ్యభాగ రచయిత డా॥ గడియారం వెంకటశేషశాస్త్రి. వీరు 1901–1981 మధ్యకాలంలో జీవించారు. వీరి రచనల్లో శ్రీశివభారతం, మురారి, పుష్పబాణ విలాసము, రఘునాథీయము, మల్లికామారుతము మొదలగునవి ప్రసిద్ధి చెందాయి. వీరికి 'కవితావసంత, కవిసింహ, అవధాన పంచానన అనే బిరుదులు ఉన్నాయి.
4. **జానపదుని జాబు :** 'జానపదుని జాబు' అనే పాఠ్యభాగ రచయిత బోయి భీమన్న వీరు. 1911–2005 మధ్యకాలంలో జీవించారు. వీరి రచనల్లో పాలేరు, గుడిసెలు కాలిపోతున్నాయ్, ఉశారులు, జాపపదుని జాబు, రాగవైశాఖి, పిల్లీశతకం, ధర్మంకోసం పోరాటం మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. వీరికి కళాప్రపూర్ణ; పద్మశ్రీ అనే బిరుదులు ఉన్నాయి. గౌరవ డాక్టరేటు కూడా పొందారు.
6. **నేనెరిగిన బూర్గుల :** "నేనెరిగిన బూర్గుల' అనే పాఠ్యభాగ రచయిత పి.వి. నరసింహారావు. వీరు 1921–2004 మధ్యకాలంలో జీవించారు. ఈయన బహు భాషావేత్త. భారతదేశానికి ప్రధాన మంత్రిగా ఏడు సంవత్సరాలపాటు సేవను అందించిన తెలుగు తేజం. ఈయన వేయిపడగలను హిందిలో సహస్రఫణ్ అనే పేరుతో అనువదించారు. వీరి ఆత్మకథ 'ది ఇన్ సైడర్' అనే భాషల్లో అనువదించబడింది.
7. **నగర గీతం :** 'నగర గీతం' అనే పాఠ్యభాగ రచయిత అలిశెట్టి ప్రభాకర్. ఈయన 1954–1993 మధ్య కాలంలో జీవించారు. వీరు అనేక పత్రికల్లో వివిధ చిత్రాలను వేసేవారు. వీరి రచనల్లో ఎర్రపావురాలు. మంటల జెండాలు, చురకలు, రక్తలేఖ, ఎన్నికలు ఎండమావి మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. తన కవిత్వంలో పాఠకుల్లో ఆలోచనా దృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించాడు.

**8. యక్షుని అప్పు :** 'యక్షుని అప్పు' అనే పాఠ్యభాగ రచయిత విశ్వనాథ సత్యనారాయణ. వీరు 1895–1976 మధ్య కాలంలో జీవించారు. సంస్కృతాంధ్ర భాషల్లో పండితులు. వీరి రచనల్లో ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి, శ్రీమద్రామాయణ కల్పవృక్షం, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. వీరికి కవిసామ్రాట్ అనే బిరుదు ఉంది. వీరు రచించిన కల్పవృక్షానికి జ్ఞాన పీఠ పురస్కారం లభించింది.

**9. బసవేశ్వర పరిణయం :** 'బసవేశ్వర పరిణయం' అనే పాఠ్యభాగ రచయిత పాల్కురికి సోమనాథుడు. ఈయన 1160–1240 మధ్య కాలంలో జీవించారు. ద్విపద కావ్యరచనకు గౌరవాన్ని తెచ్చి పెట్టారు. వీరి రచనల్లో బసవ పురాణం, అనుభవసారం, బసవోదాహరణం, వృషాధిప శతకం, చతుర్వేదసారము మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. తెలుగులో మణిప్రవాళ శైలిని వాడిన తొలి కవి.

**10. మా ప్రయత్నం :**

**(అ) ఓల్గా :** ప్రముఖ రచయిత్రి. ఎన్నో పుస్తకాలకు సంపాదకత్వం నిర్వహించిన వీరు పలు పురస్కారాలను, అవార్డులను అందుకున్నారు. వీరి 'స్వేచ్ఛ' నవల ప్రసిద్ధి పొందింది.

**(ఆ) వసంత కన్నబిరాన్ :** వీరు మానవ హక్కులు, స్త్రీ సమానత్వం కోసం కృషి చేస్తున్నారు. నేషనల్స్ అలయెన్స్ ఆఫ్ ఉమెన్. ఇండియన్ నేషనల్ సోషల్ యాక్షన్ ఫోరంలో పనిచేస్తున్నారు.

**(ఇ) కల్పన కన్నబిరాన్ :** 'సెంటర్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్' సంచాలకులుగా పనిచేస్తున్నారు. జెండర్ స్టడీస్, క్రిమినల్ లాలో విస్తృత అధ్యయనం పరిశోధనలు చేశారు.

**11. మాణిక్య వీణ :** 'మాణిజ్య వీణ' అనే పాఠ్యభాగ రచయిత విద్వాన్ విశ్వం. ఈయన 1915–1987 మధ్య కాలంలో జీవించారు. ఈయన సాహితీవేత్తగా, రాజకీయ నాయకునిగా, పత్రికా సంపాదకునిగా పేరు పొందారు. సంస్కృతాంధ్ర భాషల్లో గొప్ప పండితుడు. వీరి రచనల్లో అవి – ఇవి, తెలుపు – నలుపు, మాణిక్యవీణ మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. వీరికి 'కళాప్రపూర్ణ' అనే బిరుదు ఉంది.

**12. గోరంత పాలు :** 'గోరంత దీపాలు' అనే పాఠ్యభాగ రచయిత పులికంట కృష్ణారెడ్డి. ఈయన 1931–2007 మధ్య కాలంలో జీవించారు. వీరు 150 కథలు రచించారు. వీటిలో 'గూడుకోసం గువ్వలు' వంటివి ప్రసిద్ధి చెందాయి. అంతేకాదు కుటుంబ సంక్షేమం, వాతావరణ కాలుష్యం, పొదుపు తదితర అంశాల మీద సుమారు వంద బుర్రకథలను రచించారు.

**13. భిక్ష :** 'భిక్ష' అనే పాఠ్యభాగ రచయిత శ్రీనాథుడు. ఈయన 1380–1470 మధ్య కాలంలో జీవించారు. పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారి, వారి రచనల్లో మరుత్తరాట్చరిత్ర, పండితారాధ్యచరిత్ర, శృంగారనైషథం, కాశీ ఖండం, భీమఖండం మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. శ్రీనాథుని చాటువులు కూడా బహుళ ప్రచారాన్ని పొందాయి. వీరికి 'కవిసార్వభౌముడు' అనే బిరుదు ఉంది. ఈయన సీస పద్య రచనల్లో కీర్తి పొందాడు.

**14. చిత్రగ్రీవం :** 'చిత్రగ్రీవం' అనే పాఠ్యభాగ రచయిత ధనగోపాల్‌ముఖర్జీ. ఈయన 1890–1936 మధ్య కాలంలో జీవించారు. బాలసాహిత్యంలో విశేష కృషి చేశారు. వీరి రచనల్లో 'చిత్రగ్రీవం' అనే గ్రంథం ప్రసిద్ధి చెందింది. దీనితోపాటు కరిది ఎలిఫెంట్, గోండ్ ది హంటర్ మొదలైనవి ప్రసిద్ధి చెందాయి.

## II. 3. నేపథ్యం

**1. వెన్నెల :** హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత ఋతువును, సాయం సమయాన్ని చంద్రోదయాన్ని కవి వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు, ఇంకా ఉష్ణతాపాన్ని పెంచితే అసురనాయకుడైన హిరణకశిపుడు సహింపడోయో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలిగిపోయాడు. తదనంతరం ప్రకృతిలో వచ్చిన మార్పులను రమణీయంగా వర్ణించిన రీతిని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశ్యం.

2. **ధన్యుడు :** మంచి మిత్రుల కలయిక మన జీవితాన్ని ఓ మలుపు తిప్పుతుంది. అందుకే ఎప్పుడూ సన్మిత్రులను పొందాలని పెద్దవాళ్ళు చెబుతుంటారు. మంచి మిత్రుల సాంగత్యం మనకు మేలు చేస్తుందని సజ్జన సాంగత్యం ఎప్పటికి మంచిదని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశ్యం.

3. **మాతృభావన :** మొదటి దండయాత్రలో కళ్యాణి దుర్గం జయించిన తరువాత అబ్బాజీ సోన్‌దేవుడు విజయోత్సాహంతో శివాజీ వద్దకు వస్తాడు. అప్పుడు సోన్‌దేవుడు శివాజీతో దేవా మీ ఆజ్ఞ ప్రకారం కళ్యాణిని జయించి దాని సర్ధారులను పట్టి బంధించి సర్వస్వాన్ని, రాణివాసాన్ని బందీలుగా తెచ్చాను. అని మనవి చేస్తాడు. ఇది విన్న శివాజీ పర స్త్రీలు తల్లులతో సమానం అని చెప్పి ఆమెకు అగౌరవం కల్గించినందుకు చింతిస్తూ ఇలా చేయడం తగదని హితవు పలికిన సందర్భంలోనిదీ పాఠ్యాంశ్యం.

4. **జానపదుని జాబు :** భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం అందువల్లనే భారతదేశం గ్రామాల్లో నివసిస్తోంది అంటారు. గ్రామంలోని ప్రతి ఇల్లు విద్యాగంధంతో గుబాళించి అభివృద్ధి చెందితేనే మన దేశం సుసంపన్నంగా సస్యశ్యామలంగా ఉంటుంది అని మహాత్మగాంధీ అన్నారు. ఐతే గ్రామాలు ఎలా ఉన్నాయి? వారి జీవితాలు ఎలా ఉంటాయి ? అనే విషయాలను వివరిస్తూ గ్రామాల్లోని దళితులు పేదల జీవితాలను చిత్రిస్తూ పల్లెటూరి లేఖలు అనే పేరుతో 1932లో జనవాణి పత్రికలోనూ 1933లో జనపదుని జాబులు అనే పేరుతో ప్రజామిత్రలోనూ బోయిభీమన్న ప్రచురించాడు. చదువుకొని బీదతనం వల్ల చదువు కొనసాగించలేక స్వగ్రామం పోయి పల్లెటూరి పనుల్లో మునిగిపోయిన జానపదుడు పట్నంలోని శ్రీమంతుడైన తన మిత్రునికి తన అవస్థలను గ్రామాల్లోని పరిస్థితులను లేఖల, రూపంలో రాస్తాడు. గ్రామ పరిస్థితులు గూర్చి తెలపడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

5. **శంత మధురిమ :** పద్యం రసానుభూతిని కల్గిస్తుంది. అందుకు కారణాలు రెండు ఒకటి భావం. రెండోది అలంకారం. ఈ అలంకారం శబ్ద అర్ధ సంబంధమైనవి. ఏదైనా కావచ్చు పద్యం ఛందస్సులో ఒదిగిపోయి లయాత్మకంగా గానయోగ్యంగా ఉంటుంది. ధారణకు అనువుగా ఉంటుంది. అందుకే మన ప్రాచీన కవులు స్తుతులు శాస్త్ర విషయాలు నైతిక విషయాన్ని పద్యాల్లో చొప్పించి అందించారు. పద్య రసానుభూతిని ఆస్వాదిస్తూ నైతిక విలువల్ని పెంపొందించడమే ఈ పాఠ్య భాగ నేపథ్యం.

6. **నేనెరిగిన బూర్గుల :** సమాజంలో కొద్దిమందే ప్రభావశక్తి సంపన్నులు ఉంటారు. వీరి సాంగత్యం పొందినా, వీరి గురించి రామకృష్ణారావు స్ఫూర్తి కలుగుతుంది. మంచి మార్గంలో నడవడానికి అవకాశం కలుగుతుంది. ఇలా స్ఫూర్తిదాయకులైన వారిలో బూర్గుల రామకృష్ణారావు ఒకరు ఆయన హైదరాబాదు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి రాజనీతిజ్ఞులుగా బహుభాషావేత్తగా పరిపాలనాధ్యక్షులుగా పేరెన్నికగన్నారు.

ఈయన మహోన్నత వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేలా పి.వి. నరసింహారావు వ్యాసం రాశాడు. మహోన్నత వ్యక్తిత్వాల నుండి స్ఫూర్తి పొందడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

7. **నగర గీతం :** ఆధునిక కాలంలో మనుషులంతా నగరాల్లో జీవితాలని కోరుకుంటున్నారు. మరోవైపు అవకాశాలు తగ్గడంతో బతుకు అరువుకోసం నగరాలకు వలసలు పెరిగిపోయాయి. నగరంలోని అనుకూలాలన్నింటిని వినియోగించు కోవాలనే కోరికతో మనుషులు నగరంలో ఉండడానికి తాపత్రయపడి పోతున్నారు. దీనితో అనేక నగరాలు అత్యధిక జనాభాతో కిక్కిరిసిపోతున్నాయి. చాలా సమస్యలు పెరిగిపోయి ప్రపంచీకరణ ప్రభావవంత నగరం శరవేగంగా తన రూపం మార్చుకుంటున్నది. సామాన్యుడికి అందనంత దూరంగా పోతుంది నగరం మధ్యతరగతికి అంతుచిక్కని ప్రాంతంగా మారిపోయింది. నగరంతో మనిషి యాంత్రిక స్థితిలోకి మారిపోతున్నాడు. తనకు తానే పరాయికరణకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో నగర జీవితంలోని యధార్థ దృశ్యాల్ని మన కళ్ళముందు నిలుపుతూ నగరపు మరో పార్శ్వాన్ని చూపుతూ వాస్తవాల్ని కఠినంగా నిర్వచించిన విధాన్ని తెలియ జెప్పడం ఈ పాఠం ఉద్దేశ్యం.

8. **యక్షుని అప్పు :** సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు ఉన్నాయి. వాటిలో 'నాటకం' ఒకటి. ఇది ఒక విశిష్టమైన ప్రక్రియ అందుకే "కావ్యేషు నాటకం రమ్యం" అని కీర్తించాడు. అందుకే నాటిక ప్రక్రియను పరిచయం చేస్తూ కాల్పనిక హాస్య నాటిక ద్వారా భాషా బిరుచిని పెంపొందించడమే ప్రస్తుత పాఠ్యభాగం ఉద్దేశం.

9. **బసవేశ్వర పరిణయం :** పరమశివుణ్ణి ఆరాధించే వాళ్ళంతా ఒకటే మతమని, కుల, మత, జాతి, వర్గ, వర్ణ భేదాలకతీతమైన సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహాత్ముడు బసవేశ్వరుడు. 'కాయికమే కైలాస' (శ్రమ జీవనమే శ్రేష్ఠ) మని చాటిన చైతన్యమూర్తి. ఇతడు కర్ణాటకలోని హింగుళేశ్వర భాగవాటి అనే అగ్రహారంలో మాదాంబ, మాదిరాజు దంపతులకు 1160లో జన్మించాడు. మాదాంబ సోదరుడు బలదేవుడు కల్యాణ కటక రాజు బిజ్జలుని వద్ద కోశాధికారి, తన కూతురు గంగాంబను బసవేశ్వరునికిచ్చి వివాహం జరిపించాడు. ఆ వివాహ విశేషాలే ఈ పాఠానికి నేపథ్యం.

10. **మా ప్రయత్నం :** ఒక పుస్తకం తాత్వికతను, అంతస్సారాన్ని, ఆశయాన్ని, శ్రమను తెలియజేసేదే ముందుమాట. ముందుమాట వల్ల పుస్తకాన్ని చదవాలనే ఆసక్తి పెరుగుతుంది. మంచి పుస్తకాన్ని ఎలా ఎంపిక చేసుకోవాలో తెలుస్తుంది. అలాంటి 'ముందుమాట'ను పరిచయం చేయడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

11. **మాణిక్యవీణ :** ఆంధ్రప్రభ వారపత్రికలో విద్వాన్‌విశ్వం "మాణిక్యవీణ" శీర్షికన వ్యాసాలు, కవితలు రచించారు. మాణిక్యవీణలో వీరు స్వీకరించని అంశం లేదని చెప్పవచ్చు. మానవజీవన ప్రస్థానంలో కళ, కవిత్వం పెనవేసుకున్నాయని, మనిషి నిరంతర జ్ఞానాన్వేషి అని ఈ కవిత తెల్పుతుంది. మాణిక్యవీణను మీటి, మానవీయ రాగాన్ని పలికించిన ఈ కవిత చారిత్రక ఘట్టాల్ని తరచి చూపి మనిషి శాశ్వతత్వాన్ని తెల్పుతుంది.

సాంకేతిక రంగంలోని అభివృద్ధిని మాత్రమే అభివృద్ధి అనుకుంటూ కళలను సాహిత్యాన్ని అనాదిగా సంక్రమించిన ఆస్తి అని తెలుపుతూ, విజ్ఞాన మార్గంలో ప్రయాణించి సంస్కృతిని గౌరవిస్తేనే మనిషి శాశ్వతుడవుతాడని తెల్పడమే ఈ పాఠం ఉద్దేశం.

12. **గోరంత దీపం :** సమాజంలో ఎంతోమంది అనాధబాలలను మనం చూస్తూ ఉంటాం. ఇటువంటి పిల్లలు కనీస అవసరాలైన తిండి, బట్ట, చదువు మొదలైన వాటికి నోచుకోకుండా ఉంటారు. అనాధబాలలను చేరదీసి వారి ఆకలి తీర్చి విద్యాబుద్ధులు చెప్పిస్తే వీరు కూడా మట్టిలో మాణిక్యాల్లాగా వెలుగొందుతారు. సమాజానికి సేవచేసే గొప్ప మనసున్న వ్యక్తులు, తమ ఆస్తి పాస్తులతో సంబంధం లేకుండా అనాధలను చేరదీసి చదివించే వారు కూడా ఎంతోమంది ఉన్నారు. అటువంటి ఒక వ్యక్తి చేసిన పనే ఈ కథ. రైలు ప్రయాణంలో తటస్థపడిన ఓ బాలుణ్ణి చేరదీసి విద్యాబుద్ధులు చెప్పిస్తే, ఎదిగిన ఆ వ్యక్తి చూపే కృతజ్ఞతాభావం, వాళ్ళ మధ్య ఉండే మానవ సంబంధాలను తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

13. **భిక్ష :** వేద విభజన చేసి, పంచమ వేదంగా పేరున్న మహాభారతాన్ని రచించి, అష్టాదశ (18) పురాణాలను రచించిన బ్రహ్మజ్ఞాని వేదవ్యాసుడు. పరమ పవిత్రము, పరమేశ్వరునికి ప్రీతిపాత్రం. ఆయన కాశీలో వేదవ్యాసుడు తన పదివేల మంది శిష్యులతో కొంతకాలం నివసించాడు. బ్రహ్మ ముహూర్తంలోనే నిద్రలేచి, ప్రాతర్మాధ్యాహ్నిక విధులను పూర్తిగావించి, శిష్యులతో కూడా కాశీనగరంలో భిక్షాటనం చేసేవాడు. శిష్యులు, తాను వేర్వేరుగా తెచ్చిన భిక్షలో సగం అతిధి అభ్యాగతులకు సమర్పించి, మిగిలినది భుజించేవారు. ఒకరోజు కాశీ విశ్వనాధుడికి వ్యాసుని పరిక్షించాలన్న సంకల్పం కలిగింది. ఆ సందర్భంగా జరిగిన సంఘటనే ఈ పాఠ్యాంశం.

14. **చిత్రగ్రీవం :** మనదేశంలో వృక్షసంపద, పక్షిసంపద అపారం. ఐతే వీటిని గురించి తెలియజేసే మంచి పుస్తకాలు అరుదుగా ఉన్నాయి. పూర్వకాలంలో సమాచారాన్ని చేరవేయడానికి పావురాలను ఉపయోగించేవారు. పావురాల పుట్టుక, వాటి జీవన వివరాలకు సంబంధించిన కథనాలతో కూడిన పుస్తకం చిత్ర గ్రీవం. కలకత్తాలో ఓ పెంపుడు పావురం, దాన్ని పెంచే ఓ బాలుడూ, వాళ్ళ కథను మనసుకు హత్తుకుపోయేలా చెప్పిన పుస్తకం చిత్రగ్రీవం. చిత్రగ్రీవం పిల్లల కోసం రాసిన పుస్తకమే ఐనా దీనికి ప్రకృతి పరిశీలకులను కూడా అలరించే శక్తి ఉంది. పావురాల జీవనానికి సంబంధించిన అతి సూక్ష్మ వివరాలు తెలియచెప్పడమే ఈ పాఠం ఉద్దేశ్యం.

# 4. ప్రక్రియలు

1. **కథానిక :** ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కథానిక ఒకటి. ధన్యుడు పాఠ్యభాగం కథానిక ప్రక్రియకు చెందినది. నేడు కథ, కథానిక అనే పదాలను పర్యాయ పదాలుగా వాడుతున్నాం. ఇది ఒక వచన సాహిత్య ప్రక్రియ. వ్యక్తి జీవితంలోని ఒక ముఖ్య సన్నివేశాన్ని గాని, సంఘటనల మధ్య సంబంధాన్ని, కళాత్మకంగా చిత్రిస్తుంది. క్లుప్తత దాని ప్రధాన లక్షణం. పాత్రలు, నేపథ్యము, కథనము, జీవిక వాస్తవిక చిత్రం కథానిక ప్రక్రియలోని ముఖ్య బాణీలు.
2. **లేఖా రచన :** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో 'లేఖారచన' ప్రక్రియ ముఖ్యమైనది. జానపదుని జాబు లేఖారచన ప్రక్రియకు చెందినది. ఒక్కొక్కరు లేఖలను రాయడంలో తమ ప్రతిభను కనబరుస్తారు. తాము రాస్తున్న విషయాలను పూస గుచ్చినట్లు వివరిస్తారు. రచయిత తన లేఖల్లో మనసులోని భావాలను, అనుభూతులను, అందాలను, విషాదాలను వివరిస్తూ ఆత్మీయులతో పంచుకుంటూ సుదీర్ఘంగా లేఖలు రాస్తారు. ప్రసిద్ధ రచయితలు, కవులు, కళాకారులు రాసిన ఉత్తరాలు కేవలం వైయుక్తికంగా ఉండవు. ఈ లేఖల్లో సమకాలిన అంశాలు కూడా ప్రతిఫలిస్తాయి.
3. **శతకం :** ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియలలో 'శతకం' ఒకటి. శతక మధురిమ శతక ప్రక్రియకు చెందినది. ఇందులో వంద పద్యాలు ఉంటాయి. కొన్నింటిలో వందకు పైగా పద్యాలు ఉంటాయి. శతకాల్లో మకుటం ప్రధానంగా ఉంటుంది. కొన్ని శతకాల్లో మకుటం లేకుండా పద్యాలు ఉంటాయి. ఏ పద్యానికా పద్యమే స్వతంత్ర భావాన్ని కలిగి ఉంటుంది. నీతి, ధర్మం, సత్యం, భక్తి, వైరాగ్యం మొదలైన విషయాలను బోధిస్తాయి. సుమతీ శతకం, వేమన శతకం మొదలైనవి శతక గ్రంథాలుగా పేర్కొనవచ్చు.
4. **అభినందన వ్యాసం :** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో అభినందన వ్యాసం ఒకటి. నేనెరిగిన బూర్గుల పాఠ్యభాగం అభినందన వ్యాసం ప్రక్రియకు చెందినది. సాధారణంగా వ్యాసం వచన రూపంలో ఉంటుంది. చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, విద్య, వైద్య, కళ మొదలైన రంగాలకు సంబంధించిన విషయాలు వ్యాసంలో చర్చించబడతాయి. గొప్పవారి జీవితాన్ని, వారి మహోన్నత వ్యక్తిత్వాన్ని విశ్లేషిస్తూ, ప్రశంసిస్తూ వ్రాసిన వ్యాసాన్ని 'అభినందన వ్యాసం' అని అంటారు. ఈ వ్యాసంలో సమకాలిన రాజకీయ, సాంస్కృతిక, చారిత్రక అంశాలు కూడా తెలుస్తాయి. ఈ వ్యాసం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది.
5. **మినీ కవిత :** నగర గీతం పాటం "మినీ కవిత" ప్రక్రియకు చెందింది. ఏదైనా ఒక అంశాన్ని కొసమెరుపుతోనో, వ్యంగ్యంతోనో, చురకతోనో, తక్కువ పంక్తుల్లో చెప్పడమే మినీ కవిత. 'అలిశెట్టి ప్రభాకర్ కవిత' అనే గ్రంథంలోని 'సిటిలైఫ్' మినీ కవితలలో కొన్నింటిని 'నగరగీతం'గా కూర్చడమైంది.
6. **నాటిక :** యక్షుడి అప్పు నాటిక ప్రక్రియకు చెందింది. 'నాటకం' అనేది కవిత్వం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం అనే లలిత కళల సమాహారం. ప్రసిద్ధమైన కథను తీసుకొని రాసిన నాటకాన్ని 'ప్రఖ్యాతం' అనీ, కథను కల్పించి కాని లేదా ఊహించి కాని రాసే నాటకాన్ని 'ఉత్పాద్యం' అనీ, ప్రఖ్యాతం, ఉత్పాద్యం కలిసి ఉండే నాటకాన్ని మిశ్రమం అని పిలుస్తారు. నాటకం దృశ్య శ్రవ్య కావ్యం. నేడు నాటకం, నాటిక అనే వాటిని సమానార్థకాలుగా వాడుతున్నాం. కాని నాటకం నిడివి కలది. నాటిక చిన్నది.
7. **ద్విపద :** ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియలో 'ద్విపద' అనేది ఒకటి. బసవేశ్వర పరిణయం ద్విపద ప్రక్రియకు చెందినది. ఇది రెండు పాదాలతో నడుస్తుంది. ఇందులో యతి, ప్రాసలుంటాయి. ప్రాసనియమం లేని 'ద్విపదను మంజరీ ద్విపద' అని అంటారు.
8. **పీఠిక :** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో పీఠిక ఒకటి. మా ప్రయత్నం పాఠ్యభాగం పీఠిక ప్రక్రియకు చెందినది. ఒక గ్రంథాన్ని గాని, గ్రంథ నేపథ్యాన్ని గురించి గాని పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయిత గాని, వేరే రచయిత,

విమర్శకుడు గాని రాసే పరిశీలనాత్మక పరిచయ వాక్యాలను పీఠిక అని అంటారు. దీనికే ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలైన పేర్లెన్నో ఉన్నాయి.

9. **వచన కవిత :** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో 'వచన కవిత' అనే ప్రక్రియ ముఖ్యమైనది. మాణిక్యవీణ పాఠ్యభాగం వచన కవిత ప్రక్రియకు చెందినది. ఇది పద్య, గేయాల్లో ఉండే ఛందస్సు. మాత్రాగణాలతో సంబంధం లేకుండా వ్యావహారిక భాషలో రాసే కవితను వచన కవితగా పేర్కొనవచ్చు. చిన్న చిన్న పదాలు, వాక్యాలతో ధ్వని గర్భితంగా ఉండే కవితే వచన కవిత.

10. **ప్రబంధం :** ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో ప్రబంధం ఒకటి. భిక్ష ప్రబంధ ప్రక్రియకు చెందినది. పురాణ, ఇతిహాసాల నుండి ఒక చిన్న కథను తీసుకొని, దానిని అనేకములైన వర్ణనలతోను, కల్పనలతోను, పెంచి పెద్ద చేసి వర్ణించే గ్రంథాన్ని 'ప్రబంధం' అని అంటారు. ఇందులో వర్ణనలకు ప్రాధాన్యం ఉంటుంది. శృంగార రసానికి ప్రాధాన్యం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇతర రసాలు కూడా ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. మను చరిత్ర, వసు చరిత్ర మొదలైన వాటిని ప్రబంధాలుగా పేర్కొనవచ్చు.

**పేపర్ - 1 : పార్ట్ - బి** **15 మార్కులు**

**III. భాషాంశములు :**

**1. మొదటి ప్రశ్న అర్థమునకు సంబంధించినది ____________ 1 మార్కు**

**1)** ఉదా : బుధులతో కలిసి ఉండటం వల్ల జ్ఞానం పెరుగుతుంది. (అర్థము గుర్తించండి)

అ) పండితుడు ఆ) పామరుడు ఇ) సోమరివాడు ఈ) తెలివిలేనివాడు ( అ )

**2)** మేఘం దివినుండి భువికి రాల్చిన చినుకు పూలే ఈ వర్షం (అర్థంలో)

అ) నరకము ఆ) స్వర్గము ఇ) పాపము ఈ) పుణ్యము ( ఆ )

**3)** ఆశయం మంచి మాటలనే మాట్లాడాలి.

అ) అప్పుడు ఆ) ఇప్పుడు ఇ) ఎల్లప్పుడు ఈ) ఎప్పుడు ( ఈ )

**4)** మా ఉపాధ్యాయుల వారి సౌజన్యము ప్రశంసనీయం

అ) దుర్మార్గము ఆ) పవిత్రము ఇ) సంపారము ఈ) మంచితనము ( ఈ )

**(పై విధముగా ప్రశ్న ఇవ్వబడును. అర్థములు క్రింద ఇవ్వబడినవి వాటికి జవాబు గుర్తించాలి)**

**5)** రోదసీలోకి దూసుకెళ్లిన మరో ఉపగ్రహం.

అ) అంతరిక్షం ఆ) ప్రపంచం ఇ) ఆహ్లాదం ఈ) సంతోషం ( అ )

**6)** విద్యార్థులంతా పరీక్షలకు ఆయత్తమవుతున్నారు. (అర్థము వ్రాయుము)

**జ.** సిద్ధమగుట

**7)** రుగ్మత ఉన్న ఈ సమాజానికి మానవ మానవీయ విలువలతో చికిత్స అవసరం (అర్థము వ్రాయుము)

**జ.** జబ్బు

**8)** కళవళపడట మెందుకు? జవాబు చెప్పుము. (అర్థము వ్రాయుము)

**జ.** తొట్రుబాటు

**9)** సంజవెలుగులో తటాకంలోని నీరు కొత్త అందాన్ని సంతరించుకుంది. (అర్థము వ్రాయుము)

**జ.** సంధ్యాసమయము

**10)** రాజు ప్రకృతి అందాలను తదేకంగా చూస్తున్నాడు. (అర్థము వ్రాయుము)

**జ.** అదేపనిగా

**11)** రాణి ముఖమునిండా పసుపు పులుము కుంది. (అర్థము వ్రాయుము)

**జ.** రుద్దుకొను

**12)** రవి పాఠాన్ని చక్కగా ఆకళింపు చేసకున్నాడు. (అర్థము వ్రాయుము)

**జ.** అవగాహన

**13)** రవి పుస్తకాలతో కాలక్షేపం చేస్తున్నాడు. (అర్థము వ్రాయుము)

**జ.** కాలము గడుపుట

అంకురించు = మొలకెత్తు

అంగలార్చు = దుఃఖించు

అంబోధి = సముద్రము

| | | |
|---|---|---|
| అనృతం | = | అసత్యం |
| అభిఝురించు | = | చిలకరించు |
| అర్థం | = | ధనం |
| అహరహం | = | ప్రతిదినం |
| ఈప్సితం | = | కోరిక |
| ఆప్యాయత | = | ఆదరణ |
| ఇనుడు | = | సూర్యుడు |
| ఉపద్రవం | = | ఆపద |
| ఎల్లి | = | రేపు |
| ఓష్ఠం | = | పెదవి |
| కఠారం | = | కత్తి |
| కబళం | = | ముద్ద |
| కరవటంబు | = | గిన్నె. భరిణె |
| కుందాడు | = | బాధపెట్టినట్లు మాట్లాడు |
| చట్టువం | = | గరిటె |
| చమత్కారం | = | నేర్పు |
| ఛాత్రులు | = | శిష్యులు |
| జేవురు | = | ఎఱ్రనిది |
| జోటి | = | దుప్పటి |
| ఝురి | = | ప్రవాహం |
| తమం | = | చీకటి |
| తార | = | నక్షత్రము |
| తిమిరం | = | చీకటి |
| తోయధి | = | సముద్రం |
| దీధితి | = | కిరణం |
| ద్వారికవాటం | = | తలుపు |
| నగారా | = | ఢంకా |
| నిదాఘం | = | ఎండాకాలం |
| నిశ | = | రాత్రి |
| నుతి | = | పొగడ్త |
| నొసలు | = | నుదురు |
| పరివ్రాజకుడు | = | సన్యాసి |
| పేర్మి | = | ప్రేమ |
| ప్రక్షాళితంబు | = | కడిగినది |

| | | |
|---|---|---|
| బంతి | = | వరుస |
| మీనలము | = | కళ్ళుమూయుట |
| మోడు | = | ఆకురాలిన వృక్షం |
| రజని | = | రాత్రి |
| రవళి | = | చప్పుడు |
| రేగి | = | విజృంభించి |
| లోచనం | = | కన్ను |
| వక్త్రం | = | నోరు |
| వాటిక | = | వీధి |
| విప్రులు | = | బ్రాహ్మణులు |
| నెరపు | = | భయం |
| వ్యోమం | = | ఆకాశం |
| షండం | = | సమూహం |
| సంత్రాసం | = | మిక్కిలిభయం |
| సరిత్తు | = | నది |
| వెల్లి | = | ప్రవాహం |
| సూడిగములు | = | గాజులు |
| సాతి | = | వస్త్రం |
| సద్దు | = | శబ్దం |
| మేళి | = | సిగ |
| సత్త్వం | = | బలము |
| సౌదామిని | = | మెరుపు |
| సౌరభం | = | సువాసన |
| సేసలు | = | అక్షింతలు |
| స్నిగ్ధం | = | స్నేహముగలది |
| హితైషులు | = | మేలుకోరువారు |
| ఖేదం | = | దుఃఖం |
| కుసుమ స్తంభం | = | పూలగుత్తి |

(**Note : Text Book** లో 207, 208, 209 పేజీలోని పదవి జ్ఞానములోని అర్థాలు ఇవ్వబడినవి. పరిశీలించండి)

**III. 2.** రెండవ ప్రశ్న – నానార్థమునకు సంబంధించినది ____________ **1 మార్కు**

**1)** ఉదా : <u>అదృష్టము</u> వలన <u>సంపద</u> కలుగను.

అ) భాగం ఆ) భాగ్యం ఇ) భావం ఈ) బలం ( ఆ )

**2)** పేద వాడు <u>ధనవంతులను</u> ధనమిమ్మని <u>వేడేవాడు</u>.

అ) అర్థి ఆ) పేద ఇ) సాద ఈ) మేడ ( అ )

**3)** నా <u>తండ్రి</u> <u>ఉపాధ్యాయు</u> ల వద్దకు నన్ను తీసుకొని పోయిరి.

అ) శిష్యుడు ఆ) సేవకుడు ఇ) గురువు ఈ) పరువు ( ఇ )

**(పై విధముగా ప్రశ్న ఇవ్వబడును. నానార్థములు క్రింద ఇవ్వబడినవి వాటికి జవాబు గుర్తించాలి)**

**మరి కొన్ని నానార్థములు :**

| | | |
|---|---|---|
| అనృతం | = | అసత్యం, సేద్యం, వాణిజ్యం |
| కదురు | = | సన్నని కమ్మ, కందె |
| కళ | = | చదువు, శిల్పం, చంద్రనిలో పదహారవవంతు |
| కుండలి | = | పాము, నెమలి |
| గడ | = | స్తంభం, సమూహం, వెదురుకర్ర |
| గుణం | = | స్వభావం, వింటినారి |
| గుడి | = | దేవాలయము, గుణింతములో గుడి, డేరా |
| గ్రహణం | = | బుద్ధి, నేత్రము, ఆవరించుట |
| ఝూర్ణిల్లు | = | మ్రోగు, తిరగబడు (103 T.P. పేజీ) |
| వెల్లి | = | ప్రవాహం, పరంపర |
| వాసం | = | ఇల్లు, వస్త్రం |
| వనం | = | తోట, అడవి, జలం |
| లెస్స | = | శ్రేష్ఠం, యుక్తం |
| ముద్ర | = | గుర్తు, అచ్చువేయడం |
| మిత్రుడు | = | స్నేహితుడు, సూర్యుడు |
| ఫలం | = | పండు, ప్రయోజనం, సుఖం |
| తుచ్ఛం | = | దుఃఖం, శూన్యం |
| నిట్టవొడుచు | = | ఉప్పొంగు, రోమాంచితమగు |
| ఘోష | = | ఉరుము, ఆవులమంద, కంచు |
| ముకురము | = | అద్దము, రేగుచెట్టు, వేపచెట్లు |
| అంబరము | = | ఆకాశము, వస్త్రము, శూన్యము |
| మోక్షం | = | కైవల్యం, నిర్యాణం |
| వాచస్పతి | = | బ్రహ్మ, బృహస్పతి |
| కాలం | = | సమయం, నలుపు, ఛాయ |
| కరం | = | చేయి, తొండము, కిరణము |
| వాసం | = | ఇల్లు, వస్త్రం |
| కంకణం | = | తోరం, నీటి బిందువు, స్త్రీలు ధరించే ఆభరణం |

**III.3. మూడవ ప్రశ్న – వ్యుత్పత్త్యర్థము.** ____________ **1 మార్కు**

**1)** అందకారము అనెడి అజ్ఞానమును తొలగించువాడు (వ్యుత్పత్త్యర్థము వ్రాయుము)

అ) గురువు ఆ) శిష్యుడు ఇ) ఉత్తముడు ఈ) ప్రథముడు ( అ )

**2)** మరణం పొందింపనది (వ్యుత్పత్యర్థము)

అ) బాధ ఆ) రాధ ఇ) సుధ ఈ) సౌధ ( ఇ )

**3)** తపము చేయువాడు (వ్యుత్పత్యర్థము)

అ) తామసి ఆ) తాసను ఇ) తపనుడు ఈ) తాపసుడు ( ఈ )

**మరి కొన్ని ముఖ్యమైన వ్యుత్పత్యర్థములు.**

**1)** స్వభావం చేత ఐశ్వర్యము కలవాడు ______ ఈశ్వరుడు

**2)** చిత్రమైన వర్ణములతో కూడినది ______ చిత్రగ్రీవుడు

**3)** దేహమును ధరించినవాడు ______ దేహుడు

**4)** పున్నామ నరకము నుండి రక్షించువాడు ______ పుత్రుడు

**5)** హిమవంతుడను పర్వత రాజు పుత్రిక ______ పార్వతి

**6)** పతిని సేవించుట యే వ్రతముగా గలది ______ పతివ్రత

**7)** గృహమును ధరించునది ______ పురంధ్రి (ఇల్లాలు)

**8)** భవుని భార్య ______ భవాని

**9)** సర్వ భూతములకు మిత్రుడు ______ సూర్యుడు

**10)** మనిషిని పాపములనుండి విముక్తి చేయునది ______ మోక్షము

**11)** వనము (నీరు) నందు పుట్టినది ______ వనజము (పద్మము)

**12)** ప్రపంచానికి నాధుడు ______ విశ్వనాధుడు

**13)** లక్ష్మీదేవికి భర్త ______ శ్రియఃపతి (విష్ణువు)

**14)** సాధువుల హృదయమున వసించువాడు ______ శివుడు

**15)** సర్వము న్యాసం చేసినవాడు ______ సన్యాసి

**16)** మూడు కన్నులు గలవాడు ______ ముక్కంటి

**17)** చేపల వంటి కన్నులు గల స్త్రీ ______ మచ్చకంటి

**18)** భూమి నుండి పుట్టినది ______ భూరుహము (చెట్టు)

**19)** పాంచభౌతిక శరీరం కలవాడు ______ పంచజనుడు

**20)** పరాశరుని కుమారుడు ______ పారాశర్యుడు (వ్యాసుడు)

**21)** విలోంఛపక్రములు ______ పొలాల్లో కంకులను, రాళ్ళ దగ్గర వడ్ల గింజలను ఏరుకునే వారు

**22)** చిగురుటాకువంటి శరీరముల స్త్రీ ______ చిగురుబోడి

**23)** నాలుగుదారులు కలిసేచోటు ______ కూడలి

**24)** గొడవలు పెట్టుకునే స్త్రీ ______ కలహకంఠి

**25)** చంద్రబిబమువంటి ముఖు కలది ______ చంద్రముఖి

**26)** తిథి,వారి నక్షత్రములు లేకుండా ఇంటికి వచ్చేవారు ______ అతిథి

**27)** ఉనికి కోల్పోయినవారు (లేదా) సర్వము కోల్పోయిన వారు ______ అస్తధ్వస్తులు

**28)** ఇల్లిల్లు తిరిగి అన్నం సేకరించడం ______ మాధుకర బిక్ష

**29)** వృత్తాంతము (విషయము) తెలుసుకోపోయి చెప్పేది ______ వార్తాహరి

**30)** బ్రహ్మ మానవస పుత్రుడు ______ పులస్త్య బ్రహ్మ

**III.4. 4వ ప్రశ్న - సమాసమునకు ఉదాహరణ**

**8వ ప్రశ్న - సమాసపదం గుర్తించడం** **1+ 1 = 2 మార్కులు**

**1)** ఉదా : షష్ఠీ తత్పురుష సమాసమునకు ఉదాహరణ.

అ) జలావల్లి ఆ) శివపూజ ఇ) హితబుద్ధి ఈ) సత్యం ( ఆ )

**2)** ద్వంద్వ సమాసానికి ఉదాహరణ

అ) భక్తి గౌరవాలు ఆ) యమధర్మరాజు ఇ) బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ఈ) కాంతామణి ( అ )

**3)** చంపకవతి పట్టణము ఏ సమాసము

అ) బహువ్రీహి ఆ) సంభావన పూర్వపదము

ఇ) విశేషణ ఉత్తర పదము ఈ) విశేషణ పూర్వ పదము ( ఆ )

**4)** "దుశ్చరిత్ర" ఏ సమాసము

అ) విశేషణ ఉభయ పద కర్మధారయం ఆ) ఉపమాన పూర్వపదకర్మధారయం

ఇ) విశేషణ ఉత్తర పద కర్మధారయం ఈ) విశేషణ పూర్వపద కర్మధారయం ( ఈ )

**(4వ ప్రశ్నను ఏ విధముగానైన పైన వివరించినట్లుగా అడగవచ్చు)**

**4వ ప్రశ్నకు సంబంధించిన ఉదాహరణలు (పాఠ్య పుస్తకములో వచ్చిన సమాసములు ఇవ్వబడినవి)**

ద్వితీయా తత్పురుష సమాసము = వార్తాహరుడు

వార్తలను మోసుకొని పోవువాడు ____ (ద్వితీయా విభక్తి)

తృతీయ తత్పురుషము = అర్థహీనులు, విద్యాధికులు

చతుర్థీ తత్పురుష = సేవావృత్తి (సేవ కొరకు వృత్తి)

షష్ఠీ తత్పురుష సమాసము = వితంతు వివాహము, మానవ చరిత్ర

ద్వంద్వ సమాసము ____ స్త్రీ పురుషులు

ద్విగు సమాసము = ముప్ఫై సంవత్సరాలు, నాలుగు గీతలు

సంభావన పూర్వపద కర్మధారయ సమాసము = గంగానది, భారతదేశం, చంపకవతి పట్టణము

నఞ్ తత్పురుష సమాసము = అసాధారణం.

విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము ____ ప్రముఖ దినం, మహాభాగ్యము

విశేషణ ఉత్తర పదకర్మధారయ సమాసము = మామిడిగున్న

ఉపమాన ఉత్తరపద కర్మాధారయ సమాసం = పదాబ్జములు

ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం = కలువ కన్నులు

బహువ్రీహి సమాసము ____ ముచ్చెకంటి, ముక్కంటి

**8వ ప్రశ్న యందు సమాసపదమును కూర్చుము (లేదా) గుర్తించుము? విగ్రహవాక్యము ప్రశ్నగా యుండును. సమాసము వ్రాయవలెను.**

**1)** ఉదా : సంపూర్ణమైన విశ్వాసము (సమాస పదము గుర్తించుము)

అ) విశ్వాసం సంపూర్ణము ఆ) సంపూర్ణము కాని విశ్వాసము

ఇ) సంపూర్ణ విశ్వాసము ఈ) విశ్వాసమే సంపూర్ణము ( ఇ )

**2)** సాధ్యంకానిది (సమాస పదము గుర్తించుము)

అ) అసాధ్యము ఆ) సాధ్యాసాధ్యములు ఇ) సాధ్యమే ఈ) సాధ్యముకానేకాదు ( అ )

**పై విధముగా ప్రశ్న ఇవ్వబడును. కొన్ని ఉదాహరణలు క్రింద ఇవ్వబడినవి.**

| | | |
|---|---|---|
| చంపకవతి అను పేరుగల పట్టణము | = | చంపకవతి పట్టణము |
| గొప్పదైన భాగ్యము | = | మహాభాగ్యము |
| సేవకొరకు వృత్తి | = | సేవావృత్తి |
| అబ్జముల వంటి పదములు | = | పదాబ్జములు |
| కలువల వంటి కన్నులు | = | కలువకన్నులు |
| గున్నదైన మామిడి | = | గున్నమామిడి |
| మృదువు, మధురములు | = | మృదుమధురములు |
| వితంతువు యొక్క వివాహము | = | వితంతువివాహము |
| విద్యచేత అధికులు | = | విద్యాధికులు |
| స్త్రీలు, పురుషులు | = | స్త్రీ పురుషులు |
| దినము, దినము | = | ప్రతిదినము |
| శక్తి ఎంతో అంత | = | యథాశక్తి |
| బాలుడి నుండి గోపాలుని వరకు | = | ఆబాలగోపాలము |
| అను వర్షము | = | వర్షమునునుసరించి |
| కూలమును అనుసరించి | = | అనుకూలము |
| మూలమును అనుసరించి | = | యధామూలం |
| మాసం, మాసం | = | ప్రతిమాసం |
| మానవుల యొక్క చరిత్ర | = | మానవచరిత్ర |
| సాధారణంకానిది | = | అసాధారణం |
| ప్రముఖమైన దినం | = | ప్రముఖ దినము |
| నాలుగైన గీతలు | = | నాలుగుగీతలు |

**III.5. 5వ ప్రశ్న – సంధిని విడదీయుట**

**6వ ప్రశ్న – సంధి పేరు గుర్తించుట**

## సంస్కృత సంధులు

**1. సవర్ణదీర్ఘ సంధి :** అ, ఇ, ఉ, ఋ, లకు సవర్ణములైన అచ్చులు పరంబగునపుడు వాటికి దీర్ఘము ఏకాదేశంబగు

**1)** పుణ్యాంగనము = పుణ్య + అంగనము

| | | |
|---|---|---|
| **2)** మునీశ్వర | = | ముని + ఈశ్వర |
| **3)** సహస్రాబ్దం | = | సహస్ర + అబ్దం |
| **4)** పురాతనాపాదిత | = | పురాతన + ఆపాదిత |
| **5)** పుణ్యా వాసం | = | పుణ్య + ఆవాసం |
| **6)** స్నిగ్ధాంబుధ | = | స్నిగ్ధ + అంబుధ |

**2. వృద్ధిసంధి :** అ కారమునకు ఏ ఐ లు పరమగునపుడు ఐ కారము ఓ ఔ లు పరమగునపుడు ఔ కారము ఆదేశమగును.

| | | |
|---|---|---|
| **1)** గుణౌద్ధత్యం | = | గుణ + ఔద్ధత్యం |
| **2)** రసైక స్థితి | = | రస + ఏకస్థితి |

**3. గుణ సంధి :** అ కారమునకు ఇ ఉ ఋ లు పరమగునపుడు వాటికి క్రమముగా ఏ ఓ అర్ లు ఏకాదేశమగును.

| | | |
|---|---|---|
| **1)** మహోపకారము | = | మహా + ఉపకారము |
| **2)** జీవనోపాధి | = | జీవన + ఉపాధి |
| **3)** వేదోక్తము | = | వేద + ఉక్తము |
| **4)** మదోన్మాదము | = | మద + ఉన్మాదము |
| **5)** సరభసోత్సాహము | = | సరభస + ఉత్సాహము |

**4. యణాదేశ సంధి :** ఇ. ఇ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమగునపుడు వాటికి క్రమముగా వ, వ, ర లు ఆదేశమగును.

| | | |
|---|---|---|
| **1)** అత్యంత | = | అతి + అంత |
| **2)** అభ్యుదయం | = | అభి + ఉదయం |
| **3)** అన్వస్త్రము | = | అను + వస్త్రము |

**5. అనునాసిక సంధి :** వర్గ ప్రథమాక్షరాలకు న, గాని మ, గాని పరమైనపుడు అనునాసికములు ఆదేశముగా వస్తాయి.

| | | |
|---|---|---|
| **1)** తన్మయము | = | తత్ + మయము |
| **2)** వాఙ్మయము | = | వాక్ + మయము |
| **3)** రాణ్మణి | = | రాట్ + మణి |
| **4)** సన్నుతి | = | సత్ + నుతి |
| **5)** రాణ్మహేంద్రవరం | = | రాట్ + మహేంద్రవరం |
| **6)** జగన్నాథుడు | = | జగత్ + నాథుడు |
| **7)** మరున్నందనుడు | = | మరుత్ + నందనుడు |

**6. శ్చుత్వసంధి :** 'స' కార 'త' వర్గములకు 'శ' కార 'చ' వర్గాలు పరమైతే 'శ' కార 'చ' వర్గాలే వస్తాయి.

| | | |
|---|---|---|
| **1)** నిశ్చింత | = | నిస్ + చింత |
| **2)** సచ్ఛాత్రుడు | = | సత్ + ఛాత్రుడు |
| **3)** శరచ్చంద్రికలు | = | శరత్ + చంద్రికలు |
| **4)** జగజ్జనని | = | జగత్ + జనని |
| **5)** శారిఙ్జయః | = | శార్ఙ్గిన్ + జయః |
| **6)** సచ్చరిత్రము | = | సత్ + చరిత్రము |

**7)** సజ్జనుడు = సత్ + జనుడు

**7. విసర్గ సంధి :**

**1)** అకారాంత పదాల విసర్గకు వర్గ ప్రథమ ద్వితీయాక్షరాలు (క, చ, ట, త, ప, ఖ, ఛ, ఠ, థ, ఫ) శ, ష, స లు గాక మిగతా అక్షరాలు పరమైపనుడు విసర్గలోపించి 'అ' కారం 'ఒ' కారంగా మారుతుంది.

**2)** విసర్గకు శ, ష, స లు పరమైనప్పుడు శ, ష, స లు ద్విత్వాలుగా మారుతాయి.

**3)** విసర్గ మీద క, ఖ, ప, ఫ లు వస్తే మార్పు రాదు (సంధి ఏర్పడదు)

**4)** అంతః, దః, చతుః ఆశీః, పునః, మొదలైన పదాలు విసర్గ రేఫ (ర్) గా మారుతుంది.

**5)** ఇస్, ఉస్ ల విసర్గకు క, ఖ, ప, ఫ లు పరమైతే విసర్గ 'ష' కారంగా మారుతుంది.

**6)** విసర్గకు, చ, ఛ లు పరమైతే 'శ' కారం, ట, ఠ లు పరమైతే 'ష' కారం త, థ లు పరమైతే 'స' కారం వస్తాయి.

| | | |
|---|---|---|
| నమోనమౌ | = | నమః + నమః |
| మనోహరం | = | మనః + హారం |
| పయోనిధి | = | పయః + నిధి |
| వచోనిచయం | = | వచః + నిచయం |
| మనశ్శాంతి | = | మనః శాంతి |
| చతుష్షష్టి | = | చతుః + షష్టి |
| నభస్సుమం | = | నభః + సుమం |
| ప్రాతఃకాలం | = | ప్రాతస్ + కాలము |
| తపఃఫలము | = | తపః + ఫలము |
| శ్రేయస్కరము | = | శ్రేయస్ + ఫలము |
| నమస్కారము | = | నమస్ + కారము |
| వనస్పతి | = | వనస్ + పతి |
| అంతరాత్మ | = | అంతః + ఆత్మ |
| దురభిమానం | = | దుః + అభిమానం |
| చతుర్దిశలు | = | చతుః + దిశలు |
| ఆశీర్వాదము | = | ఆశీః + వాదము |
| పునరాగమనం | = | పునః + ఆగమనం |
| అంతర్మథనం | = | అంతః + మథనం |
| ధనుష్కోటి | = | దనుః + కోటి |
| నిష్ఫలము | = | నిః + ఫలము |
| దుష్కరము | = | దుః + కరము |
| నిస్తేజము | = | నిః + తేజము |
| దుశ్చేష్టితము | = | దుః + చేష్టితము |
| ధనుష్టంకారము | = | ధనుః + టంకారము |
| మనస్తాపము | = | మనః + తాపము |
| తపోధనుడు | = | తపః + ధనుడు |

| | | |
|---|---|---|
| నిశ్చింత | = | నిః + చింత |
| దుర్భేద్యము | = | దుః + భేద్యము |
| నిరాడంబరము | = | నిః + ఆడంబరము |
| నిరాశ | = | నిః + ఆశ |

## తెలుగు సంధులు

❖ **అకార సంధి :** అత్తునకు సంధి బహుళముగానగు

| | | | |
|---|---|---|---|
| **1)** | రామయ్య | = | రామ = అయ్య |
| **2)** | చింతాకు | = | చింత + ఆకు |
| **3)** | వంటాముదం | = | వంట + ఆముదం |

❖ **ఇకార సంధి :** ఏమ్యాదులలోని, క్రియా పదాలలోని ఇత్తునకు సంధి వైకల్పికముగానగు.

| | | | |
|---|---|---|---|
| **1)** | ఏమనిరి | = | నేమి + అనిరి |
| **2)** | ఆనందాన్నిచిన | = | ఆనందాన్ని + ఇచ్చిన |
| **3)** | పోయేదేమి | = | పోయేది + ఏమి |

❖ **ఉకార సంధి :** ఉత్తునకు అచ్చు పరమగునపుడు సంధియగు.

| | | | |
|---|---|---|---|
| **1)** | చూడాకర్ణుడను | = | చూడాకర్ణుడు + అను |
| **2)** | బంధ మూడ్చి | = | బంధము + ఔ ఊడ్చి |
| **3)** | మేమంతా | = | మేము + అంతా |
| **4)** | ఇడదయ్యే | = | ఇడదు + అయ్యే |

❖ **త్రిక సంధి :**

1. ఆ, ఈ, ఏ అను సర్వనామములు త్రికములు.
2. త్రికంబుమీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు.
3. దిరుక్తంబగు హల్లు పరంబగునప్పుడు సంధి తరచుగానగు.

| | | | |
|---|---|---|---|
| **1)** | అవ్విధంబు | = | ఆ + విధంబు |
| **2)** | అవ్వారు | = | ఆ + వారు |
| **3)** | అమ్మహాత్ములు | = | ఆ + మహాత్ములు |
| **4)** | ఇవ్విటి | = | ఈ + విటి |

❖ **గసడదవాదేశ సంధి :** ప్రథమ మీది పరుషాలకు గ, స, డ, వ, లు బహుళంబుగా వస్తాయి.

| | | | |
|---|---|---|---|
| **1)** | పరివ్రాజకుడు గలడు | = | పరివ్రాజకుడు + కలడు |
| **2)** | పెండ్లి గావించి | = | పెండ్లి + కావించి |
| **3)** | ఆగ్రహముదగునే | = | ఆగ్రము + తగునే |
| **4)** | కొలువుసేసి | = | కొలువు + చేసి |
| **5)** | నిజము దెలసి | = | నిజము + తెలసి |

❖ **సరళాదేశ సంధి (లేక) దృత ప్రకృతిక సంధి :** ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములగు.

| | | | |
|---|---|---|---|
| **1)** | పలుచగాఁబూసి | = | పలుచగాన్ + పూసి |
| **2)** | అందుని జూడాకర్ణుడు | = | అందున్ + చూడాకర్ణుడు |
| **3)** | పూఁదోట | = | పూ + తోట |

**4)** మీఁగడ = మీ + కడ

**5)** కెందామరలు = కె + తామరలు

❖ **పుంప్వాదేశ సంధి :** కర్మధారయ సామాసాల్లో 'ము' వర్ణకానికి బదులు 'పంపులు' ఆదేశంగా వస్తాయి.

**1)** అచ్చపు పూలతోట = అచ్చము + పూలతోట

**2)** నీలపుఁగండ్లు = నీలము + కండ్లు

**3)** ముత్తెపు సిరులు = ముత్తెము + సరులు

**4)** సరసపు మాట = సరసము + మాట

**5)** సింగపు కొడుకు = సింగము + కొదమ

**6)** ముత్యపు చిప్ప = ముత్యము + చిప్ప

**7)** కొంచెపు నరుడు = కొంచెము + నరుడు

**8)** మధురంపు కావ్యము = మధురము + కావ్యము

❖ **రుగాగమ సంధి :** పేదాది శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైతే కర్మధారయంలో రుగాగమం వస్తుంది.

**1)** భక్తురాలు = భక్త + ఆలు

**2)** బాలింతరాలు = బాలింత + ఆలు

**3)** గణవంతురాలు = గుణవంత + ఆలు

**4)** మనుమరాలు = మనుమ + ఆలు

**5)** ధీరురాలు = ధీర + ఆలు

❖ **ప్రాతాధి సంధి :** సమాసాలలో ప్రాతాదుల తొలి అచ్చు మీది వర్ణాలకెల్ల లోపం బహులంగా వస్తుంది.

**1)** పూరెమ్మ = పూవు + రెమ్మ

**2)** పూదోట = పూవు + తోట

**3)** మీగడ = మీదు + కడ

**4)** కెందామరలు = కెంపు + తామరలు

**5)** ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు

❖ **లులనల సంధి :** ల, ల, నలు పరమైనప్పుడు ఒక్కొక్కప్పుడు నుగాగమానికి లోపమూ, దాని పూర్వ స్వరానికి దీర్ఘమూ విభాషణ వస్తాయి.

**1)** దేశాలలో = దేశము + లలో

**2)** పుస్తకాలు = పుస్తకము + లు

**3)** సమయాన = సమయము + న

**4)** వృక్షాన = వృక్షము + న

**5)** జీవితాన = జీవితము + న

❖ **ఆమ్రేడిత సంధి :** అచ్చునకు ఆమ్రేడితం పరమైతే, సంధి తరుచుగా వస్తుంది.

**1)** నిట్ట నిలువు = నిలువు + నిలువు

**2)** ఆహాహా = ఆహా + ఆహా

**3)** ఏమేమి = ఏమి + ఏమి

**4)** అక్కడక్కడ = అక్కడ + అక్కడ

**5)** పట్టపగలు = పగలు + పగలు

❖ **నుగాగమ సంధి :** ఉదంతమగు తద్ధర్మార్థక విశేషణానికి అచ్చు పరమైనపుడు నుగాగమం వస్తుంది.

| | | |
|---|---|---|
| **1)** చేయునతడు | = | చేయు + అతడు |
| **2)** వచ్చునప్పుడు | = | వచ్చు + అప్పుడు |
| **3)** పోవునట్లు | = | పోవు + అట్లు |
| **4)** కలుగునప్పుడు | = | కలుగు+ అప్పుడు |
| **5)** సరసపున్దనము | = | సరసపు + తనము |
| **6)** తెల్లన్దనము | = | తెల్ల + తనము |
| **7)** రాజునాజ్ఞ | = | విధాతృ + ఆనతి |
| **8)** విధాతృనానతి | = | రాజు + ఆజ్ఞ |
| **9)** తళుకుంగజ్జెలు | = | తళుకు + గజ్జెలు |

❖ **టుగాగమ సంధి :** కర్మధారయములందు ఉత్తునకు అచ్చుపరమైతే టుగాగమం వస్తుంది.

| | | |
|---|---|---|
| **1)** తూగుటయ్యేల | = | తూగు + ఉయ్యేల |
| **2)** ముద్దు టుంగరము | = | ముద్దు + ఉంగరం |
| **3)** పల్లెటూరు | = | పల్లె + ఊరు |
| **4)** తేనెటీగ | = | తేనె + ఈగ |
| **5)** నిలువుటద్దం | = | నిలువు + అద్దం |

❖ **ద్విరుక్తటకార సంధి :** కుఱు, చిఱు, కడు, నడుం, నిడు శబ్దాలలోని ఱ, డు లకు అచ్చు పరమైనప్పుడు ద్విరుక్తటకారం ఆదేశంగా వస్తుంది.

| | | |
|---|---|---|
| **1)** నట్టడవి | = | నడు + అడవి |
| **2)** కట్టెదుట | = | కడు + ఎదుట |

❖ **ఏత్వాది సంధి :** ఏత్వాదులు పరమగునపుడు ము వర్ణానికి లోపం, పూర్ణ బిందువు విభాణగా వస్తాయి.

| | | |
|---|---|---|
| **1)** సందేహపడు | = | సందేహము + పడు |
| **2)** భయపడు | = | భయ + పడు |
| **3)** ఆనందపడు | = | ఆనందము + పడు |
| **4)** భంగపడు | = | భంగము + పడు |

❖ **యడాగమ సంధి :** సంధిలేని చోట అచ్చు కంటె పరమైన అచ్చునకు యడాగమం వస్తుంది.

| | | |
|---|---|---|
| **1)** మాయమ్మ | = | మా + అమ్మ |
| **2)** ఈయెలుక | = | ఈ + ఎలుక |
| **3)** ప్రాయిల్లు | = | ప్రా + ఇల్లు |

**III.7. 7వ ప్రశ్న ప్రకృతి పదానికి – వికృతి గుర్తించుట, వికృతికి – ప్రకృతి వ్రాయుట. 1 మార్కు**

**1)** భక్తి అను పదమునకు వికృతి వ్రాయుము.

అ) బత్తి   ఆ) బత్తె   ఇ) బత్తు   ఈ) భకితి   ( అ )

**2)** రతనము అను పదమునకు ప్రకృతి వ్రాయుము.

అ) రత్నం   ఆ) రటనము   ఇ) రత్నము   ఈ) రాత్నము   ( ఇ )

**కొన్ని ఉదాహరణలు :**

| **ప్రకృతి** | - | **వికృతి** |
|---|---|---|
| ఆజ్ఞ | - | ఆన |
| ఛాయ | - | చాయ |
| రాజ్ఞి | - | రాణి |
| గౌరవము | - | గారవము |
| అమ్మ | - | అంబ |
| రాశి | - | రాసి |
| గృహము | - | గీము |
| పుణ్యము | - | పున్నెం |
| భాగ్యము | - | బాగ్గెము |
| దోషము | - | దోసము |
| జ్యోతి | - | జోతి |
| బ్రహ్మ | - | బమ్మ |
| దూరము | - | దవ్వు |
| దోషం | - | దోసం |
| రాత్రి | - | రాతిరి |
| భాష | - | బాస |
| కవిత | - | కైత |
| విజ్ఞానము | - | విన్నాణము |
| గుహ | - | గొబ, గవి |
| ఆసక్తి | - | ఆసత్తి |
| ఉపాధ్యాయుడు | - | ఒజ్జ |

| **ప్రకృతి** | - | **వికృతి** |
|---|---|---|
| ఆహారము | - | ఓగిరము |
| కష్టం | - | కస్తి |
| కవి | - | కయి |
| కాగితం | - | కాయితం |
| కుడ్యము | - | గోడ |
| చిత్రం | - | చిత్తరువు |
| ధర్మం | - | దమ్మం |
| **వికృతి** | **-** | **ప్రకృతి** |
| నిదుర | - | నిద్ర |
| పక్క | - | పక్షం |
| బంతి | - | పంక్తి |
| బొట్టెడు | - | పుత్రడు |
| బచ్చం | - | బిక్షం |
| బమ్మ | - | బ్రహ్మ |
| లచ్చి | - | లక్ష్మి |
| ఱేడు | - | రాజు |
| వాడ | - | వాటిక |
| విద్దె | - | విద్య |
| సత్తి | - | శక్తి |
| సిరి | - | శ్రీ |
| సుకం | - | సుఖం |
| సామి | - | స్వామి |

**III. 11వ ప్రశ్న - పర్యాయ పదముల క్రింద గీత గీయుట. - 1 మార్కు**

**(ఒక వాక్యముండును. ఆ వాక్యములోని ఒకే అర్థములనిచ్చు పర్యాయ పదములను గీత గీయవలెను)**

భాగీరథీ నదీ తీరములో ఋషులు తపస్సు చేస్తున్నారు. పరమపావనిగా జాహ్నవి గా పేరుగాంచింది గంగానది.

- పర్యాపదములను గీతగీయండి.

**పై వాక్యమునకు సమాధానము పై విధముగా వ్రాయాలి.**

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రదాన పాత్రధారులు. ఈ ఇంతులందరు.

చరిత్రను సృష్టించేందుకు మగువ లు ఎంత మూల్యం చెల్లించారో పాపము పై వాక్యములో స్త్రీలు, ఇంతులు, మగువలు ఒకే అర్థము.

**కొన్ని ఉదాహరణలు :**

ఆజ్ఞ = ఆదేశము, ఆన, ఉత్తరువు, నిర్దేశము

| | | |
|---|---|---|
| కన్ను | = | అక్షి, చక్షువు, నేత్రము, నయనము |
| అనలం | = | అగ్ని, నిప్పు, వహ్ని, జ్వలనము |
| స్త్రీ | = | మగువ, కొమ్మ, ఇంతి, పడతి |
| అహిమకరుడు | = | సూర్యుడు, భానుడు, రవి |
| ఆగ్రహం | = | కోపం, క్రోధం, అలుక |
| ఆస్యం | = | ముఖం, ఆననం, మోము |
| ఎలుక | = | మూషికం, ఖనకం, ఎలిక |
| కఠారం | = | ఖడ్గం, అసి, కత్తి |
| కైరవం | = | కలువ, కుముదం |
| వాంఛ | = | కోరిక, తృష్ణ, ఈప్సితం |
| దేహం | = | శరీరం, తనువు, కాయం |
| నలిరేగు | = | విజృంభించు, మసలు |
| నిక్కం | = | నిజం, సత్యం |
| పసిడి | = | బంగారం, కాంచనం, పుత్తడి |
| పూవు | = | కుసుమం, పుష్పం, విరి |
| పెండ్లి | = | వివాహం, పరిణం, కళ్యాణం |
| మరణం | = | మృత్యువు, నిర్యాణం |
| మిన్ను | = | ఆకాశం, గగనం, నింగి |
| మైత్రి | = | స్నేహ, నెయ్యం |
| మేళి | = | శిఖ, సిగ, కొప్పు |
| వితతి | = | సమూహం, గుంపు, బృందం |
| వృక్షము | = | తరువు, చెట్టు |
| వెల్లి | = | ప్రవాహం, సరిత, నది, ఏరు |
| సుంత | = | కొంచెం, ఇంచుక |
| స్మరణ | = | తలపు, జ్ఞాపకం, జ్ఞప్తి |
| వివరం | = | రంధ్రం, కలుగు, కన్నం |
| అరణ్యం | = | విపినం, అడవి, వనం |
| అగ్గించు | = | అతిశయించు, ఎక్కువగ అధికమగు |

**పర్యాయ పదములకు కొన్ని ప్రశ్నలు - ఉదాహరణలు :**

**1)** వరుడు జ్ఞానవంతుడు. మానవుడు సాధించనిది ఏదీ లేదు. మనిషి శక్తి సామర్థ్యాలు గలవాడు

**2)** అరణ్యంలో తిరిగే విపిన జంతువులే తమ అడవిని నాశనం కాకుండా చూస్తాయి.

**3)** రైతు దేశానికి వెన్నెముక. కర్షకుడు పండిస్తే మనకు తిండి. కృషీవలుని కి మనమంతా ఋణగ్రస్తులం.

**4)** మా పాఠశాల తోటలో గులాబీ పువ్వు, మందార కుసుమం, మల్లె పుష్పం ఉన్నాయి.

**5)** మరణం ఎవరికైనా తప్పదు. చావు ను కోరి మృత్యువును ఆహ్వానించరు.

**6)** వాంఛ అందరికి ఉంటాయి. కోరికలు తీరాలంటే మార్గాలపై అభిలాష పెంచాలి.

**III. 9వ ప్రశ్న, 13వ ప్రశ్న – అలంకారమును గుర్తించి సమన్వయము చేయుట.**

**ఉత్ప్రేక్ష :**

**1)** కుముదినీ రాగ రసబద్ధ గుళికయనగ. జంద్రుడుదయించెగాంతి నిస్తంద్రుడగుచు.

ఈ పద్య పాదములో ఉత్ప్రేక్ష అలంకారము గలదు.

**లక్షణము :** ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం.

పై పద్యములో ఉపమేయమైన చంద్రున్ని 'కుముదినీ రాగ రసబద్ధగుళిక'గా ఊహించి చెప్పినారు. కావున ఇది ఉత్ప్రేక్ష.

**II. స్వభావోక్తి :**

**2)** అనుచున్ జేవురు మీద కన్నుగనతో నాస్పందదోష్ఠంబుతో ఘన హుంకారముతో .....

**జ. స్వభావోక్తి :** జాతి, గుణ, క్రియాదులలో ఉన్న స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పుట (లేదా) ఏదైనా ఒక విషయమును ఉన్నది ఉన్నట్లుగా చెప్పుట.

**సమన్వయం :** పై పద్యములో శివాజీ కోపంతో కూడిన ముఖాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించాడు. శివాజీ కన్నులు జేవురు రంగులో ఉన్నాయి. పెదవి అదురుతున్నదట. గట్టిగా హుంకారము చేస్తున్నాడు భ్రుకటి కదులుతుంది. గర్జిస్తున్నాడని వివాజీ ముఖమును ఉన్నది ఉన్నట్లుగా వర్ణించాడు. కావున స్వభావోక్తి.

**III. అతిశయోక్తి :**

**1)** మా చెల్లెలు తాటి చెట్టంత పొడవున్నది.

దేవాలయ గోపురములు ఆకాశానికంటుతున్నాయి.

**అతిశయోక్తి :** విషయాన్ని ఉన్న దాని కంటె అతిశయంగా చెప్పటం.

పై వాక్యములలో చెల్లెలు ఎత్తును, గోపురములను ఉన్న ఎత్తు కంటె ఎక్కువ చేసి, అతిశయంగా చెప్పబడినది కావున అతిశయోక్తి అలంకారము.

**2)** మా పొలంలో ఈ బంగారం పండింది.

**లక్షణము :** విషయాన్ని ఉన్న దాని కంటె అతిశయంగా చెప్పబడినది.

**సమన్వయం :** పొలంలో ఎక్కువ పంట పండినప్పటికి బంగారం పండింది అని చెపబడింది. బంగారం పండదు. ఎక్కువగా పంట పండింది అని అతిశయంగా చెప్పబడింది.

**3)** చుక్కలు తలపూవులుగా, అక్కజముగమేను పెంచియంబరవీధిన్

వెక్కసమై చూపట్టిన, అక్కోమలి ముదమునొందె ఆత్మస్థితిలోన్.

పై పద్యములో అతిశయోక్తి అలంకారము గలదు.

**లక్షణము :** పై దాని వలె

**సమన్వయం :** ఆకాశమంత ఎత్తు హనుమంతుడు తన శరీరాన్ని పెంచినాడని, నక్షత్రాలు తలలో పూవులులాగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. హనుమంతుని గూర్చి అతిశయముగా చెప్పుట వలన అతిశయోక్తి అలంకారము.

**III. రూపకము :**

**3) ఓ రాజా ! నీయశశ్చంద్రికలు దిగంతాలకు వ్యాపించాయి.**

పై వాక్యము రూపకాలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఉపమాన ఉపమేయములకు అభేదం (భేదం లేకుండా) లేకుండా చెప్పుట.

పై వాక్యములో యశస్సు (కీర్తి) ఉపమేయము, చంద్రిక (వెన్నెల) ఉపమానము. ఉపమేయమైన యశస్సు నందు ఉపమానమైన చంద్రికల ధర్మాన్ని ఆరోపించబడినది. అందువలన ఇది రూపము.

అజ్ఞానాంధకారములో కూర్చోకుండా విజ్ఞాన వీధులలో విహరించాలి.

పై వాక్యములో రూపకాలంకారము గలదు.

**లక్షణము :** ఉపమాన ఉపమేయములకు అబేధం లేకుండా చెప్పుట.

**సమన్వయం :** ఉపమేయము – అజ్ఞానము, ఉపమానము – అంధకారము. అజ్ఞాన మనే ఉపమేయమున అంధకారమనే ఉపమాన ధర్మము ఆరోపించబడినది. కావున ఇది రూపకము.

**IV. శ్లేషాలంకారము :**

**1) మిమ్ము మాధవుడు రక్షించు గాక.**

పై వాక్యములో శ్లేషాలంకారము గలదు.

**లక్షణము :** ఒకే వాక్యములో శబ్దమునకు అనేక అర్థముల వచ్చునట్లు వర్ణించుట.

**సమన్వయం :** మాధవుడు అనగా విష్ణువు. మిమ్ము విష్ణువు రక్షించుగాక అని. ఉమాధవుడు అనగా శివుడు అనునర్థములో మిమ్ము శివుడు రక్షించు గాక అను భావము వాక్యములో ఉంది కావున శ్లేష.

**2) మానవ జీవనం సుకుమారం.**

పై వాక్యములో శ్లేషాలంకారము గలదు.

**లక్షణము :** ఒకే వాక్యములో శబ్దమునకు అనేక అర్థముల వచ్చునట్లు వర్ణించుట.

**సమన్వయం :** మానవ (ఆధునిక) జీవనం సుకుమారం. మానవ (మనిషి) జీవనం సుకుమారం అని రెండు వేర్వేరు. అర్థాలు ఉన్న వాక్యం కావున శ్లేష అంటారు.

**3) రాజు కువలయానందకరుడు.**

పై వాక్యములో శ్లేషాలంకారము గలదు.

**లక్షణము :** ఒకే వాక్యమునకు అనేక అర్థముల వచ్చునట్లు వర్ణించుట శ్లేష అలంకారము.

పై వాక్యములో రాజు = చంద్రుడు (లేదా) భూపాలుడు

కు వలయం = భూమి (లేదా) కలువ

అను అర్థములు వచ్చును. చంద్రుడు కలువలకు ఆనందాన్నిస్తాడు అని ఒక అర్థము.

భూపాలుడు ప్రజలకు ఆనందాన్నిస్తాడు మరియొక అర్థము వస్తుంది. దీనిని శ్లేష అంటారు.

**4) నీ వేల వచ్చెదవు.**

పై వాక్యములో శ్లేషాలంకారము గలదు.

**లక్షణము :** ఒకే వాక్యమునకు అనేక అర్థముల వచ్చునట్లు వర్ణించుట శ్లేష అలంకారము.

**సమన్వయం :** పై వాక్యములో నీవు ఏల (ఎందుకు) వస్తావు.

నీవు ఏల (ఏలుటకు) వస్తవు. నీవు పాలించుటకు వస్తావు అని

ఒకే వాక్యములో రెండు అర్థములు గలవు. కావున శ్లేష

**V. ఉపమాలంకారము :**

1) శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది.

పై వాక్యము ఉపమాలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఉపమాన, ఉపమేయములకు చక్కని పోలిక చెప్పడాన్ని ఉపమాలంకారము అందురు.

**సమన్వయం :** ఉపమానం, ఉపమేయం, ఉపమావాచకం, సమాన ధర్మం ఉంటాయి.

పై వాక్యములో మల్లెపూవు = ఉపమానం, చొక్కా = ఉపమేయం,

వలె = ఉపమా వాచకము. తెల్లగా వుంది = సమాన ధర్మము.

**VI. అర్థాంతరన్యాసము :**

**1)** శివాజీ కళ్యాణి దుర్గాన్ని సాధించాడు. వీరులకు సాధ్యములేనిది లేదు గదా! గొప్పవారితో ఉన్న సామాన్యులను గౌరవిస్తారు. పూవులతో పాటు దారాన్ని కూడా సిగనెక్కిస్తారు.

(పై రెండు వాక్యములకు లక్షణము ఈ విధముగా వ్రాయవలెను)

పై వాక్యములో అర్థాంతరన్యాసాలంకారము గలదు.

**లక్షణము :** సామాన్యముచే విశేషమును, విశేషముచే సామాన్యమును సమర్థించిన అర్థాంతన్యాస అలంకారమందురు.

**సమన్వయం :** శివాజీ కళ్యాణి దుర్గాన్ని సాధించడం (విశేషం)

వీరులకు సాధ్యం లేనిది లేదుకదా (సామాన్యం)

ఇక్కడ విశేష విషయాన్ని సామాన్య విషయములో సమర్థించాడు.

**2) రెండవ వాక్యమునకు సమాధానము :**

**లక్షణము :** సామాన్యముచే విశేషమును, విశేషముచే సామాన్యమును సమర్థించిన అర్థాంతన్యాస అలంకారమందురు.

**సమన్వయం :** గొప్పవారితో పాటు సామాన్యులను గౌరవించడం (విశేషం)

పూవులతోపాటు దారం సిగనెక్కటం (సామాన్యం)

ఈ వాక్యములలో సామాన్య విషయమును, విశేష వాక్యముచే సమర్థించినారు. కావున ఇది అర్థాంతరన్యాసము.

**3) హనుమంతుడు సముద్రమును దాటెను (లంఘించెను) మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా**

పై వాక్యములో అర్థాంతరన్యాసాలంకారము గలదు.

**లక్షణము :** సామాన్యముచే విశేషమును, విశేషముచే సామాన్యమును సమర్థించిన అర్థాంతన్యాస అలంకారమందురు.

**సమన్వయం :** హనుమంతుడు సముద్రమును దాటెను (విశేషం)

మహాత్ములకు సాధ్యము లేనిది లేదు కదా (సామాన్యము)

ఈ వాక్యములలో విశేషణమును, సామాన్యముచే సమర్థించబడింది. కావున ఇది అర్థాంతరన్యాసము.

**4) మేఘ దంబుధికి పోయి జలంబు తెచ్చి ఇస్తాదు.**

**లోకోపకర్తల కిది సహజ గుణము.**

పై వాక్యములో అర్థాంతరన్యాసాలంకారము గలదు.

**లక్షణము :** సామాన్యముచే విశేషమును, విశేషముచే సామాన్యమును సమర్థించిన అర్థాంతన్యాస అలంకారమందురు.

**సమన్వయం :** మేఘము అంబుధికి పోయి జలంబు తెచ్చి యిస్తాదు (విశేషం)

లోకోపకర్తలకిది సహజ గుణము (సామాన్యము)

ఈ వాక్యములలో విశేషణమును, సామాన్యముచే సమర్థించబడింది. కావున ఇది అర్థాంతరన్యాసము.

## శబ్దాలంకారములు.

**I. వృత్త్యనుప్రాసము :**

**1) నీ కరుణా కటాక్ష వీక్షణములకై నిరీక్షించు చున్నారము**

పై వాక్యములో వృత్యను ప్రాస అలంకారము.

**లక్షణము :** ఒకే హల్లు అనేక మార్లు వచ్చునట్లు చెప్పుట.

**సమన్వయం :** పై వాక్యములో 'క్ష' అను హల్లు పలుమార్లు వచ్చునట్లు చ్పెబడినది. కావున ఇది వృత్యను ప్రాసము.

**2) అది గెదనని కదు వడిజను**

**నడిగినదను మగుడనుడుగడనిన దయుడున్**

పై వాక్యములో వృత్యను ప్రాస అలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఒకే హల్లు అనేక మార్లు వచ్చునట్లు చెప్పుట.

**సమన్వయం :** పై వాక్యము 'ద' అను హల్లు అనేక సార్లు వచ్చునట్లు చెప్పబడినది కావున వృత్యనుప్రాసము.

**3) మకరంద బందు వృంద రసస్యందన మందరమగు మాతృభాషయే**

పై వాక్యములో వృత్యను ప్రాస అలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఒకే హల్లు అనేక మార్లు వచ్చునట్లు చెప్పుట.

**సమన్వయం :** పై వాక్యములో బందు పూర్వక దకారము (ంద) అను హల్లు అనేక మార్లు వచ్చినది. కావున వృత్యను ప్రాసము.

**4) చూరుకు, తేరుకు, యేరుకు, వారకు, దారువను నాదు నరహరులలోన్.**

పై వాక్యములో వృత్యను ప్రాస అలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఒకే హల్లు అనేక మార్లు వచ్చునట్లు చెప్పుట.

**సమన్వయం :** పై వాక్యములో 'ర' అను హల్లు అనేకమార్లు వచ్చినది కావున ఇది వృత్యనుప్రాస అలంకారమునకు చెందినది.

**II. యమకము :**

**1) లేమా! దనుజుల గెలవగలేమా !**

పై వాక్యములో యమకము అలంకారము గలదు.

**లక్షణము :** ఒకే పదం అర్ధ బేధంతో మరల ప్రయోగించుట.

పై వాక్యములో లేమా = స్త్రీ, గెలవగలేమా = గెలువడానికి.

మేము లేమా అర్ధ బేధములో లేమా అను పదము ప్రయోగించబడినది కావున ఇది యమకము.

**2) ఆరోరణం శత్రువులతో రణానికి కారణమైంది.**

పై వాక్యములో యమకము అలంకారము గలదు.

**లక్షణము :** ఒకే పదం అర్ధ భేధంతో మరల ప్రయోగించుట.

**సమన్వయం :** తోరణం ద్వారానికి కట్టు తోరణం, రణం = యుద్ధం, ఇక్కడ పదము ఒకటేయైనను అర్ధ బేధములో ప్రయోగింపబడినది. కావున యమకము.

**III. ముక్తపద గ్రస్తం :**

**1)** మన తీళిటికి నూతనమా

తనమానిని ప్రేమతనకు దక్కితిననుమా

న మానక దయదనరం

దనరంతులు మాని నరసధవురమ్మనవే

పై పద్యములో ముక్తపదగ్రస్త అలంకారము గలదు.

**లక్షణము :** ఒక పద్యంగాని, వాక్యములో గాని ఏ పదముతో పూర్తి అవుతుందో అదే పదముతో తర్వాత పాదం మొదలు పెట్టిన దానిని ముక్తపదగ్రస్తం అంటారు.

పై పద్యములో మొదటి చివర తనమా ఉంది. రెండ పాదము తనమాతో మొదలవుతుంది. రెండవ పాదము చిరవ "ననుమా" ఉంది. మూడవ పాదములో మొదట "ననుమా" వచ్చింది. మూడవ పాదము చివర "దనరం" వుంది. నాలుగవ పాదము మొదట "దనరం"తో ప్రారంభమైంది.

**ఉదా :** సుదతీ ! నూతన మదనా,

మదనాగ తురంగా పూర్ణమణి మయసదనా,

సదనామయ గజరదనా (లక్షణం గుర్తు పట్టండి)

**IV. లాటాను ప్రాసము :**

**1) హరి భజియంచు హస్తములు, హస్తములు**

పై వాక్యములో లాటానుప్రాస అలంకారము గలదు.

**లక్షణము :** అర్థ బేధము లేకున్నా తాత్పర్య బేధముతో ఒక పదము రెండుమార్లు వెంట వెంటనే వచ్చుట.

పై వాక్యములో హస్తములు = చేతులే, హస్తములు = నిజమైన చేతులు అని అర్థ బేధముతో ప్రయోగించారు. హరి భజియించు చేతులే నిజమైన చేతులు అని భావము.

**2) దీన మానవులకు జేయు సేవ సేవ**

పై వాక్యములో లాటానుప్రాస అలంకారము గలదు.

**లక్షణము :** అర్థ బేధము లేకున్నా తాత్పర్య బేధముతో ఒక పదము రెండుమార్లు వెంట వెంటనే వచ్చుట.

**సమన్వయం :** దీన మానవులకు జేయు సేవ, సేవ. అనగా దీన మానవులకు జేయు సేవయే నిజమైన సేవ అను భావము వచ్చును. ఇందులో సేవ అను పదమునకు అర్ధము ఒకటేయైనను తాత్పర్యములో బేధము గలదు

**ఉదా :** కనులాక్షు నర్చించు కరములు, కరములు

శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ

**V. అంత్యాను ప్రాసము :**

**1) నగారా మోగిందా**

**నయాగరా దుమికిందా**

ఇందులో అంత్యాను ప్రాస అలంకారము గలదు.

**లక్షణము :** పాదం చివర ఒక అక్షరంగాని, అక్షర గుంపుగాని ఉండేటట్లు చెప్పుట

(లేదా)

గేయం పాదం చివర ప్రాస పదం గాని, అక్షరం గాని ఒకే విధంగా వుండుట.

**సమన్వయం :** పై గేయ పాదములో "దా" అను హల్లు ప్రాసగా ప్రయోగించారు.

**ఉదా :** దేశమును ప్రేమించుమన్నా

మంచియన్నది పెంచుమన్నా

**2) కొందరికి రెండు కాళ్ళు**

**రిక్షా వాళ్ళకి మూడు కాళ్ళు**

**ఉన్న వారికి నాలుగు కాళ్ళు**

పై గేయములో అంత్యాను ప్రాస అలంకారము గలదు.

**లక్షణము :** పాదం చివర ఒక అక్షరంగాని, అక్షర గుంపుగాని ఉండేటట్లు చెప్పుట.

(లేదా)

గేయం పాదం చివర ప్రాస పదం గాని, అక్షరం గాని ఒకే విధంగా వుండుట.

**సమన్వయం :** కాళ్ళు అను క్రమ హల్లుల జంట ప్రాస చివరగా వాడబడింది. కావున అంత్యాను ప్రాసం.

**ఉదా :** అర్థమతుల హంకృతులు, అంధమతులురాని
నిరుపేదలు నిర్భాగ్యులు, నిరంకుశులు లేని

**ఉదా :** ఆశ పెరిగిన వాడు
అహము పెరిగినవాడు
తనకు తానే కీడు

**ఉదా :** భాగవతమున భక్తి
భారతములో యుక్తి
రామకథయే రక్తి
(పైవన్నీ అంత్యానుప్రాస అలంకారములు)

## ఛందస్సు

**III. 10, 12 ప్రశ్నలు** **1 + 2 మార్కులు**

పాదానికి గురు, లఘువులు గుర్తించి ఏ పద్యపాదమో పేర్కొనుము (లేదా) లక్షణములు వ్రాయండి. కొన్ని ఉదాహరణలు

**1. ఉత్పలమాల :**

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| బీదల | కన్నవ | స్త్రములు | పేర్మినొ | సంగుము | తుచ్ఛసౌ | ఖ్యసం. |

పై పద్యములో భ, ర, న, భ, భ, ర, వ, అను గుణములుండును.
ప్రాస నియమము ఉండును.
1 – వ అక్షరమునకు 10వ అక్షరమునకు యతి చెల్లును.
పై పద్యములో బీ – పే అను అక్షరమునకు యతి చెల్లింది.

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| పట్టుగ | నీశ్వరుం | దుతన | పాలట | నుంచిపు | డిచ్చినం | తలో |

పై పద్యములో భ, ర, న, భ, భ, ర, వ, అను గుణములుండును.
ప్రాస నియమము ఉండును.
1 – వ అక్షరమునకు 10వ అక్షరమునకు యతి చెల్లును.
పై పద్యములో బీ – పే అను అక్షరమునకు యతి చెల్లింది.

**2. మత్తేభము :**

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| అనల | జ్యోతుల | నీపతి | వ్రతల | బాపాచా | రులైడా | యుభూ |

పై పద్యములో స, భ, ర, న, మ,య, వ అను గుణము లుండును.

ప్రాస ఉండును.

1వ అక్షరమునకు 14వ అక్షరమునకు యతి చెల్లును

పై పద్య పాదములో "అ" కు పాలో నున్న "ఆ"కు లకు యతి చెల్లింది.

**ఉదా :**

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| అనుచున్ | జేవురు | మీరుక | న్నుంగవ | తోనాసం | దదోష్టం | బుతో |

పై పద్యములో స, భ, ర, న, మ,య, వ అను గుణము లుండును.

ప్రాస ఉండును.

1వ అక్షరమునకు 14వ అక్షరమునకు యతి చెల్లును

**3. చంపకమాల :**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| అనయ | ముదోష | మేపరు | లయందు | కనుంగొ | నిపల్కు | నట్టెయా |

పై పద్యములో న. జ, భ, జ, జ, జ, ర అను గుణములుండుటచే ఇది చంపక మాల అను వృత్త పద్యము.

**లక్షణములు :** నాలుగు పాదములుండును. ప్రతి పాదములో న, జ, భ, జ, జ, జ, ర అను గణము లుండును. ప్రాస ఉండును.

పై పద్య పాదములో అ అను అక్షరమునకు యకారములోని అ కు యతి చెల్లింది. యతిస్థానం 1 -11.

**ఉదా :** వడిగొని రేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు

(గణ విభజన చేసి సరిచూడుము)

**4. శార్దూలం :**

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| UUU | I I U | I U I | I I U | U U I | U U I | U |
| ఆయేమీ | యొకరా | ణివాస | మునుబు | ణ్యావాస | మున్‌దెచ్చి | నా |

పై పద్యములో మ, స, జ, స, త, త, గ అను గుణములుండును.

ప్రాస నియమము వుండును.

పాదములోని మొదటి అక్షరము నకు 13వ అక్షరమునకు యతి.

పై పద్యములో ఆ - (ణ్యా) లో నున్న ఆహు యతి చెల్లింది.

**ఉదా :**

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| UUU | I I U | I U I | I I U | U U I | U U I | U |
| ఇల్లాలిం | టికిదీ | పమౌన | నగ హీ | మీయంచు | మందల్ | మహా |

పై పద్యములో మ, స, జ, స, త, త, గ అను గుణములుండును.

ప్రాస నియమము వుండును.

పాదములోని మొదటి అక్షరము నకు 13వ అక్షరమునకు యతి.

పై పద్యములో ఆ – (ణ్యా) లోనున్న ఆనకు యతి చెల్లింది.

## ఉప జాతులు

(పాఠ్య పుస్తకమునందు తేటగీతి, ఆటవెలది, ద్విపద, సీసము పద్యముల ఛందస్సును బాగుగా చదవాలి. ఉపజాతులను కూడా పరీక్షలలో అడగవచ్చు. కావున సూర్య గణములు, ఇంద్ర గణములు బాగుగా గుర్తించుకోవాలి).

**సూర్య గణములు :** హగణం – రామ (I U), నగణం – I I I

**ఇంద్ర గణములు :** నల, నగ, సల, భ, ర, త

I I I I, I I I U, I I U I, U I I, U I U, U U I

**1. తేటగీతి :**

| I I I | U U I | U I I | I I I | U I |
|---|---|---|---|---|
| యవన | పుణ్యాంగ | నామణి | వగుదు | గాక |

పై పద్యపాదములో 1 సూర్య గణము, 2 ఇంద్ర గణములు, 2 సూర్య గణములు వరుసగా వచ్చినవి కావున, ఇది తేటగీతి.

**లక్షణములు :** ఇది ఉపజాతి పద్యం

నాలుగు పాదములుండును

ప్రతి పాదములో 1 సూర్య గణము, రెండు ఇంద్ర గణములు, రెండు సూర్య గణములు వచ్చినవి

మొదటి అక్షరము– 4వ గణంలోని మొదటి అక్షరము యతి.

ప్రాస నియమం లేదు.

**2. ఆటవెలది :**

| న | గల | గల | భ | సల |
|---|---|---|---|---|
| I I I | U I | U I | U U I | I I U I |
| యభిను | తేందు | చంద్ర | కాంబోధి | యఖిలంబు |

| గల | రల | న | గల | న |
|---|---|---|---|---|
| U I | U I | I I I | U I | I I I |
| నీట | నిట్ట | లముగ | నిట్ట | వొడిచె |

పై పద్యము ఆటవెలదికి సంబంధించినది.

**లక్షణములు :** నాలుగు పాములుండును

1, 3 పాదములలో వరుసగా మూడు సూర్య గణములు, రెండు ఇంద్ర గణములు

2, 4 పాదములలో వరుసగా 5 సూర్యగణములు వచ్చును.

ప్రాస నియమం ఉండదు.

పాదములోని మొదటి అక్షరమునకు, 4వ గణంలోని మొదటి అక్షరమునకు యతి చెల్లును.

1వ పాదములో న, గల, గల, అను మూడు సూర్యగణములు లే, సల అను రెండు ఇంద్రగణములు వచ్చినవి.

2వ పాదములో గల, గల, న, గల, న అను 5 సూర్యగణములు వచ్చినవి. కావున ఇది ఆట వెలది.

(పాఠ్య పుస్తములోని 11వ పేజీలో గల "పొదలి పొదలి" అను ఆట వెలది ఉదాహరణను చదవండి)

**ద్విపద :**

| | | | |
|---|---|---|---|
| I I I I | U I U | U I I | U I |
| అవిరళ | నవ్యపు | ష్పాంజలు | లిచ్చి |
| నల | ర | భ | హ |
| (ఇం) | (ఇం) | (ఇం) | (సూ) |

| | | | |
|---|---|---|---|
| I I I I | U I U | U I I | U I |
| ప్రవిమల | ధూపదీ | పంబులొ | నర్చి |
| నల | ర | భ | హ |
| (ఇం) | (ఇం) | (ఇం) | (సూ) |

పై పద్యములో నల, ర, భ అను మూడు ఇంద్ర గణములు, 1 సూర్య గణము మొదటి పాదములో వచ్చినవి. ప్రతి పాదములో ఇవే వచ్చును.

**లక్షణములు :** రెండు పాదములుండును. ఇది జాతి పద్యం

ప్రతి పాదంలోను మూడు ఇంద్ర గణములు, ఒక సూర్య గణములుండును.

అంత్యాను ప్రాస ఎక్కువగా ఉండును.

1వ అక్షరము – 3వ గణము మొదటి అక్షరము యతి చెల్లును.

పై పాదములో నల, ర, భ అను మూడు ఇంద్ర గణములు, "హగణము" సూర్య గణము ఒకటి ఉన్నది. ప్రాస నియమం లేని ద్విపదలు కొన్ని వుండును. దీనిని మంజరీ ద్విపద అని అందురు

(పాఠంలోని కొన్ని పాదములను గణ విభజన చేసి సరిచూడండి)

**5. సీసము :**

| | | | | |
|---|---|---|---|---|
| నగ | భ | నగ | సల | |
| I I I I | U I I | I I I U | I I U I | |
| హరిహర | బ్రహ్మల | బురిటి బి | డ్డలచేసి | – మొదటి భాగం |

| | | | | |
|---|---|---|---|---|
| ర | నగ | హ | హ | |
| U I U | I I I U | U I | U I | |
| జోలబా | డినపురం | ధ్రీల | లామ | – రెండవ భాగం |

పై పద్యములో సీసమునకు చెందినది.

**1)** సీసం ప్రతి పద్యంలోని పాదములు రెండుగా వుండును. ఒక పాదములో 4 గణములు రెండవ పాదములు 4 గణములు. మొత్తము 8 గణములుండును.

**2)** ప్రతి పాదములో ఆరు ఇంద్ర గణములు, రెండు సూర్య గణములుండును.

(మొదటి పాదములో 4 ఇంద్ర గణములు, రెండవ పాదములో 2 ఇంద్ర, 2 సూర్య గణములుండను)

**3)** ప్రాస నియమం లేదు. ప్రాస యతి వేసుకోవచ్చు.

నాలుగు పాదముల చివర ఆట వెలది లేదా తేటగీతి తప్పని సరిగా ఉండాలి.

పై పద్యములో మొదటి రెండు పాదములలో వరుసగా 6 ఇంద్ర గణములు, 2 సూర్య గణములు వచ్చినవి. కావున ఇది సీస పద్యము.

**ఉదా :**

| నగ | నగ | సల | ర |
|---|---|---|---|
| I I I U | I I I U | I I U I | U I U |
| ధగధగ | ద్గహనమ | ధ్యముపూల | రాశిగా |
| ఇంద్ర | ఇంద్ర | ఇంద్ర | ఇంద్ర |

| సల | ర | హ | హ |
|---|---|---|---|
| I I I I | U I U | U I I | U I |
| విహరించి | యున్నసా | ధ్వీమ | తల్లి |
| ఇంద్ర | ఇంద్ర | సూర్య | సూర్య |

పై పద్యములో సీసమునకు చెందినది.

1) సీసం ప్రతి పద్యంలోని పాదములు రెండుగా వుండును. ఒక పాదములో 4 గణములు రెండవ పాదములు 4 గణములు. మొత్తము 8 గణములుండును.

2) ప్రతి పాదములో ఆరు ఇంద్ర గణములు, రెండు సూర్య గణములుండును.
(మొదటి పాదములో 4 ఇంద్ర గణములు, రెండవ పాదములో 2 ఇంద్ర, 2 సూర్య గణములుండను)

3) ప్రాస నియమం లేదు. ప్రాస యతి వేసుకోవచ్చు.
నాలుగు పాదముల చివర ఆట వెలది లేదా తేటగీతి తప్పని సరిగా ఉండాలి.
పై పద్యములో మొదటి రెండు పాదములలో వరుసగా 6 ఇంద్ర గణములు, 2 సూర్య గణములు వచ్చినవి. కావున ఇది సీస పద్యము.

**6. కందము :**

| భ | జ | స |
|---|---|---|
| U I I | I I U | I I U |
| ఆ పర | మ పురం | ధ్రులయం |

| గ | భ | జ | జ | స |
|---|---|---|---|---|
| U U | U I I | I U I | I U U | I I U |
| దేపు | ణ్యాంగన | యు భిక్ష | యిడద | య్యెగటా |

పై పద్యములో1, 2 పాదములలో కలిపి 8 గణము లున్నవి. మొదటి పాదములో 3 గణములు రెండవ పాదములో 8 గణములు కలవు. 6 వ గణము జగణము యున్నది.

కావున ఇది కంద పద్యము.

**లక్షణములు :** 1, 3 పాదములో 3 గణములు, 2, 4 పాదములలో ఐదు గణములుండును.

1, 2 పాదములలో 8 గణములు, 2, 4 పాదములలో 8 గణములుండును.

గగ, భ, జ, స, నల అను గణములుండును.

6వ గనము జగణము గాని, నలము గాని తప్పక యుండవలెను.

బేసి గణము (1, 3, 5, 7) జగణము కారాదు

ప్రాస నియమము కలదు. 2, 4 పాదములో చివరి అక్షరము గురువుగా వుండవలెను.

రెండు, నాలుగు పాదముల్లో చివరి అక్షరము గురువై యుండును.

నాలుగవ గణ మొదటి అక్షరమునకు ఏడవ భాగం మొదటి అక్షరమునకు యతి చెల్లును.

ఉదా : (మన పాఠ్య భాగములో కంద పద్యము లేదు. 13వ పాఠములో మాత్రమే గలదు.)

| గ | జ | స |
|---|---|---|
| U U | I U I | I I U |
| రేపా | డి మేలు | కని యే |

| | | | | |
|---|---|---|---|---|
| UU | U I I | I U I | U U | I I U |
| నేపా | పాత్ముని | ముఖంబు | వీక్షిం | చితినో |
| గగ | భ | జ | గగ | స |